# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com






సంపుటి:01 | సంచిక:13 | మంగళవారం | నవంబర్ 19, 2024 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :10 | వెల:రూ 5/-

published from Kadapa, Vijayawada, Ananthapuramu, Circulated at AndhraPradesh & Telangana


# పత్రికా ప్రదర్శన..

# ప్రజా గొంతుక తమ గొంతుకగా..

## ప్రజల అజెండా .. తమ అజెండా గా..




ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ

పత్రికొక్కటున్న పదివేల సైన్యము, పత్రికొక్కటున్న మిత్రకోటి, ప్రజలకు రక్ష లేదు పత్రిక లేనిచో... " అని చెప్పారు అనాటి పెద్దలు.ఎడిటరైనవాడు బిడియము చూపుచో ధాటి తగ్గు వృత్తి ధర్మమందు, కడుపుకూటి రాత కక్కుర్తి రాతరా' అంటూ తోటి రచయితలనూ, భావి సంపాదకులనూ హెచ్చరించిన యోధులున్నారు. ముఖ్యంగా జర్నలిజం రంగంలోకి అడుగుపెట్టేవారు నిజాయతీగా, నిర్భీతిగా ఉండాలని కోరిన పాత్రికేయుడు నార్ల. "నిజము కప్పిపుచ్చి నీతిని విడనాడి స్వామి సేవ సేయు జర్నలిస్టు తార్చువాని కంటే తక్కువ వాడురా" అని కుండ బద్దలుగొట్టినట్లు చెప్పడం నార్లవారికే చెల్లింది.

“ఏ ఎండకు ఆ గొడుగు పట్ట నేర్చినవాడు ఏమైనా కావచ్చునేమో కానీ, నిజమైన ఎడిటర్ కానేకాడు.” అని నిష్కర్షగా చెప్పేవారు నార్ల. ఆనాడు ఒక ఎడిటర్ కోసం పత్రికను స్థాపించి పత్రికా నైతికత విలువలు విశ్వసనీయత కోసం పాటుపడి పత్రికా ప్రమాణాలకోసం పాటుపడ్డారు.కానీ ఈ నాడు అందుకు భిన్నమైన విభిన్నమైన పరిస్థితి ఏర్పడింది. ప్రజాగొంతుకను తమ గొంతుక గా వినిపిస్తూ ప్రజల అజెండా ను తమ జెండాగా భుజాన వేసుకుని ప్రభుత్వ ఒత్తిడి పార్టీలతో ఆటుపోట్లు ఎదుర్కుంటూ పథనమవుతున్న పాత్రి కేయ వ్యవస్థ కొసం ప్రాకులాడుతున్న పత్రికా ఎడిటర్స్ కోసం అనేక పోరాటాలు చేసి పత్రికా ప్రమాణాల కోసం పుట్టిన ఏపిఎస్ఎస్ (ఆంధ్రప్రదేశ్ పత్రికా సంపాదకులు సంఘం) ఒక గొప్ప కార్యక్రమం నిర్వహించ తలపెట్టింది. అధ్యక్షుడు కుర్మా ప్రసాద్ బాబు, ప్రధాన కార్యదర్శి రామమోహన్ రెడ్డి ఇతర సీనియర్ పత్రికా ఎడిటర్స్ ల ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఉన్న అన్ని పత్రిక ల ప్రదర్శన ,ఎడిటర్స్ ఆత్మీయ సమావేశం విజయవాడ హనుమంత రాయ గ్రంధాలయంలో నిర్వహించ తలపెట్టారు.

ఈ సమావేశం ప్రధానంగా అనాధిగా పత్రికా సంపాదకులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల అజెండానే కీలకం కానుంది. పత్రిక నిర్వహణ లో సుదీర్ఘ కాలంగా పాలక ప్రతిపక్ష పార్టీల నుండీ ఎదురవుతున్న ఎన్నో సమస్యలు అధిగమించడానికి ఎలా అన్నది చర్చకు రానుంది.

మిగతా 2లో

అనాధిగా అలుపెరగని పోరాటం చేస్తూ..
అనేక సమస్య, విమర్శలు మోస్తూ..
ప్రభుత్వ ఆదరణ ఉన్నా లేకున్నా ..
పార్టీలు తమ ప్రతాపం చూపుతున్నా..
తప్పుడు కేసులు పెడుతున్నా..
పతనమవుతున్న పాత్రికేయ విలువల కోసం..
దిగజారి పోతున్న విలువల పరిరక్షణ కోసం..
పట్టుకోల్పోతున్న ప్రజాస్వామ్యం కోసం ప్రాకులాడుతూ..

పుట్టెడు కష్టాలు పరిగెత్తిస్తుం టే..
ఎడిటర్స్ అంటే ఏమిటో తెలియజేయుటకు..
అందరూ కలిసి ఆత్మీయంగా కలుసుకునేందుకు..
విజయవాడ హనుమంత రాయ గ్రంధాలయంలో ..
రాష్ట్ర పత్రికా సంపాదకుల సంఘం ఆధ్వర్యంలో..
రండి... తరలిరండి అంటూ..
అన్ని సమస్యల పరిష్కారానికి..
హాజరు కానున్న ముఖ్య అతిథులు..
అట్టహాసంగా పత్రికా ప్రదర్శన..

## మూడు గంటల్లోనే శ్రీవారి దర్శనం

# తిరుమలలో రాజకీయాలు మాట్లాడటంపై నిషేధం

### టీటీడీ పాలక మండలి కీలక నిర్ణయాలు



ప్రజాభూమిప్రతినిధి,తిరుమల:-

తిరుమల తిరుపతి దేవస్థానం నూతన ట్రస్ట్ బోర్డు తొలి సమావేశం సోమవారం తిరుమలలోని అన్నమయ్య భవనంలో జరిగింది. టీటీడీ ధర్మకర్తల మండలి చైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అనంతరం ధర్మకర్తల మండలి ముఖ్య నిర్ణయాలను టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు మీడియాకు వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజన్స్ ఉపయోగించి క్యూ లైన్లలో భక్తులు ఎక్కువసేపు వేచి ఉండకుండా 2 లేదా 3 గంటల్లోనే దర్శనమయ్యేలా ఒక నిపుణుల కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టుగా చెప్పారు. ఈ కమిటీ ఇచ్చే రిపోర్టు ఆధారంగా భక్తులకు త్వరితగతిన దర్శనం చేయించేందుకు నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. తిరుమలలో రాజకీయాలు మాట్లాడేవారిని, ప్రచారం చేసే వారిపై చర్యలు తీసుకోవాలని నిర్ణయించినట్టుగా చెప్పారు. అలిపిరిలో దేవలోక్ సంస్థకు కేటాయించిన 20 ఎకరాల భూమిని టీటీడీకి అప్పగించే విధంగా ప్రభుత్వానికి లేఖ రాస్తామని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. అన్నప్రసాదంలో మరో ఐటమ్‌ను భక్తులకు వడ్డించాలని నిర్ణయించామన్నారు. శ్రీవారి ప్రసాదాల్లో నాణ్యమైన నెయ్యి వినియోగించేందుకు కమిటీ ఏర్పాటు చేయాలని తీర్మానం చేశామన్నారు. టీటీడీ ఉద్యోగులకు బ్రహ్మోత్సవ బహుమానాన్ని రూ.14 వేల నుంచి రూ.15,400లకు పెంచుతూ పాలక మండలి నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.

మిగతా 2లో

# ఎంత మంది పిల్లలున్నా ఎన్నికల్లో పోటీ చేయొచ్చు

### ఏడు కీలక బిల్లులు ఆమోదం



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

అసెంబ్లీ సమావేశాల్లో ఏడు కీలక బిల్లులు ఆమోదం పొందాయి. ఏపీ పంచాయతీరాజ్ సవరణ బిల్లు-2024, ఏపీ మున్సిపల్ సవరణ బిల్లు-2024, ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ నిరోధక బిల్లు-2024 సహా ఏడు కీలక బిల్లులకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. పట్టణ, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ నిబంధనలు మారుస్తూ ఏపీ అసెంబ్లీ నిర్ణయం తీసుకుంది. ఎంతమంది పిల్లలున్నా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పించేలా తీసుకొచ్చిన బిల్లుకు సభ ఆమోదం తెలిపింది. జనాభా వృద్ధి రేటులో భాగంగా ఏపీ మున్సిపల్ సవరణ బిల్లు ఆమోదం పొందింది. మండలిలో ఈ బిల్లు ఆమోదం పొందిదే కొత్త చట్టం అమల్లోకి రానుంది. ఏపీ మెడికల్ ప్రాక్టిషనర్స్ రిజిస్ట్రేషన్ చట్ట సవరణ బిల్లు-2024, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ సవరణ బిల్లు-2024, ఆయుర్వేదిక్ హోమియోపతి మెడికల్ ప్రాక్టిషనర్స్ చట్ట సవరణ బిల్లులను అసెంబ్లీ ఆమోదించింది. వీటితోపాటు ఏపీ సహకార సంఘం సవరణ బిల్లు-2024 ఆమోదం పొందింది. ఏడు బిల్లుల ఆమోదం అనంతరం స్పీకర్ అయ్యన్న పాత్రుడు శాసనసభను మంగళవారానికి వాయిదా వేశారు. అంతకు ముందు సభలో జగనన్న కాలనీల నిర్మాణాల్లో అవకతవకలు జరిగాయని స్పీకర్ అయ్యన్న పాత్రుడు అన్నారు. జగనన్న కాలనీలపై పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని స్పీకర్ ఆదేశించారు. అధికారుల నివేదికలకు, వాస్తవ పరిస్థితులకు వ్యాత్యాసం ఉందన్నారు. తప్పుడు నివేదికలు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై మంత్రి కొలుసు పార్థసారథి స్పందిస్తూ విజిలెన్స్ విచారణ కొనసాగుతోందని తెలిపారు.

**కూటమి ప్రభుత్వంలో మహిళల భద్రతకు పెద్దపీట**

మహిళలతో అసభ్యకరంగా ప్రవర్తించిన వారిని 48 గంటల్లో పట్టుకుని అరెస్టు చేసి రిమాండ్‌కి పంపించిన ఘనత కూటమి సర్కార్ దని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు.

మిగతా 2లో

## సోషల్ మీడియా వేదిక గా అరాచకాలు సృష్టిస్తే చేతులు ముడుచుకోవద్దు

మండలిలో యనమల రామకృష్ణుడు



2



# రాష్ట్రంలో స్వర్ణయగం మొదలైంది

- బీసీలు విద్యావంతులు కావాలి
- అన్ని రంగాల్లో ముందుండాలి
- మంత్రి ఎస్.సవిత
- అనంతపురంలో వైభవంగా శ్రీ భక్త కనకదాస రాష్ట్రస్థాయి జయంతోత్సవాలు

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము

తమ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రంలో స్వర్ణయగం మొదలైందని రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత-జౌలి శాఖ మంత్రి ఎస్.సవిత పేర్కొన్నారు. నగరంలోని గుత్తి రోడ్ లో ఉన్న కె.టి.ఆర్ కన్వెన్షన్ హాల్లో సోమవారం శ్రీ భక్త కనకదాస రాష్ట్రస్థాయి జయంతోత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కనకదాస చిత్రపటానికి మంత్రి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర బి.సి.వెల్ఫేర్ ప్రిన్సిపాల్ సెక్రటరీ, రాష్ట్ర బీసీ వెల్ఫేర్ సంచాలకులు, జిల్లా కలెక్టర్, తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మంత్రి ఎస్.సవిత మాట్లాడుతూ, శ్రీ భక్త కనకదాస రాష్ట్రస్థాయి జయంతోత్సవాలను విజయవంతం చేసిన కురుబకుల బాంధవులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం అధికారికంగా నిర్వహించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు కు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, మంత్రి నారా లోకేష్ కి శిరస్సు వంచి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కురుబలను రాజకీయంగా, వ్యాపార, ఆర్థికంగా ముందుకు తీసుకువచ్చారని, బడుగు బలహీన వర్గాలను ఎంతగానో ఆదుకున్నారన్నారు. ఆనాడు దివంగత నేత ఎన్టీఆర్ రామచంద్రయ్యకు మంత్రి పదవిని ఇచ్చారని గుర్తు చేశారు. బీసీలను గుర్తించి వారు అన్ని రంగాల్లో ముందుండాలని కోరుకునేది తెలుగుదేశం పార్టీ అన్నారు. జిల్లాలో రెండు ఎంపీ స్థానాలను కురుబలకు కేటాయించారని, ఎమ్మెల్యేగా నాకు అవకాశం ఇచ్చి మంత్రిగా చేశారని, బీసీ సంక్షేమ శాఖను తనకు కేటాయించారన్నారు. బీసీలను చైతన్యవంతులు చేయాలని, రాష్ట్రంలో స్వర్ణ యుగం మొదలైందని, రాష్ట్రవ్యాప్తంగా కనకదాస జయంతోత్సవాలు ప్రతి జిల్లా కేంద్రంలో చేయాలని 12.50 లక్షల నిధులు రాష్ట్ర ముఖ్యమంత్రి కేటాయించారన్నారు. భక్త కనకదాసు అందరూ సంయుక్తంగా ముందుండాలని, ఏదైనా సాధించవచ్చని చెప్పారని, ఊరురా కీర్తనలు చేస్తూ అన్నింటిలో ముందంజలో ఉండాలని తెలియజేశారని, కురుబ కులంలో కనకదాసు ఉండడం గర్వకారణం అన్నారు.

మిగతా 2లో

ప్రజాభూమి

## పవన్ పై అనుచిత వ్యాఖ్యలు.. వైసిపి ఎమ్మెల్సీ దువ్వాడపై కేసు నమోదు

ప్రజాభూమి(ప్రతినిధి,అమరావతి:-

దివ్వెల మాధురితో సాన్నిహిత్యం కారణంగా గత కొంతకాలంగా వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ పేరు తరచుగా మీడియాకెక్కుతోంది. తాజాగా మరోసారి ఆయన పేరు తెరపైకి వచ్చింది. ఆయనపై జనసేన టెక్కలి అసెంబ్లీ



నియోజకవర్గ ఇన్చార్జి కణితి కిరణ్ కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దువ్వాడ శ్రీనివాస్ గతంలో పలు సందర్భాల్లో పవన్ కల్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఆయనపై చర్యలు తీసుకోవాలని టెక్కలి పోలీసులను కోరారు. దువ్వాడ... పవన్ కుటుంబంపైనా వ్యాఖ్యలు చేశారని కిరణ్ కుమార్ ఆరోపించారు.

## ప్రజా గొంతుక తమ గొంతుకగా..

మొదటిపేజీ తరువాయి

అలాగే పతనమవుతున్న ,పత్రికా వ్యవస్థను ఎలా పరిరక్షించు కోవాలి...పట్టుకోల్పోతున్న ప్రజాస్వామ్య వ్యవస్థను గాడిలో పెట్టేందుకు పత్రిక ధర్మాన్ని నిర్వర్తించే విధానంలో ప్రాణాలు పోగొట్టుకుంటున్న కుటుంబాలకు ఆసరా గా ఉండాల్సిన తీరు తెన్నులు ఏమిటన్నది ఇక్కడ చర్చకు రానుంది. ముఖ్యంగా పొగడ్తలు కు పొంగిపోయి లోపాలు చూపితే లాఠీలను ఉసి గోలిపి ఉసురు తీస్తున్న విధానాలు కు అడ్డుకట్ట వేయుటకు పత్రిక ల పాత్ర ఏ విధంగా ఉండాలనేది ప్రధాన అంశం గా తీసుకోనున్నారు.పుట్టెడు కష్టాలతో పరుగులు పెడుతున్న పత్రికా ఎడిటర్స్ ప్రశాంతంగా ఉండాలంటే ఏమి చేయాలో నిర్ణయం తీసుకుని అందరి ఆమోదం ఐక్యత తో ముందుకు వెళ్లి భవిష్యత్ కార్యాచరణ కోసం ఆత్మీయ సమావేశం నిర్వహించి అందరి ఆలోచనలు పంచుకోవడానికి ఆహ్వానం పలుకుతోంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంపాదకులు సంఘం. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ఎక్సైజ్ శాఖా మంత్రి కొల్లు రవీంద్ర ,సమాచార డైరెక్టర్ హిమాన్స్ శుక్లా,ఎన్టీఆర్ పోలీసు కమిషనర్ రాజశేఖర్ బాబు,విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కలెక్టర్, జేసీ,ఇతర ప్రముఖులు హాజరు కానున్నారు.

## ఎంత మంది పిల్లలున్నా ఎన్నికల్లో పోటీ చేయొచ్చు

మొదటిపేజీ తరువాయి

ముచ్చుమర్రి ఘటనలో బాధితురాలిని గుర్తించడానికి సమయం పట్టిందన్నారు. గతంలో మహిళలపై అత్యాచారాలు జరిగితే జగన్ ప్రభుత్వం పట్టించుకోలేదని, పరామర్శకు వెళ్లిన తమపైనే కేసులు పెట్టారన్నారు. దిశ చట్టం గురించి గొప్పగా చెప్తున్నారని, అసలు దిశ చట్టం ఉందా? దిశ యాప్, చట్టం పని చేస్తే మహిళలపై అఘాయిత్యాలు ఎందుకు పెరుగుతున్నా యని ప్రశ్నించారు. ఉన్న నిర్భయ చట్టాన్ని వదిలేసి.. లేని దిశ చట్టం ప్రకారం కేసులు పెట్టారన్నారు. గంజాయిపై గత ఐదేళ్లలో ఒక్క సమీక్ష అయినా చేశారా? కూటమి ప్రభుత్వమే మహిళల భద్రతకు పెద్దపీట వేసిందన్నారు.

"చిన్నారులపై అఘాయిత్యాలను స్వార్థంతో రాజకీయం చేయకండి. సున్నితమైన అంశాలలో తల్లిదండ్రుల మానసిక వేదనను దృష్టిలో ఉంచుకుని మాట్లాడాలి. 2023, 2024లో నేరాల శాతాన్ని పరిశీలిస్తే చాలదా? ఎవరి హయాంలో ఎన్ని నేరాలు, ఘోరాలు జరిగాయో తేల్చడానికి? 2014 సమయంలో టీడీపీ ప్రభుత్వంలో తీసుకువచ్చిన 'ఫోర్త్ లయన్' యాప్ నే దిశగా చెప్పుకున్నారు. మహిళా పోలీస్ స్టేషన్లను దిశ స్టేషన్లుగా మార్చుకున్నారు. వైసీపీ చెప్పే దిశ ఉంటే గత ఐదేళ్లూ నేరాల్లో ఏపీని అగ్రభాగాన నిలబెట్టారెందుకు? ఉన్న 'నిర్భయ' చట్టాన్ని గాలికి వదిలేసి దిశ చట్టం పేరుతో కాలక్షేపం చేసి ఎంతో మందిని పొట్టనపెట్టుకున్నారు. మా కూటమి ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి ఏ ఘటన జరిగినా ఒక్కరోజులోనే పట్టుకున్నాం. 48 గంటల్లోనే రిమాండ్ కు పంపాం"అని హోంమంత్రి అనిత అన్నారు.

## మూడు గంటల్లోనే శ్రీవారి దర్శనం

మొదటిపేజీ తరువాయి

వైసీపీ ప్రభుత్వంలో శారదా పీఠానికి తిరుమలలో కేటాయించిన భూములు రద్దు చేయాలని నిర్ణయించింది. ఆ స్థలంలో శారదా పీఠం నిర్మించిన భవనాలను కూల్చివేయాలని నిర్ణయం తీసుకుంది. పర్యటక శాఖకు కేటాయిస్తున్న 4 వేల దర్శనం టిక్కెట్లు రద్దు చేస్తునట్లు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు

టీటీడీ ధర్మకర్తల మండలిలో తీసుకున్న నిర్ణయాలు ఇవే..

-టీటీడీలో పని చేస్తున్న అన్యమత ఉద్యోగులను బయటకు పంపేందుకు ఎటువంటి చర్యలు తీసుకోవాలనే విషయమై ప్రభుత్వానికి నివేదించాలని నిర్ణయం-తిరుమలలో డంపింగ్ యార్డులోని చెత్తను మూడు లేదా నాలుగు నెలల్లో క్లియర్ చేయాలని నిర్ణయం-తిరుపతిలోని శ్రీనివాస సేతును గరుడ వారధిగా పేరు మార్చడానికి నిర్ణయం.-అలిపిరిలో టూరిజం కార్పోరేషన్ ద్వారా దేవలోక్ కు కేటాయించిన 20 ఎకరాల భూమిని వెనక్కి తీసుకుని టీటీడీకి ఇచ్చే విధంగా ప్రభుత్వాన్ని కోరాలని నిర్ణయం.-తిరుమలలో రాజకీయాలు మాట్లాడేవారిని, ప్రచారం చేసే వారిపై చర్యలు తీసుకోవాలని నిర్ణయం.-తిరుపతి స్థానికులకు ప్రతి నెలా మొదటి మంగళవారం శ్రీవారి దర్శనం కల్పించేలా నిర్ణయం.- శ్రీవాణి ట్రస్టు పేరును మార్చేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించి వచ్చే సమావేశంలో ఒక రిపోర్టు ఇవ్వాలని ఆదేశం.

-ప్రైవేట్ బ్యాంకుల్లో డిపాజిట్లను వెనక్కు తీసుకుని పబ్లిక్ సెక్టార్ బ్యాంకుల్లో డిపాజిట్ చేసేందుకు నిర్ణయం తీసుకోగా.. ఈ అంశంపై వచ్చే సమావేశంలో చర్చించనున్నారు.- నిత్య అన్న ప్రసాద భవనం మెనూలో అదనంగా మరొక పదార్థాన్ని చేర్చేందుకు నిర్ణయం.- వివిధ రాష్ట్రాలకు చెందిన టూరిజం కార్పోరేషన్లు, ఏపీఎస్ ఆర్టీసీ, టీజీఎస్ ఆర్టీసీలకు టీటీడీ కేటాయించిన శ్రీవారి ప్రత్యేక ప్రవేశ దర్శనం (రూ.300/-) టికెట్లకు సంబంధించి అవకత వకలు జరిగాయన్న ఫిర్యాదులు నేపథ్యంలో వాటిని పూర్తిగా పరిశీలించిన అనంతరం సదరు సంస్థలకు కోటాను పూర్తిగా రద్దు చేయాలని నిర్ణయం.-తిరుమలలో గోగర్భం డ్యామ్ వద్ద విశాఖ శ్రీ శారద పీఠానికి చెందిన మఠం నిర్మాణంలో అవకతవకలు, ఆక్రమణలు జరిగినట్లు టీటీడీ అధికారుల కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా భవనం లీజును రద్దు చేయాలని నిర్ణయం.-బ్రహ్మోత్సవాలలో విశేష సేవలు అందించిన ఉద్యోగులకు గత సంవత్సరం ఇచ్చిన బ్రహ్మోత్సవ బహుమానాన్ని 10 శాతం పెంచాలని నిర్ణయం.-తద్వారా రెగ్యులర్ ఉద్యోగులకు రూ.15,400, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు రూ.7,535 బ్రహ్మోత్సవ బహుమానం.- శ్రీవారి ఆలయంలో లీకేజీల నివారణకు, అన్న ప్రసాద కేంద్రం ఆధునీకరణకు టీవీఎస్ సంస్థతో ఎంఓయూ. ఈ పనులు ఉచితంగా చేయనున్న టీవీఎస్ సంస్థ.

## కురుబలు చైతన్యంగా ఉంటేనే రాజ్యాధికారం సాధ్యం



ప్రజాభూమి, రాప్తాడు

కురుబలు చైతన్యంగా ఉంటేనే రాజ్యాధికారం సాధిస్తామని కురుబ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు దండు వెంకట రాముడు అన్నారు . సోమవారం మండల కేంద్రంలో స్థానిక బస్టాండు సర్కిల్లో కురువ సంఘం ఆధ్వర్యంలో కనకదాస 537 జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ముందుగా కురుబల ఆరాధ్య దైవం కనకదాస విగ్రహానికి పూలమాలలు వేసి గంగా నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా కురువ సంఘం నాయకులు మాట్లాడుతూ జిల్లాలో అత్యధిక జనాభా కలిగిన కురుబ కులస్తులు అభివృద్ధి చెందాలంటే విద్యా, ఆర్థిక, రాజకీయ రంగాల్లో రాణిస్తేనే అభివృద్ధి సాధిస్తామని , రాజ్యాధికారం కావాలంటే ఒక్క ఐకమత్యంతోనే సాధిస్తామని అన్ని రాజకీయ పార్టీలు కురుబలకు ప్రాధాన్యత కలిగించాలని ప్రభుత్వం కనకదాసు జయంతి ఉత్సవాలను నిర్వహించడం సంతోషదగ్గ విషయమని ఇది కురుబలు సాధించిన తొలి విజయం అని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని కురువ సంఘం నాయకులు తెలిపారు .

ఈ కార్యక్రమంలో కురువ సంఘం నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు .

## రాష్ట్రంలో స్వర్ణయుగం మొదలైంది



మొదటిపేజీ తరువాయి

బీసీలు, బలహీన వర్గాల వారికి తెలుగుదేశం పార్టీ బ్యాక్ బోన్ అని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారని, తన కూటమి ప్రభుత్వానికి ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి బీసీ వ్యాపారవేత్త కావాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి లక్ష్యం అని, ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావాలన్నారు. కురుబలు షీఫామ్ పెట్టుకుని వ్యాపారాలు చేస్తున్నారని, వారికి రూ.50 లక్షల వరకు రుణాలు ప్రతి యూనిట్ కి ఇవ్వడం జరుగుతుందన్నారు. యూనిట్ కి రూ.5 లక్షల నుంచి కోటి రూపాయల వరకు రుణం బిసి సంక్షేమ శాఖ తరఫున ఇచ్చే అవకాశం ఉందన్నారు. అందులో 10 శాతం లబ్ధిదారుని వాటా, 40 శాతం సబ్సిడీ, 50 శాతం బ్యాంకు రుణం వస్తుందన్నారు. గతంలో ఏర్పాటు చేసిన కార్పొరేషన్లకు నిధులు లేవని, అవి ఉత్సవ విగ్రహాలుగా మారాయని, ప్రస్తుతం కార్పొరేషన్లకు వెయ్యి కోట్ల వరకు నిధులు ఇవ్వడం జరిగిందని, బీసీలు అని రంగాల్లో ముందుండాలని సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కంకణం కట్టుకున్నారన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డీఎస్సీని విడుదల చేయడం, అభ్యర్థులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, టిటిడిలో బోర్డ్ మెంబర్ గా కురుబలకు వచ్చే దశలో అవకాశం ఇవ్వడం జరుగుతుందని, శ్రీశైలంలో బోర్డ్ మెంబర్ గా కురుబలకు ఇస్తామన్నారని తెలిపారు. బీసీ బిడ్డలు విద్యావే త్తలుగా, వ్యాపారవేత్తలుగా ఎదగాలని, వారికి స్థానిక ఎన్నికల్లో ప్రాధాన్యత కావాలని అడిగారని, ఎన్డీఏ ప్రభుత్వం స్థానిక ఎన్నికల్లో ఖచ్చితంగా ప్రాధాన్యత కల్పిస్తామన్నారు.కురుబ కనకదాస కళ్యాణ మండపానికి రూ.20 లక్షలు కేటాయిస్తాం : అనంతపురం ఎంపీ సామాన్య కుటుంబంలో జన్మించి కుల వివక్షతకు వ్యతిరేకంగా శ్రీ భక్త కనకదాస పోరాడారని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. సమాజంలో అందరూ సమానమని, అందరూ మంచి మిత్రులుగా మెలగాలన్నారు. తమను ఎన్నికల్లో గెలిపించిన వాల్మీకులు, కురుబ సామాజిక వర్గాల వారికి పాదాభివందనం చేస్తున్నామన్నారు. కురుబలకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. కురుబ కనకదాస కళ్యాణ మండపం కోసం ఎంపీ నిధుల నుంచి రూ.20 లక్షలు కేటాయిస్తామన్నారు. హిందూపురం ఎంపీ బీకే. పార్థసారథి మాట్లాడుతూ, ఎన్నికలకు ముందు భక్త కనకదాసు జయంతిని అధికారికంగా నిర్వహించాలని చంద్రబాబుని అడిగితే.. ఆనాడు ఆయన హామీ ఇచ్చారని, ఆ హామీని నెరవేరుస్తూ నేడు అధికారికంగా కనకదాసు జయంతి కార్యక్రమం నిర్వహించారని, ఇందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, మంత్రి నారా లోకేశ్ కి ధన్యవాదాలు తెలుపుతున్నామని పేర్కొన్నారు. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ,శ్రీ భక్త కనకదాస రాష్ట్ర స్థాయి జయంతోత్సవాలను అనంతపురంలో జరుపుకోవడానికి అవకాశం ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు



తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కురుబలకు రాజకీయంగా ప్రాధాన్యం కల్పించారని, పెనుగొండ నుంచి ప్రాతినిధ్యం వహించిన సవితమ్మకు మంత్రి పదవి ఇచ్చారని, హిందూపురం పార్లమెంట్ కు ఎంపీగా పార్థసారథికి అవకాశం కల్పించారన్నారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ, గొర్రెల యూనిట్లు, రుణాలు అధికంగా ఇచ్చి కురుబల్ని ఆదుకోవాలని కోరారు. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, రాష్ట్ర బి.సి.వెల్ఫేర్ ప్రిన్సిపాల్ సెక్రటరీ పోలా భాస్కర్, ఐఏఎస్, రాష్ట్ర బీసీ వెల్ఫేర్ సంచాలకులు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్.ఏ.మల్లికార్జున, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. తదితరులు మాట్లాడారు.అనంతరం రాష్ట్రస్థాయి కనకదాస జయంతోత్సవాల కార్యక్రమాన్ని విజయవంతం చేసిన జిల్లా కలెక్టర్ కి శాలువా కప్పి మెమొంటో అందజేసి మంత్రి సన్మానించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు జగదీష్, జిల్లా కురుబ కుల సంఘాల నాయకులు తిప్పటి ఈశ్వరయ్య, తగరకుంట కృష్ణమూర్తి, ఆంజనేయులు, ఆవుల కృష్ణయ్య, గంగులకుంట రమణ, సీనయ్య, విఠల గౌడ్, బాలాజీ, మల్లికార్జున, సోమశేఖర్ తదితరులను మంత్రి శాలువా కప్పి సన్మానించారు. తదనంతరం సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించిన విద్యార్థులకు మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, ఆర్డీఓ కేశవనాయుడు, డిటీడబ్ల్యూఓ రామాంజనేయులు, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, తహసీల్దార్ హరికుమార్, పలువురు ప్రజాప్రతినిధులు, కురుబ, వెనుకబడిన తరగతుల సహకార సంఘాల నాయకులు, ఆయా శాఖల అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికి ఇంటి నిర్మాణాలకు నిధులు మంజూరు




ప్రజాభూమి, వేంపల్లె:

అర్హులైన పేద ప్రజలందరికి ఇంటి నిర్మాణాలు చేపట్టేందుకు ప్రభుత్వం నిధులను మంజూరు చేస్తుందని ఎంపిడిఓ కుళాయమ్మ తెలిపారు . సోమవారం స్థానిక ఎంపిడిఓలోని సభా భవనంలో హౌసింగ్ పై సచివాలయ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేద ప్రజలు ఇంటి నిర్మాణాలు చేసుకొనేందుకు ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు. ఇంటి నిర్మాణం చేసుకొనే లబ్ధిదారులు ఆయా సచివాలయాల్లో లబ్ధిదారుని ఆధార్ కార్డుతో పాటు ఇంటి యాజమాని ఆధార్ కార్డును తీసుకెళ్లి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అలాగే దరఖాస్తు చేసుకొనే సమయంలోనూ ఆధార్ కార్డుకు లింక్ అయిన ఫోన్ నెంబర్ కూడ వెంట తీసుకొని వెళ్లాలని చెప్పారు. ఇంటి నిర్మాణం చేసుకొనే సమయంలో సొంత స్థలమా లేక ప్రభుత్వం నుంచి స్థలాన్ని ఆశిస్తున్నారా అనే విషయాన్ని దరఖాస్తులో పొందు పరచాలని కోరారు. అనంతరం టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి ఆర్థిక భారం అయినప్పటికీ ఇళ్ళు లేని పేద ప్రజలందరికి సొంత ఇల్లు నిర్మాణం చేసేందుకు చర్యలు తీసుకోన్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం పాలనలో ఇళ్లు లేని వారందరిని గుర్తించి ఇంటి నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని చెప్పారు. లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు చేసుకొనేందుకు రూ. 2.50 లక్షలు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. గతంలో ప్రభుత్వం నుంచి ఇంటి నిర్మాణం చేసుకొని ఉన్న లబ్ధిదారులకు వర్తించదని చెప్పారు. అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది ప్రజలకు ఇబ్బందులు లేకుండా పథకాలను మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు వీరబద్ర, మడక శ్రీనివాసులు, వెల్డింగ్ బాష, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సోషల్ మీడియా వేదిక గా అరాచకాలు సృష్టిస్తే చేతులు ముడుచుకోవద్దు

ప్రజాభూమి తుని

సోషల్ మీడియా వస్తున్న పోస్టింగులు వ్యక్తుల మనోభావాలు దెబ్బతీస్తున్నాయని దీనిని కట్టడి చేయకపోతే అరాచకాలు రాజ్యమేలే ప్రమాదం ఉందని శాసనమండలిలో అధికార పక్షనేత యనమల రామకృష్ణుడు ఆందోళన వెలిబుచ్చారు. దీనికిమూకుతాడు వేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సోషల్ మీడియా అంశం ప్రస్తావన సమయంలో పేర్కొన్నారు.సోషల్ మీడియా పోస్టింగుల విషయంలో తనవాదనను పునర్ఘాటించిన యనమల, అరాచక శక్తులను కట్టడి చేసేందుకు అవసరమయితే ప్రత్యేక చట్టం తీసుకుని రావాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. ఒకరి వల్ల మరొకరి ప్రతిష్ట గాని, మనోభావాలు దెబ్బతినకూడదన్న ఆయన వ్యక్తుల ప్రతిష్ట దెబ్బతినకుండా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకున్నా తప్పేమీ కాదన్నరూ రామకృష్ణుడు.

## ఘనంగా ప్రపంచ వారసత్వ వారోత్సవాలు




**సమావేశం, హెరిటేజ్ వాక్ లో పాల్గొన్న అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎంఎల్ఏ దగ్గుపాటి, జెడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ**

ప్రజాభూమి, అనంతపురము

రాష్ట్ర పురావస్తు, ప్రదర్శనశాలల శాఖ, పర్యాటక శాఖ, ఇంటాక్ ల ఉమ్మడి ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ వారసత్వ వారోత్సవాలు- 2024 సందర్భంగా 1921వ సంవత్సరంలో అనంతపురం కోర్టు రోడ్డులో నిర్మించబడిన పీస్ మెమోరియల్ హాల్ నుండి పద్మ శ్రీ కల్లూరు సుబ్బారావు జిల్లా పురావస్తు ప్రదర్శన శాల వరకు నిర్వహించిన హెరిటేజ్ వాక్ (వారసత్వ నడక) కార్యక్రమమును పార్లమెంటు సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ, స్థానిక శాసనస భ్యులు దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ చారిత్రక స్పృహను పెంపొందించుకొని మన ఘనమైన వారసత్వాన్ని కాపాడుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ, ప్రాచీన వారసత్వాన్ని, సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలన్నారు. వందేళ్ల క్రితం నాటి పీస్ మెమోరియల్ హాల్ ఇప్పటికీ చెక్కుచెదరలేదని, ఇలాంటి ప్రాచీన వారసత్వ సంపద జిల్లాలో ఎంతో ఉందన్నారు. వీటి గురించి ముఖ్యంగా యువత, విద్యార్థులు తెలుసుకోవాలని, ప్రతి ఆదివారం ఒక్కో పాఠశాల నుంచి విద్యార్థులు వీటిని సందర్శించాలన్నారు. వారసత్వ సంపదను కాపాడుకోవడంలో ప్రతి ఒక్కరు ముందుండాలన్నారు.

ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ "డిస్కవర్ అండ్ ఎక్స్పీరియన్స్ డైవర్సిటీ" అనే నేపథ్యంతో నేడు "ప్రపంచ వారసత్వ వారోత్సవాల"లో భాగంగా నేడు ఈ హెరిటేజ్ వాక్ నిర్వహించడం జరిగిందని, "హెరిటేజ్ అనేది మన వారసత్వం, మనం ఈ రోజు ఎలా జీవిస్తున్నాం అనే అంశంతో పాటు, సాంస్కృతిక, వారసత్వ, వైవిధ్యం ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడానికి, దానిని భవిష్యత్తు తరాలకు తెలియజేస్తూ, వాటిని పరిరక్షించుటకు, ఇది ఒక స్ఫూర్తిగా నిలుస్తుందని తెలియజేసారు. మన దేశ చరిత్ర, సంస్కృతిలో మన జిల్లాకు శ్రీకృష్ణ దేవరాయలు పాలించిన ప్రాంతంగా, కళలకు, కళాకారులకు నిలయంగా గొప్ప స్థానంలో ఉందని, ఎన్నో గొప్ప చారిత్రాత్మక ప్రదేశాలు గుత్తి కోట, లేపాక్షి, తాడిపత్రి బుగ్గరామలింగేశ్వర స్వామి గుడి, పుట్టపర్తి ఇలా ఎన్నో ప్రదేశాలు ఉన్నాయని, ప్రస్తుత తరాలకు మొబైల్ లో డిజిటల్ ప్రపంచం కాకుండా, వీలు కుదిరినపుడు తల్లితండ్రులు ఇలాంటి ప్రదేశాలకు పిల్లలను తీసుకువెల్లాలని, తద్వారా వీటి చరిత్రను భావితరాలకు తెలియజేస్తూ, మన సంస్కృతీ, సాంప్రదాయాల విలువలు వారు అర్థం చేసుకునేలా చేస్తూ, వాటిని తరతరాలు పరిరక్షించుకునేలా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి, జిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేయాలని కోరారు. అనంతరం ప్రారంభమైన హెరిటేజ్ వాక్ కోర్టు రోడ్డు నుండి క్లాక్ టవర్ మీదుగా సప్తగిరి సర్కిల్, అంబేద్కర్ సర్కిల్ గుండా పద్మ శ్రీ కల్లూరు సుబ్బారావు జిల్లా పురావస్తు ప్రదర్శన శాల వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల, యస్.వి. డిగ్రీ కళాశాల, యస్.యస్.యస్. జూనియర్ కళాశాల, ఐటీఐ విద్యార్థినీ, విద్యార్థులు, అధ్యాపకులు, ఇంటాక్ సభ్యులు, పురావస్తు శాఖ సిబ్బంది, పర్యాటక శాఖ సిబ్బంది, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం రాష్ట్ర పురావస్తు, ప్రదర్శన శాలల శాఖ, సహాయ సంచాలకులు (టెక్నికల్) డాక్టర్.వి. రజిత, పర్యాటక శాఖ జిల్లా అధికారి జయ కుమార్ బాబు మరియు ఇంటాక్ కన్వీనర్ రామ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

అక్టోబర్,



ప్రజాభూమి

# టీటీడీ ధర్మకర్తల సమావేశంలో పాల్గొన్న టీటీడీ బోర్డు సభ్యులు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**సామాన్య భక్తులకు రెండు నుండి మూడు గంటల్లోనే దర్శనం చేసుకునేందుకు ఏర్పాట్లు**

ప్రజా భూమి జగ్గంపేట



తిరుమలలో టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశం సోమవారం అన్నమయ్య భవన్ లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీటీడీ ఛైర్మన్ బి.ఆర్.నాయుడు టీటీడీ పాలకమండలి సభ్యులు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ తో పాటు బోర్డు సభ్యులందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీటీడీ పాలక మండలి కమిటీ కొన్ని నిర్ణయాలు వెల్లడించారు. సర్వదర్శనానికి వచ్చే భక్తులకు 2 నుంచి 3 గంటల్లోగా దర్శన భాగ్యం కల్పిస్తామని అన్నారు. టీటీడీలో పనిచేసే అన్యమత ఉద్యోగులను ప్రభుత్వానికి బదిలీ చేస్తామని టీటీడీ ఛైర్మన్ స్పష్టం చేశారు.ప్రభుత్వ బ్యాంకుల్లోకి టీటీడీ నగదు: డంపింగ్ యార్డులోని చెత్తను 3 నెలల్లో తొలగిస్తామన్న టీటీడీ ఛైర్మన్, శ్రీనివాస సేతు పైవంతెనకు గరుడ వారధిగా నామకరణం చేస్తున్నట్లు ప్రకటించారు. తిరుమలలో రాజకీయాలు మాట్లాడకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రైవేటు బ్యాంకుల్లోని టీటీడీ నగదును ప్రభుత్వ బ్యాంకుల్లోకి బదిలీ చేస్తామని తెలిపారు.శారదా పీఠం లీజును రద్దు చేసి స్థలాన్ని తిరిగి తీసుకుంటామన్న బి.ఆర్.నాయుడు, పర్యాటక శాఖ ద్వారా ఇచ్చే దర్శన టికెట్లు రద్దు చేస్తున్నామని అన్నారు. నూతనంగా నిర్మిస్తున్న ముంతాజ్ హోటల్ అనుమతి రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. తిరుపతి ప్రజలకు ప్రతినెలా మొదటి మంగళవారం దర్శనానికి అవకాశం కల్పిస్తామని తెలిపారు. శ్రీవాణి ట్రస్టు పేరు రద్దు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. అనంతరం 2025 ఏడాది టీటీడీ క్యాలెండర్‌ను ఛైర్మన్ బి.ఆర్.నాయుడు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పాలకమండలి సభ్యులు ఆవిష్కరించారు.

# నవ దంపతులకు పెళ్ళికానుక 20 వేల రూపాయలు అందించిన టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నవ దంపతులకు పెళ్ళికానుక 20 వేల రూపాయలు అందించిన కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ వివరాల్లోకెళ్తే జగ్గంపేట గ్రామంలో చింతపల్లి అనంతలక్ష్మి గారి కుమార్తె చింతపల్లి దుర్గాభవాని, కోట వీర వెంకట సత్యనారాయణ నవ దంపతులకు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ అందిస్తున్న 20,000 రూపాయలు పెళ్ళికానుక జ్యోతుల నవీన్ కుమార్ అందజేశారు. జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా 20,000వేల రూపాయల చెక్కును నవ దంపతులకు అందించి ప్రతి పేదింటి ఆడపడుచు పెళ్లి సమయంలో ఈ పెళ్లి కానుక ఇస్తున్నామని ఇది 49వ పెళ్ళికానుక అని నవీన్ అన్నారు. ఈ కార్యక్రమంలోమరిశెట్టి భద్రం, అడబాల వెంకటేశ్వరరావు, గద్దె మారుతి, పైలా శివరామకృష్ణ తదితరులు హాజరయ్యారు.

# హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులను హెచ్చరించిన కోటనందూరు ఎస్సై.

ప్రజా భూమి కోటనందూరు



కాకినాడ జిల్లా, ఎస్పీ విక్రాంత్ పార్టీలు ఆదేశాల మేరకు కోటనందూరు లో ఎస్సై టి రామకృష్ణ హెల్మెట్ ధరించని, నెంబర్ ప్లేట్లు, రికార్డులు సరిగా లేకపోయిన వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ ఇది మొదటి తప్పిదముగా భావించి విడిచిపెడుతున్నానని, ఇకపై బండి రికార్డులు, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్, హెల్మెట్లు కలిగి ఉండాలని, ఇవి మీ క్షేమం కొరకే చెప్తున్నానని లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పాదగయ మహాపుణ్యక్షేత్రంలో కార్తీక మాసం మూడో సోమవారం భక్తులతో కిలకల్లాడింది.

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురంలోని సుప్రసిద్ధ శైవ క్షేత్రం స్వయంభు శ్రీ రాజరాజేశ్వరీ సమేత శ్రీ ఉమా కుక్కుటేశ్వర స్వామి వారి దేవస్థానం పాదగయా మహా పుణ్యక్షేత్రంలో కార్తీక మాసం మూడవ సోమవార పర్వదినాన్ని పురస్కరించుకుని తెల్లవారుజాము నుండే అశేష భక్త జనం ఆలయానికి చేరుకుని పాదగయ పుష్కరిణిలో పుణ్య స్నానాలను ఆచరించి కార్తీక దీపాలను వెలిగించి స్వామి అమ్మవార్లకు అచంచల భక్తిశ్రద్ధలతో ధూప దీప నైవేద్యాది షోడశోపచార పూజలు నిర్వహించి హర హర మహాదేవ శంభో శంకర అంటూ వరణామ స్మరణ చేస్తూ ప్రదక్షిణాలు భావించి స్వామి అమ్మవార్లను తనివి తీరా దర్శించి తీర్థప్రసాదాలను స్వీకరించి తరించారు. ప్రదోషకాల సమయంలో ప్రత్యేక దీపాలంకృతమైన సేవా కార్యక్రమంలో భాగంగా శివలింగాకృతిలో అమర్చిన కార్తీక దీపాలను వెలిగించి జయ జయ శంకర హర హర శంకర అంటూ హరినామస్మరణ చేస్తూ ప్రదక్షిణాలు చేశారు. ఈ కార్యక్రమాలు కనులారా వీక్షించిన జన్మ చరితార్థమవుతుంది అన్న రీతిలో జరిగిన ఆ కార్యక్రమాలు ఆలయ ఈవో జగన్మోహన్ శ్రీనివాస్ ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# శ్రీ ఉమాకుక్కుటేశ్వర స్వామిని దర్శించుకున్న దేవదయ ధర్మదాయ శాఖ కమిషనర్

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణం శ్రీ కుక్కుటేశ్వర స్వామి వారి దేవస్థానం పాదగయా క్షేత్రమునకు సోమవారం దేవదయ ధర్మదాయ శాఖ, ప్రాంతీయ సంయుక్త కమీషనరు వారు శ్రీ కె. సుబ్బారావు పాదగాయా క్షేత్రమునము సందర్శించి పాదగయా పుష్కరిణి, దేవస్థానం పారిశుధ్యం, అన్నప్రసాదం స్వయంగా పరిశీలించి కార్తీక మాసం సందర్భముగా భక్తులకు అందిస్తున్న ఏర్పాటు పారిశుధ్యం బాగుందని ఇంకా మెరుగైన సౌకర్యములు భక్తులకు అందించడం నిమిత్తం మరియు ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు జరుగకుండా తీసుకోవలసిన చర్యలు విషయమైన దేవస్థాన సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి శ్రీ కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ కు కొన్ని సూచనలు చేసియున్నారు. శ్రీ స్వామి వార్ల అమ్మ వార్ల వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం దేవస్థాన సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి శ్రీ కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ సమక్షంలో వేద ఆశ్వీరవచనం నిర్వహించి తీర్థప్రసాదములు అమ్మవారి చిత్రపట్టం అందజేసీయున్నారు.

# అందరికీ అందుబాటులో అక్షయ గ్రాండ్.. ప్రారంభించిన ఎమ్మెల్యే పంతం నానాజీ..

ప్రజా భూమి కాకినాడ రూరల్

అందరికీ అందుబాటులో ఆధునిక వసతులతో అక్షయ గ్రాండ్ ఫంక్షన్ హాల్ ఉందని దీన్ని అందరూ ఉపయోగించుకునే విధంగా ఏర్పాట్లను చేసిన అక్షయ గ్రాండ్ అధినేత తుమ్మల వీర వెంకట సత్యనారాయణ మూర్తి (బన్నీ) కి శుభాకాంక్షలు కాకినాడ రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యే పంతం నానాజీ తెలియజేశారు ఈ సందర్భంగా బన్ని మాట్లాడుతూ నూతనంగా కాకినాడ రూరల్ మండలం పిఠాపురం రోడ్డు అచ్చంపేట జంక్షన్ సమీపంలో ఏర్పాటు చేసిన అక్షయ గ్రాండ్ వివాహాది శుభకార్యాలు, ఇతర ఫంక్షన్లకు ఎనిమిది వందల నుంచి వెయ్యి మంది వరకు ఉండే విధంగా అన్ని వసతులను సెంట్రల్ ఏసీ తో సహా వధువు వరులకు సంబంధించి గదులు బంధువులు ఉండే



విధంగా వారికి వసతులు, కార్ పార్కింగ్ తదితర అన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అందరికీ అందుబాటులో ఉండే విధంగా అన్ని సౌకర్యాలు ఉన్నాయని ఎమ్మెల్యే నానాజీ ప్రారంభించడం జరిగిందని ముఖ్య అతిథులుగా ఎంపీ తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ కూడా చైర్మన్ తుమ్మల బాబు రావడం జరిగిందని అదే విధంగా నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మోహన్ మాట్లాడుతూ అక్షయ గ్రాండ్ మొదటి ఫంక్షన్ హాల్ ఆర్టీవో ఆఫీస్ వద్ద ఉందని రెండోది ఇక్కడ అచ్చంపేట జంక్షన్ వద్ద ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా తుమ్మల వీర వెంకట సత్యనారాయణ మూర్తికి కి శు భాకాంక్షలు తెలియజేశారు. మరింత అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తుమ్మల దొరబాబు,వి వై దాసు ,తూము చక్రధర్, మాదారపు తాతాజీ, జడ్పిటిసి యాళ్ల సుబ్బారావు తుమ్మల మోహన్ , ఆకుల వెంకటరమణ, నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# పాదగయ మహా పుణ్యక్షేత్రంలోఅత్యధికంగా భక్తులు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం పట్నంలోపాదగయా మహా పుణ్యక్షేత్రమైన శ్రీ రాజరాజేశ్వరి ఉమా కుక్కుటేశ్వర స్వామి దేవాలయమునకు కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఈరోజు పాదగయ పుణ్యక్షేత్రాన్ని అత్యధికంగా భక్తులు దర్శించుకోవడం జరిగింది. వచ్చిన భక్తులందరికీ అన్నప్రసాదాలను ఆలయ సిబ్బంది ఏర్పాటు చేయడం జరిగింది. వచ్చిన భక్తులందరికీ ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూడవలసిన బాధ్యత ఆలయ ఈవో ఆలయ సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలి కానీ అలా తీసుకోకుండా ఈవో యొక్క నిర్లక్ష్యానికి కారణం కొంతమంది మహిళలు కింద పడిపోవడం జరిగింది. కార్తీ మాసంలో అధిక సంఖ్యలో భక్తులు వస్తారని తెలిసి కూడా నిర్లక్ష్యం వహిస్తున్న . ఆలయ సిబ్బంది ఈవో అన్న ప్రసాదం విషయంలో భారీ గేట్లు పెట్టి భక్తులను ఇబ్బందులకు గురి చేశారు. దూరంగా పెట్టవలసిన భారీ గేట్లు దగ్గరగా పెట్టడం వల్లే ఈ తోపుల్లాడక కారణమైంది కొంతమంది మహిళలు కింద పడడంతో చిన్న చిన్న దెబ్బలు తగలడం జరిగింది. . భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. భారీ గేట్లు కూడా దూరంగా పెట్టవలసినవి దగ్గరగా పెట్టడంతో ఈ తోపుల్లాడు జరిగింది తోపుల్లాడు జరగడంతో కొంతమంది మహిళలు కింద పడిపోవడం జరిగిందికాకపోతే కార్తిక సోమవారం కావడంతో అత్యధికంగా భక్తులు ఒక్కసారిగా అన్న ప్రసాదానికి రావడంతో క్యూ నిమిత్తం ఏర్పాటు చేసిన బార్కెడ్లను భక్తులు తోయడంతో అవి కింద పడ్డాయి. వెంటనే ఆలయ సిబ్బంది స్పందించి బార్కెడ్లను నిలపడం జరిగింది.

# కాకినాడ లో ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కు ఘన స్వాగతం

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



అమెరికాలో న్యూయార్క్ నందు జరిగిన 79 వ ఐక్యరాజ్యసమితి సమావేశాల్లో పాల్గొని స్వదేశానికి చేరుకున్న కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ కు ఘన స్వాగతం లభించింది. పది రోజులు పాటు జరిగిన ఐక్యరాజ్యసమి సమావేశాల్లో పాల్గొనేందుకు భారతదేశం నుండి 9 మంది ఎంపీలకు ఆహ్వానం అందగా, అందులో పిన్న వయసు ఎంపీ ఉదయ్ కు అవకాశం లభించింది. ఆంధ్రప్రదేశ్ నుండి ఐక్య రాజ్య సమితి సమావేశాల్లో పాల్గొన్న మొట్టమొదటి ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కావడం గమనార్హం. సమావేశాలు ముగించుకుని సోమవారం స్వదేశానికి చేరుకున్న ఉదయ్ శ్రీనివాస్ ఉదయం హైదరాబాదు నుండి మధురపూడి విమానాశ్రయానికి చేరుకోగా కాకినాడ పార్లమెంట్ పరిధిలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో విమానాశ్రయానికి చేరుకుని ఎంపీకి ఘన స్వాగతం పలికారు. విమానాశ్రయం నుండి భారీ కాన్వాయ్ తో రోడ్డు మార్గం ద్వారా కాకినాడ క్యాంప్ చేరుకోగా మార్గమధ్యంలో పెద్దాపురం పట్టణంలో గుర్రాల సెంటర్లో 'కూడా' చైర్మన్ తుమ్మల బాబు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు ఎంపీ ఉదయ శ్రీనివాసన్ ఘనంగా సన్మానించారు.

# ఒమ్మంగిలో శివ కేశవ సాయి సత్సంగం కమిటీ ఆధ్వర్యంలో భారీ కార్తీక వన సమారాధన

ప్రజా భూమి ప్రత్తిపాడు



కార్తీక మాసంలో వనభోజనాలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని శివ కేశవ సాయి సత్సంగం కమిటీ సభ్యులు అన్నారు.పవిత్ర కార్తీక మాసంలో మూడవ సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకుని కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామంలో గోపాల చెరువు వద్ద చీకటి తోటలో శివ కేశవ సాయి సత్సంగం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గ్రామ ప్రజల సహాయ సహకారాలతో 28వ వార్షికోత్సవ భారీ కార్తీక వన సమారాధన ఏర్పాటు చేశారు.ముందుగా కమిటీ సభ్యులతో గ్రామ పెద్దలు ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.పురుషులకు,మహిళలకు ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేసి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్న ప్రసాదం స్వీకరించేలా ఏర్పాట్లు చేశారు. ఒమ్మంగి పరిసర గ్రామాలైన రాచపల్లి,ఉత్తరకంచి,లంపకలోవ, రౌతుపాలెం,పెద్దిపాలెం తదితర గ్రామాల నుండి భక్తులు భారీ సంఖ్యలో వచ్చి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ సుమారు 15 వేల మంది కార్తీక వనభోజనాల్లో పాల్గొన్నారని,గ్రామ ప్రజల సహాయ సహకారాలతో 28వ వార్షికోత్సవం సందర్భంగా మహా గొప్ప దాన కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాకినాడ మెడికవర్ హాస్పిటల్ వారు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినందుకు కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# గోదా దేవి అమ్మవారి విగ్రహ నిర్మాణానికి 150000 రూపాయలు విరాళం దాత రావూరి రాంబాబుని సన్మానించిన ఆంధ్రా భద్రాచద్రి కమిటీ సభ్యులు

ప్రజా భూమి ప్రత్తిపాడు



కాకినాడ జిల్లా ప్రత్తిపాడులో జాతీయ రహదారిని ఆనుకొని నరేంద్ర గిరి కొండపై నూతనంగా నిర్మితమవుతున్న ఆంధ్రా భద్రాద్రి ఆలయ నిర్మాణంలో భాగంగా గోదా దేవి అమ్మవారి విగ్రహ నిర్మాణానికి మరియు ప్రతిష్టకి అయ్యే మొత్తం ఖర్చు 1,50,000 రూపాయలను ప్రత్తిపాడు గ్రామానికి చెందిన రావూరి సత్యనారాయణ కుమారుడు రాంబాబు దంపతులు,పెద్ద అల్లుడు తిరుమల శేషగిరిరావు దంపతులు ఇస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకి తెలియచేసారు.ఈ సందర్భంగా వారిని ప్రముఖ పురోహితులు,ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులైన తేజోమూర్తుల సుబ్రహ్మణ్య శర్మ కమిటీ సభ్యుల సమక్షంలో వేద మంత్రోచ్చరణతో శాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు చాట్ల పుష్పారెడ్డి,రెడ్నం రాజా,పత్రి రమణ,మదినే నూకరాజు,నేతి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమాలిలో వనసమారధన

**భక్తి శ్రద్ధలతో మామిడి తోటలో వనబోజనాలు**

**కార్తీక సోమవారం సందర్భంగా మండల వ్యాప్తంగా అన్న సమారాధనలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహణ..**

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం







ఏలేశ్వరం మండలం తిరుమాలి గ్రామంలో కోలా సురబ్బాయి వారి మామిడి తోటలో కుటుంబ సభ్యుల ప్రోత్సా హముతో కార్తీక వన సమారాధన ఘనంగా సోమవారం నిర్వహించారు.ఉదయం 10 గంటల నుండి అన్న ప్రసాదాన్ని వితరణ చేపట్టగా, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదానిని స్వీకరించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అన్న సంతర్పణ లో తమ ఒంతు సేవలందించారు.అయ్యప్ప భక్తులకు, స్వామి భక్తులకు ప్రత్యేక కౌంటర్లలో భక్తి శ్రద్ధలతోఅన్న ప్రసాదాని అందిం చారు.ఈ కార్యక్రమంలోజనసేన నియోజకవర ఇన్చార్జ్ వరుపుల తమ్మయబాబు, పెంటకోట మోహన్, కోలా రాజు,కోలా కాపు, కోలా వీరబాబు,సురేష్ కోలా బ్రదర్స్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అజ్ఞాన చీకటిని తొలగించే విజ్ఞాన జ్యోతులు గ్రంథా లయాలు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయం సంస్థ ఆదేశములతో గ్రంథ పాలకుడు కవికొండల.సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏలేశ్వరం శాఖా గ్రంథాలయం నందు 57వ,జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా సోమవారం విద్యార్థిని,విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమము లో భాష్యం స్కూల్ విద్యార్థులు 20 సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల విద్యార్థులు 37మంది అగ్జీలియం స్కూల్ విద్యార్థులు 38 మంది విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లాపరిషత్ గర్ల్స్ పాఠశాల బాలికలు 20మంది పాల్గొన్నారు. ఎ . పి.ఆర్.ఎస్. వెల్ఫేర్ గురుల పాఠశాల శ్యామల విజయ ఉపాధ్యాయులు అగ్జీలియం ఉపాధ్యాయులు ఎ.సుధీర్ ( పి ఈ టి ) భాష్యం ఉపాధ్యాయులు స్వామి పిఈ టి) పాల్గొన్నారు. విద్యార్థులు మరియు గీతం స్కూల్ విద్యార్థులు 110 మంది లతో పాటు పాఠకులు పాల్గొన్నారు.



# చంద్రగిరి లో ఈటీవీ, ఈనాడు సంస్థల ఆధ్వర్యంలో కార్తీక దీపోత్సవ కార్యక్రమం...!

**-కార్తీకదీపోత్సవంలో పాల్గొన్న పులివర్తి నాని దంపతులు ...**

ప్రజా భూమి,చంద్రగిరి:

చంద్రగిరి పట్టణంలో ఈటీవీ ఆంధ్ర ప్రదేశ్, టీవీ ఛానల్ వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సౌజన్యంతో, సంస్థ ఆధ్వర్యంలో కార్తిక దీపోత్సవం వందలాది భక్తుల నడుమ ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా కార్తీక మాసంలో ఈటీవీ, ఈనాడు సంస్థల వారు వివిధ ప్రాంతాలలో కార్తీక దీపోత్సవాన్ని నిర్వహించేవారు. ఈ సంవత్సరం ఈటీవీ ఈనాడు సంస్థల ఆధ్వర్యంలో కార్తీకమాసంలో జరిగే కార్తీక దీపోత్సవాన్ని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చంద్రగిరి నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యా లతో ఆనందంగా జీవితాన్ని కొనసాగించాలని చంద్రగిరిలో కార్తీక దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ



కార్యక్రమాన్నిచంద్రగిరి పట్టణంలోని పోలీస్ క్వార్టర్స్ స్థలంలో కార్తీక దీపోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్తీక మాసంలో ఎంతో పవిత్రంగా నిర్వహించే కార్తీక దీపోత్సవ కార్యక్రమానికి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సుధా రెడ్డి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.వీరితోపాటు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుపతి జిల్లా కలెక్టర్ యస్. వెంకటేశ్వర్, టిటిడి ధర్మకర్తల మండలి అధ్యక్షుడు బి.ఆర్ నాయుడు , ధర్మకర్తల మండల సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి, నరసింహ యాదవ్, శాప్ చైర్మన్ రవి నాయుడు, మరి కొంతమంది ప్రముఖుల తదితరులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులకు ఈటీవీ, ఈనాడు సంస్థల బృందం ఘనస్వాగతం పలికారు. పులివర్తి నాని కార్యక్రమానికి విచ్చేసిన మహిళలకు, భక్తులకు పేరుపేరునా నమస్కరిస్తూ ముందుకు సాగారు. ముఖ్య అతిథులు పులివర్తి నాని దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వేద పండితులు వందలాది భక్తులతో కార్తీక దీపోత్సవాన్ని ప్రారంభించారు. పులివర్తి నాని దంపతుల పిలుపుతో వేలాదిగా తరలివచ్చిన మహిళలకు కృతజ్ఞతలు తెలియజేశారు. . కార్యక్రమం అనంతరం ఈటీవీ ప్రతినిధులు పులివర్తి నాని దంపతులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అతిథులకు సంస్థ తరపున జ్ఞాపికను బహూకరించారు.వీరితో పాటు మరి కొంతమంది ప్రముఖుల ఆధ్వర్యంలో కార్తీక దీపోత్సవం ఘనంగా నిర్వహించారు.

# సిపిఎం కార్యదర్శిగా ధర్ముల ఏకగ్రీవం

## సిపిఎం మండల కమిటీ ఎన్నిక

ప్రజాభూమి, వేలేరుపాడు



సిపిఎం వేలేరుపాడు మండల కార్యదర్శిగా ధర్ముల రమేష్ రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం సిపిఎం నూతన మండల కమిటీని 10 మందితో ఎన్నుకున్నారు. కొత్తూరులో జరిగిన 9 వ మండల మహాసభలో మండల కార్యదర్శి గా ధర్ముల రమేష్ ను ఏకగ్రీవంగా రెండొవ సారి ఎన్నిక చేసింది. ఈ సందర్భంగా పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిస్కారం కోసం, ఆదివాసీల సాగులో ఉన్న పోడు భూముల హక్కుల కోసం, స్థానిక సమస్యలు పరిష్కారం కోసం, 18 సంవత్సరాలు నిండిన యువతకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి సాధన కోసం, ఏజెన్సీ స్పెషల్ డి ఎస్ సి కోసం పని చేయాలనీ, భవిష్యత్తు కర్తవ్యాలను తీర్మానం చేయడం జరిగింది. మండల కమిటీ సభ్యులుగా మడివి దుర్గారావు, కారం వెంకట్రావు, కొత్త వెంకటేశ్వర్లు, గుమ్మల వెంకట నర్సయ్య, మడకం ఏసుబాబు, మాడి ప్రసాద్ రెడ్డి, కుంజా దుర్గ, సోడే రూత, శ్రీను ఎన్నికయ్యారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన శాసనసభ్యులు బాలరాజు



ప్రజా భూమి, జీలుగుమిల్లి

ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి శ్రీ గడ్డమనుగు రవి కుమార్ ప్రధమ కుమారుని వివాహ వేడుకలు సందర్భంగా పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు . ఏడు మండలాలలోని జనసేన నాయకులు పార్టీ కార్యకర్తలు అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారుఈ కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గం కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మేధో సంపత్తి హక్కులపై ఆన్ లైన్ లో అవగాహన సదస్సు




ప్రజాభూమి,వి.ఆర్.పురం

చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతిక శాస్త్ర విభాగం, వాణిజ్య శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నాగపూర్ లోని రాజీవ్ గాంధీ జాతీయ మేధో సంపత్తి నిర్వహణ సంస్థ సహకారంతో "మేధో సంపత్తి హక్కులు, పేటెంట్లు మరియు డిజైన్ ఫైలింగ్" అనే అంశంపై ఆన్ లైన్ లో అవగాహన సదస్సును సోమవారం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. రత్న మాణిక్యం తెలియజేశారు. నాగపూర్ నుంచి రిసోర్స్ పర్సన్ గా పేటెంట్స్ మరియు డిజైన్ అసిస్టెంట్ కంట్రోలర్ డా. భరత్ ఎన్ సూర్యవంశీ, మేధో సంపత్తి హక్కులు(ఐ పి ఆర్)%డ% పేటెంట్లు మరియు డిజైన్ ఫైలింగ్ పై ఆన్లైన్ లో అధ్యాపకులకు, విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి మేధో సంపత్తి హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, స్టార్టప్, ఎంట్రీప్రేన్యూర్ షిప్ అభివృద్ధికి నవ కల్పనలకు పేటెంట్స్, రచనలకు కాఫీ రైట్స్ అవసరమన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన భౌతిక శాస్త్ర అధ్యాపకులు ముల్లి శేఖర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అనేక కళాశాలల నుండి సుమారు 200 మందికి పైగా అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు ఆన్ లైన్ వెబినార్లో పాల్గొన్నారని తెలియజేశారు. అనంతరం అధ్యాపకుల విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి జి. హారతి వందన సమర్పణ చేశారు.

## అక్రమమధ్యం విక్రయాలు జరుపుతున్న ఇరువురి పై కేసులు నమోదు

ప్రజాభూమి, వి.ఆర్.పురం



మండలంలో అక్రమమధ్యం విక్రయాలు జరుపుతున్న ఇరువురు పై స్థానిక కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎం సంతోష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. స్తానిక ఏస్ ఐ ఎం సంతోష్ కుమార్ కొద్ది రోజులు నుండి తమ సిబ్బందితో బెల్టు షాపులపై మెరుపు దాడులు నిర్వహిస్తున్నారు. మండలంలోని తోటపల్లి గ్రామంలో సోడి తమ్మయ్య ఒకరు అక్రమంగా బెల్టు షాపు నిర్వహిస్తున్నరన్న సమాచారం తో అక్కడ సోదాలు నిర్వహించారు. ఈ దాడుల్లో 8 మధ్యం సీసాలను గుర్తించి స్వాదీనం చేసుకూన్నారు. అదేవిధంగా మండలంలోని రాయిగూడెంలో ఒక మహిళ బొడ్డు జయమ్మ ఇంట్లో తనిఖీలు చేపట్టగా 15 మధ్యం సీసాలు స్వాదీనం చేసుకొని, ఈ రెండు సంఘటనల పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ యం సంతోష్ కుమార్ తెలిపారు. ఎక్కడైనా బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని గ్రామాల్లో అక్రమ మద్యం షాపులు నిర్వహించినా ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదనిఎస్ ఐ యం సంతోష్ కుమార్ హెచ్చరించారు.

## మాదకద్రవ్యాలు వాడకం తో కలిగే అనర్థాల పై విద్యార్థులకు అవగాహన

ప్రజాభూమి, వి.ఆర్.పురం



సరదా కోసం డ్రగ్స్ అలవాటు చేసుకొని, వాటికి బానిసలై ఎంతో మంది తమ విలువైన జీవితాలను కోల్పోతున్నారని, కావున ప్రతీ ఒక్కరూ డ్రగ్స్ కు దూరంగా ఉండి వారి జీవితాలకు చక్కని బాటలు వేసుకోవాలని, తదితర అంశాలపై ఎస్ఐ సంతోష్ కుమార్ సోమవారం మండల పరిధిలోని సున్నంవారి గూడెం ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ ప్రజలు మత్తు పదార్థాలకు అలవాటు పడ్డారంటే ఆ సమాజం తిరోగమనంలో పయనిస్తోందని, అలాంటి చోట సామాజిక, మానసిక, శారీరక అనారోగ్యాలు తలెత్తుతాయని, అందుకే దేశభవిష్యత్తును కుంగదీసే మాదకద్రవ్యాలను ప్రతి ఒక్కరూ వ్యతిరేకిస్తూ పకడ్బందీగా అరికట్టాలని ఆయన పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా నిత్యం ఏదో ఒక చోట పెద్దయెత్తున మత్తుపదార్థాలు పట్టుబడటం పరిపాటిగా మారిందని, ఇది చాలా ఆందోళన కలిగించే విషయం, ఒకప్పుడు పట్టణాలు నగరాలకే పరిమితమైన మత్తుపదార్థాల జాడ్యం ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలకూ పాకుతుందని, అందుకే విద్యార్థులు ఈ మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

# అధికారులు డబ్బుల కోసం ప్రజలను పీడిస్తే సహించేది లేదు

**ఇష్టం వచ్చినట్లు పనిచేసే అధికారులపై శాఖ పరమైన చర్యలు తప్పవు**

**- ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హెచ్చరిక.**

ప్రజాభూమి ప్రతినిధి,టి.నరసాపురం.



పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో అధికారులు ఎవరైనా డబ్బుల కోసం ప్రజలను పీడిస్తే ఉపేక్షించేది లేదని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హెచ్చరించారు. టి.నరసాపురంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సోమవారం ఎంపీ మహేష్ కుమార్ ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యకర్తలు, నాయకుల ఆత్మీయ సమావేశంలో ఎంపీ మహేష్ కుమార్ ప్రసంగించారు. అధికారులు ఇష్టం వచ్చినట్లు పనిచేస్తే శాఖపరమైన చర్యలు తప్పవని ఎంపీ మహేష్ కుమార్ హెచ్చరించారు. కార్యకర్తలు ఎవరైనా నాయకులు, ఆధికారులకు ఒక్క రూపాయి ఇవ్వకుండా పని చేయించుకోవాలని ఎంపీ సూచించారు. ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే తన దృష్టికి తీసుకురావాలని ఎంపీ సూచించారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తున్నట్లు ఎంపీ తెలిపారు. త్వరలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిని కలిసి నిర్వాసితుల సమస్యలు వివరిస్తానని ఎంపీ పేర్కొన్నారు. సంబంధించిన సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా ఒక కమిటీ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నట్లు ఎంపీ వెల్లడించారు. పోలవరం నియోజకవర్గం పరిధిలోని రహదారులను అభివృద్ధి చేయడానికి తనకు కొంత సమయం ఇవ్వాలని, వచ్చే ఏడాది నాటికి రహదారులన్ని నూతన శోభ సంతరిం చుకుంటాయని ఎంపీ తెలిపారు. జీలుగుమిల్లి ప్రాంతంలో ఆయుధ కర్మాగారం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే స్థానికులకు 3 వేల ఉద్యోగాలు, ఇతర ప్రాంతాల వారికి మరో రెండు వేల మందికి ఉద్యోగాలు వచ్చే వీలుందని ఎంపీ తెలిపారు. పోలవరం నియోజకవర్గం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతేనే ఈ ప్రాంతంలోని ప్రజలు, యువత జీవన విధానం మారుతుందని ఎంపీ స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టును కొందరు అడ్డుకోవాలని చూస్తున్నారని, రూ .2 వేల కోట్ల అంచనా వ్యయంతో చేపట్టే ఈ ప్రాజెక్టు వెళ్లిపోతే పోలవరం నియోజవర్గంలో అభివృద్ధి కుంటుపడుతుందని ఎంపీ తెలిపారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా తాను చిత్తశుద్ధితో పనిచేస్తున్నానని, కేంద్ర ప్రభుత్వం నుంచి సాధ్యమైనంత ఎక్కువ నిధులు రాబట్టేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు ఎంపీ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని ఎంపీ సూచించారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు మండల అధ్యక్షులు రామకృష్ణ గౌడ్, నల్లూరి చలపతి, జయ వరపు శ్రీరామమూర్తి, శీలం వెంకటేశ్వరరావు ఆచంట సూర్యనారాయణ ,పారేపల్లి రామారావు, పిన్నమనేని మధు జూన బోయిన సోంబాబు బొంతు సత్యనారాయణ సర్పంచులు ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు మారిన పాలనలో మార్పులు రావటం లేదు: పోలవరం నిర్వహిస్తున్న విషయంలో దొందు దొందే

ప్రజాభూమి, వేలేరుపాడు




రాష్ట్రానికి జీవనాడి అయినా పోలవరం ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వాలు మారిన పరిస్థితుల్లో ఏ విధమైన మార్పు లేకపోవడం విడ్డూరంగా ఉందని సిపిఐ నాయకులు ఆరోపించారు.సోమవారం మండలంలోని ఉదయ నగర్ గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ జనరల్ బాడీ సమావేశం మండల కార్యదర్శి బాడిశ రాము అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ, పోలవరం నిర్వాసితులకు ప్రభుత్వం సరైన న్యాయం చేయటం లేదని అన్నారు. అనేక సంవత్సరాలుగా సాగుతున్న పోలవరం నిర్వాసితుల అర్హుల జాబితా ఇప్పటికీ స్పష్టత రాకపోవడం ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. ముంపు ప్రాంతాలను సక్రమంగా సర్వేలు నిర్వహించలేదని మండలం మొత్తానికి ముంపు ప్రభావం ఉంటుందని మొత్తానికి ప్యాకేజీ ఇవ్వాలని పేర్కొన్నారు. నిర్వాసిత సమస్యల పరిష్కారానికి చేయవలసిన పోరాటాలు ప్రణాళిక జరుగుతుందన్నారు. డిసెంబర్ 10న తూర్పుగోదావరి జిల్లాలోని ఎటపాకలో విలీన మండలాల నిర్వాసితుల మహాసదస్సు నిర్వహిస్తామన్నారు. అధిక సంఖ్యలో నిర్వాసితులు పాల్గొని ఆ సభను జయప్రదం చేయాలన్నారు. ప్రతి నిర్వాసితునికి న్యాయం జరిగే వరకూ భారత కమ్యూనిస్టు పార్టీ వెన్నంటే ఉంటుందన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని డిసెంబర్ 26న వందో సంవత్సరానికి అడుగుపెడుతుందని, ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో ప్రతి కార్యకర్త ఇంటి ముందు జెండా ఎగరవేయాలి అన్నారు. వందేళ్ల చరిత్ర కలిగిన సిపిఐ అనేక ఉద్యమాలు పోరాటాలతో వేల కుటుంబాల పేదలకు న్యాయం చేసిందన్నారు. పోడు భూములకు పట్టాలి ఇవ్వకుండా ప్రభుత్వం నాన్చుడు ధోరణి అవలంబిస్తుందని వెంటనే పట్టాలు ఇవ్వాలన్నారు. అనేక సంవత్సరాలుగా కేంద్రంలో పరిపాలిస్తున్న బిజెపి వలన ప్రజల ఓ రిగిందేమీ లేదన్నారు. కార్పొరేట్ కంపెనీలకు కొమ్ముకాస్తూ ,వారికి ప్రజా సంపదను ధారా దత్తం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని రంగాలలో కార్పొరేట్ కంపెనీలకు అవకాశాలు కల్పిస్తూ ప్రభుత్వ సంస్థలు నిర్వీర్యం చేస్తున్నారని వాపోయారు. ప్రతి కుటుంబానికి ఇంటి స్థలంతో పాటు ఇల్లు నిర్మించి ఇవ్వాలని అన్నారు. నాయకులు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను వెంటనే అమలు చేయాలన్నారు.పోరాటాలు చేయనిదే గ్రామాల్లోని సమస్యలు పరిష్కారం అయ్యే పరిస్థితి లేదని ప్రతి కార్యకర్త పోరాటానికి సిద్ధం కావాలని సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి మునీర్, జిల్లా కార్యవర్గ సభ్యులు సన్నేపల్లి సాయిబాబు, ఏపీజిఎస్ జిల్లా కార్యదర్శి కారం, దారయ్య, రామవరం సర్పంచ్ పిట్టా ప్రసాద్, జిల్లా కౌన్సిల్ సభ్యులు పిట్టా వీరయ్య, కురిమెళ్ళ వెంకటేశ్వర్లు, మడివి కామయ్య, మహిళా నాయకులు కారం కుమారి, బుట్టాయిగూడెం నాయకులు సోడెం దుర్గ, బెతి కిషోర్,తామా నాగమణి, అశ్వరావుపేట మండల నాయకులు సార్ల రవి,వడ్లపూడి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# గుంటుపల్లి బౌద్ధారామాలకు పోటెత్తిన భక్తులు

## పిల్లల కోసం పానా సరాలు పడిన మహిళలు





ప్రజా భూమి, కామవరపుకోట

ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం లోని గుంటుపల్లి గ్రామంలోని ప్రపంచ ప్రసిద్ధిగాంచిన బౌద్ధాలయ గృహాలు ఇక్కడ ఉన్నాయి. పూర్వం ఈ ప్రదేశాన్ని పాండవుల గుట్ట అని ఇక్కడ పాండవులు నివసించేవారని చరిత్ర చెపుతుంది. ఈ గుంటుపల్లి గృహాలు సందర్శించడానికి కార్తీక మాసం ప్రతి సోమవారం అనేకమంది పర్యాటకులు వచ్చి దర్శిస్తుంటారు. ఇక్కడ కార్తీకమాసం మూడవ సోమవారం నాడు గుంటుపల్లి గ్రామస్తులు తిరణాలను నిర్వహిస్తుంటారు. ఈ కొండపైనున్న ధర్మ లింగేశ్వర స్వామిని దర్శించుటకు అనేక వేల మంది భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. ఈ ధర్మ లింగేశ్వర స్వామిని సంతానం లేని వారు ప్రాణాచారం చేసి స్వామివారిని పూజలు చేసినట్లయితే అటువంటి వారికి సంతానం కలుగుతుందని ఇక్కడ భక్తుల ప్రగాఢ నమ్మకం. ఈ బౌద్ధాల య గృహాలను ప్రభుత్వం గుర్తించి దీనిని ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దారు. ఈ గృహాలను తిలకించటానికి దేశ విదేశాల నుండి అనేకమంది పర్యాటకులు వస్తుంటారు. జిల్లా నలుమూలలా నుండి భక్తులు వస్తూ ఉంటారు. వివిధ వాహనాలతో రాకపోకలు సాగిస్తూ ఉంటారు. ఈ బౌద్ధారామాలకు మహానాగ పర్వతం అని కూడా పేరు ఉంది. ప్రతి సోమవారం కార్తీక మాసంలో వందలాది భక్తులు షాపుల నుండి వివిధ వస్తువులు కొనుగోలు చేస్తూ ఉంటారు. తినుబండారాలు సైతం అందుబాటులో ఉంటాయి కార్తీక సోమవారం లోని తిరునాళ్లకు ఎక్కడెక్కడ ఉందో భక్తులు వస్తూ ఉంటారు.

# శ్రీ సిద్ధి వినాయక స్వామి మండప పునఃనిర్మాణ సహిత విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణం శ్రీ సిద్ధి వినాయక స్వామి మండప పునఃనిర్మాణ సహిత విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పిఠాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. గాంధీబొమ్మ సెంటర్లో గల శ్రీ సిద్ధి వినాయక స్వామి ఆలయము నందు భక్తుల సహాయ సహకారములతో మండప పునఃనిర్మాణము మరియు నూతన విగ్రహాలు ఆవిష్కరణ చేస్తున్న సందర్భంగా లక్ష్మీగణపతి, శ్రీ రుద్ర, నవగ్రహ, దత్తాత్రేయ మరియు సకల దేవతా హెూమములు, అభిషేకములు నిర్వహించారు.ఈ మహత్తరమైన కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు ప్రజలు పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్ధివినాయక ఆలయ ఉత్సవకమిటి సభ్యులు ఆహ్వానం మేరకు వచ్చానని ఈ ఆలయనికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి ఆలయ అభివృద్ధికి తోర్పడాలని అన్నారు. కార్యక్రమంలో ఉభయగోదావరి జిల్లాలో రీజినల్ కోఆర్డినేటర్ చల్లా లక్ష్మి, చెల్లుబోయిన సతీష్ జొగ వెంకటరమణ,సిద్ధివినాయక ఆలయ ఉత్సవకమిటి సభ్యులు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరు టిడిపి పార్టీ సభ్యత్వం తీసుకోవాలి



ప్రజాభూమి, జీలుగుమిల్లి

జీలుగుమిల్లి గ్రామంలో జరిగినటువంటి తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ ట్రైగర్ చైర్మన్ బొరగం శ్రీనివాసరావు , ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం పలువురు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుంకవల్లి సాయి కృష్ణ. ఏలూరు పార్లమెంట్ తెలుగు రైతు ఉపాధ్యక్షులు ఉండవల్లి సోమ సుందరం నియోజవర్గ సీనియర్ నాయకులు పారేపల్లి రామారావు రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వరరావు ఈ యొక్క కార్యక్రమంలో అలాగే మండల సీనియర్ నాయకులు మరియు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## లూయిస్ డాగురే జయంతి వేడుకలు

ప్రజాభూమి,టి.నరసాపురం.

కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురె జయంతి వేడుకలు టి. నరసాపురంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా స్థానిక పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగస్వామి పాల్గొని డాగురే విగ్రహానికి పూలమాల వేసి, కెమెరా సృష్టించిన మహానుభావున్ని గుర్తుంచుకొని జయంతి వేడుకలు చేస్తున్న టి. నరసాపురం మండల ఫోటో %డ%వీడియో గ్రాఫర్స్ ని అభినందించారు.మన మధుర స్మృతులను ఫోటోగ్రాఫర్స్ వాళ్ళ యొక్క నైపుణ్యాలతో, కొత్త టెక్నాలజీ లతో బంధించి తరాతరాలు మనలను చూసుకొని ఆనందపరచ్చేలా చేసేవారే ఫోటోగ్రాఫర్స్ అని తెలిపారు, అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వృద్ధులకు, రోగులకు లకు పండ్లు డాక్టర్ హనుమంతరావు ,వైస్ ప్రెసిడెంట్ మహారాజు, సెక్రటరీ చందు, యూనియన్ సభ్యులు కలసి పంపిణీ చేశారు ఇలా సేవచేయ్యడం మంచి ఆలోచన అని, ఇటువంటి ఎన్నో సేవా కార్యక్రమాలు ఇంకా ఎన్నో చెయ్యాలని వైద్యాధికారి హనుమంతరావు కొనియాడారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ మహారాజు, సెక్రటరీ చందు, లాల్ మహ్మద్, యాసీన్, రవి వర్మ, సునీల్, నాగేంద్ర, పాల్గొన్నారు.



## ప్రతి పేదవాడి ఆకలి తీర్చేందుకే అన్నా క్యాంటీన్ లు: కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

ప్రజా భూమి జగ్గంపేట



అన్న నందమూరి తారక రామారావు గారి స్ఫూర్తితో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి పేదవాడు కడుపునిండా అన్నం తినాలని ఈ అన్న క్యాంటీన్ లు ఏర్పాటు చేయడం జరిగిందని కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ అన్నారు. రెండు సంవత్సరాలుగా జగ్గంపేట ఎన్టీఆర్ విగ్రహం వద్ద దాతల సహకారంతో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆదేశాలతో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ ఈ సోమవారం జగ్గంపేట గ్రామానికి చెందిన కీర్తిశేషులు స్వర్గీయ ఎలుబండి సత్యనారాయణ శ్రీమతి రామలక్ష్మి దంపతుల కుమారుడు జగ్గంపేట సత్య శ్రీ కేబుల్ నెట్వర్క్ అధినేత ఎలుబండి గంగరాజు (బుజ్జి) ఆర్థిక సహాయంతో నిర్వహించిన అన్న క్యాంటీన్ ను ప్రారంభించి పేదలకు అన్నదానం చేసిన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవాడి ఆకలి తీర్చేందుకు టిడిపి ప్రభుత్వం అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసిందని జగ్గంపేటలో అన్నా క్యాంటీన్ ఏర్పడే వరకు దాతల సహకారంతో ప్రతి సోమవారం అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మారిశెట్టి భద్రం, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, జిల్లా కార్యాలయ కార్యదర్శి బుర్రి సత్తిబాబు, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి నీలం శ్రీను, నియోజవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు బద్ది సురేష్, టిడిపి యువనేత రాయి సాయి, టౌన్ సెక్రెటరీ కోడూరి రమేష్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి తుమ్మల కిషోర్, మారిశెట్టి రాధా, కొత్త నాగ పండు, ప్రేమ స్వరూప్ బుజ్జి, వాన శెట్టి శ్రీను, కేసు బోయిన చిన్ని తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం పట్ల గౌరవం కలిగివుండాలి అక్కు ప్రిన్సిపాల్ కమల కుమారి

ప్రజాభూమి, కాకినాడ రూరల్




ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎంఎస్ఎన్ క్యాంపస్ లో డిపార్ట్మెంట్ ఆఫ్ పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ అవగాహన తరగతులను ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎం. కమల కుమారి ప్రారంభించారు. జాతీయ రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని కోర్స్ కోఆర్డినేటర్ డాక్టర్ కె. జోసెఫ్ స్టీఫెన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎం. కమల కుమారి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు భారత రాజ్యాంగం పట్ల ప్రతి ఒక్కరు గౌరవాన్ని,అవగాహన కలిగి, భారత పౌరులుగా రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులను సమర్ధవంతంగా వినియోగించుకుంటూ దేశ ఔన్నత్యానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థులకు అవగాహన తరగతులు ఏర్పాటుచేసిన విభాగాన్ని అభినందించారు. మేనేజ్మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ వై. మనోజ్ దేవ భారత రాజ్యాంగం గుర్చి మొదటి రోజు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విభాగ సహాయ ఆచార్యులు డాక్టర్ కె. హరిబాబు, డాక్టర్ ఎం. గోపి, సహాయ ఆచార్యులు వి.శ్రీనివాసరావు, మణికంతేశ్వర రెడ్డి అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాలనిర్వహిస్తున్న గ్రంథాలయ సిబ్బంది

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేటలో నిర్వహిస్తున్న 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని అక్షర విద్యాలయ చిన్నారులు చిత్రలేఖన పోటీల్లో పాల్గొన్నారు. అదేవిధంగా ఈరోజు అనగా సోమవారం నాడు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని అక్షర సంస్థల చైర్మన్ పాఠం శెట్టి సతీష్ గారు, కరస్పాండెంట్ ఆళ్ళ రవి కిషోర్ గారు, ఆళ్ళ శ్రీనివాస్ గారు పేర్కొన్నారు. ఈ వారోత్సవాల్లో విద్యార్థులు పాల్గొనడం ద్వారా గ్రంథాలయం అంటే ఏమిటి మరియు గ్రంథాలయ ఆవశ్యకత గురించి తెలుసుకున్నారని అక్షర విద్యాలయ ప్రిన్సిపల్ అనురాధ దేవి గారు తెలియజేశారు. విద్యార్థులకు ఈ అవకాశాన్ని కల్పించిన గ్రంథాలయ అధికారి కె. ఉదయభాస్కర్ గారికి ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అక్షర విద్యాలయ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జగ్గంపేట లో అయ్యప్ప పడిపూజ

ప్రజా భూమి జగ్గంపేట



మెరక వీధి రామాలయం లో జగ్గంపేట అయ్యప్ప మాలధారణ భక్తుల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి వారి అంబలం పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నారు. మామి ళ్ళపల్లి రామకృష్ణ గురు స్వామి నేతృత్వంలో జరుగుతున్న ఈ కార్యక్రమం ఉదయం 6 గంటలకు గణపతి పూజా కార్యక్రమంతో ప్రారంభమై కలసపూజ స్వామి వారి పల్లకి సేవ108 కళాశాలతో స్వామి వారి ఊరేగింపు, అభిషేకం జరుగుతున్నాయి. మధ్యాహ్నం మూడు గంటల నుండి తిరు ఆభరణం, పేడతుళ్ళు, అభిషేకం అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. సాయంత్రం 6 గంటల నుండి అంబలం పడిపూజ మరియు పుష్పాభిషేకం, అఖండ హారతి వంటి పూజా కార్యక్రమాల తర్వాత స్వాములకు భిక్ష, వడి ఏర్పాటు చేశారు. వచ్చే భక్తులందరికీ కూడా తీర్థప్రసాదాలు ఇవ్వడం జరుగుతుంది. పల్లకి సేవా కార్యక్రమంలో కాకినాడ జిల్లా భారతీయ ధర్మ పరిషత్ అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి, కార్యదర్శి సత్య భారతి దంపతులు రావులమ్మ అమ్మవారి దేవస్థానం ధర్మకర్త జీను రాంబాబు తదితరులు పల్లకి సేవలో పాల్గొని పల్లకి మూసుకుంటూ గ్రామం లో తిరిగారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో వన భోజనానికి హాజరైన తుమ్మలపల్లి రమేష్

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట టౌన్ లో గుర్రపాలెం రోడ్డు లో తూర్పు కాపు సంఘం ఆధ్వర్యంలో జరిగిన తూర్పుకాపు కార్తీకమాస వనబోజనాల కార్యక్రమం లో పాల్గొన్న జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. ఈ సందర్భంగా తూర్పు కాపు సంఘము తుమ్మలపల్లి రమేష్ గారిని శాలువా తో పూల మాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బద్దికొండ వెంకటరమణ, రాజనాల శ్రీను,ఎల్లపు దొరబాబు, ఇతర జనసేన నాయకులు పాల్గొన్నారు

## హిందూ స్మశాన వాటిక ను ఆక్రమణల నుండి కాపాడండి

### పట్టించుకోని పంచాయితీ అధికారులు: మేకల కృష్ణ.

ప్రజాభూమి శంఖవరం :



శంఖవరం గ్రామపంచాయతీ లో ఆక్రమణలు పెరిగిపోయాయని, ప్రభుత్వ స్థలాలను, స్మశాన వాటికలను కొందరు కబ్జా చేస్తున్న కట్టడి చేసే నాధుడు లేరని సామాజిక కార్యకర్త, శంఖవరం గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు మేకల కృష్ణ ఆరోపించారు. సోమవారం మేకల కృష్ణ హిందూ స్మశాన వాటికను ఆక్రమణల నుండి కాపాడండి అని తహసీల్దార్ పోతురాజు కు, ఎండిఓ శర్మకు వినతిపత్రం అందజేశారు. అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ శంఖవరం గ్రామం నందు సర్వే నెంబర్ 139/1 నందు య. 2-43 సెంట్ల భూమి స్మశాన వాటిక కు కలదు అని, గత కొన్ని రోజులుగా స్మశాన వాటిక స్థలం కొంతమంది వ్యక్తుల ప్రోత్సాహంతో ఆక్రమణదారులు ఆక్రమించుకుని నిర్మాణాలు చేపడుతున్నారని దీనిపై పంచాయతీ అధికారులకు పిర్యాదు చేసినా పట్టించుకోలేదని మేకల కృష్ణ తెలిపారు. దీనితో మండల స్థాయి అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగిందని, ఇప్పటికైనా అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా హిందూ స్మశాన వాటికను ఆక్రమణల నుండి కాపాడాలని మేకల కృష్ణ కోరారు.

## రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్తకొండబాబు నుఘనంగా సన్మానించిన సగర సంగం నాయకులు

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక సుభాష్ వీధిలోని ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షులు, రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు)ను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించడంతో అనేకమంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. సోమవారం గండేపల్లి మండలం తెలుగుదేశం పార్టీ బిసి సెల్ అధ్యక్షులు జిల్లా సగర సంఘం నాయకులు తంగేళ్ల అప్పారావు, సగర సంఘం నాయకులు టిడిపి సీనియర్ నాయకులు నక్కా కృష్ణ, సగర సంగం నాయకులు నక్క వెంకటేష్, జలతారపు కృష్ణ తదితరులు కొండబాబును శాలువాతో సత్కరించి పూలమాలలు బొకేలతో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా ప్రియతమ నాయకులు జ్యోతుల నెహ్రూ గారి ఆశీస్సులతో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన కొత్త కొండబాబు ని ఘనంగా సత్కరించుకున్నామని ఆయన ఏ పదవి చేసిన ఆ పదవికి వన్నె తెచ్చే విధంగా పనిచేస్తారని ఆయన అన్నవరం దేవస్థానం బోర్డు సభ్యులుగా సేవలందించి భక్తులకు అనేక సౌకర్యాలు కల్పించడం కీలకపాత్ర పోషించారని అదేవిధంగా సామాజిక సేవా కార్యక్రమంలో పాల్గొంటూ పాల్స్ పోలియో, వాకర్స్, లైన్స్ క్లబ్బు వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటారని అటువంటి కొండబాబుని గుర్తించి ప్రభుత్వం డైరెక్టర్ గా నియమించినందుకు కార్యకర్తలంతా సంతోషిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిటీ కేబుల్ పిల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గంగపుత్రుల సమస్యలపై గళమెత్తిన యనమల దివ్య

### మత్స్య కారులకు సంక్షేమ పథకాలు అమలకు వినతు

ప్రజా భూమి తుని



అవకాశాలను అందిపుచ్చుకుని సరైన సమయంలో ప్రభుత్వ విప్ యనమల దివ్య వ్యూహాత్మకంగా ప్రజాసమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తున్నారు. ఈఅసెంబ్లీ సమావేశాల్లో రెండో సారి మాట్లాడే చాన్సక్కించుకున్న యనమల దివ్య మత్స్యకారుల సమస్యలపై అసెంబ్లీలో తన వాణి వినిపించారు. తుని నియోజకవర్గ ప్రజల పక్షాన నిలిచి..అధ్యక్షా.. ఇవిగో మా నియోజకవర్గ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్న తీరు ప్రశంసలందుకుంటున్నాయి. తొండంగి మండలంలో పదివేల మంది గంగపుత్రులు ఉంటే ఇందులో 7వేల మంది మత్స్యసంపద ద్వారా జీవనం పొందుతున్నారని అసెంబ్లీలో మాట్లాడిన ప్రభుత్వ విప్ యనమల దివ్య..జాలర్ల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం ఉదారంగా సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. చేపల వేట నిషేధ సమయంలో నెలకి ఒక్కొక్క కుటుంబానికి 20వేలుఆర్థిక సాయం అందించాలని కోరిన యనమల దివ్య కొత్త బోట్ల కొనుగోలుకు సబ్సిడీ అందించాల్సిన అవసరాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. చేపల స్టోరేజ్ కోసం ఐస్ బాక్సుకొనుగోలుకు పూర్తి సబ్సిడీ ఇవ్వాలని కోరిన ఆమె ప్రతి మత్స్యకారుడికి సొంతింటి కలను సాకారం చేయాలని కోరారు. షిఫ్ లాండింగ్ సదుపాయం కల్పించాలని ఆమె కోరారు అలాగే 50ఏళ్ళు దాటిన ప్రతి జాలరకు పెన్షన్ సదుపాయం కల్పించాలని కోరారు..అదే విధంగా సముద్ర వేటకు వెళ్ళే గంగపుత్రులు భద్రతను గుర్తు చేసిన యనమల దివ్య ఇందుకోసం జీపిఎస్ ట్రకర్స్, ట్రాన్స్ ఫౌండర్స్ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు

## విద్యార్థులకు వ్యాస రచన,చిత్రలేఖన పోటీలు

ప్రజాభూమి, గొల్లప్రోలు



గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా గొల్లప్రోలు లోని మలిరెడ్డి సరస్వతి మెమోరియల్ శాఖా గ్రంథాలయంలో సోమవారం 6 నుండి 10వ తరగతి విద్యార్థులకువ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. పట్టణ పరిధిలోని ఆయా పాఠశాలలకు చెందిన సుమారు 50 మంది విద్యార్థినీ విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. వ్యాసరచన పోటీలకు విశ్రాంత ఉపాధ్యాయులు పర్ల రాముడు, చల్లా ఉమా రాజ మంగతాయారు వ్యవహరించగా, చిత్రలేఖనం పోటీలకు విశ్రాంత డ్రాయింగ్ ఉపాధ్యాయులు కర్రి కొండలరావు, మాజీ సైనికులు చేదులూరి సత్యనారాయణ పరిశీలకులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం వి ఆర్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ సభ్యులు కుర్ర నారాయణరావు, స్వచ్ఛ గొల్లప్రోలు కన్వీనర్ కొశిరెడ్డి రాజా, సభ్యులు మలిరెడ్డి నారాయణరావు, మలిరెడ్డి సత్యనారాయణ,కొమ్ము సత్యనారాయణ, పెదిరెడ్ల వెంకట్రాజు,కొశిరెడ్డి త్రిమూర్తులు,మైనం రాజశేఖర్, పలువురు గ్రంధాలయ పాఠకులు పాల్గొన్నారు.

## బెండపూడి హైస్కూల్ లో పంచ్ పతాకా చాలెంజ్ ఎగ్జామ్ విద్యార్థులకు కలెక్టర్ భవిష్యత్ ప్రణాళికలు

ప్రజా భూమి తుని



విద్యార్థులకు (సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్) విద్యను అందించడంలో ప్రధాన ముందడుగుగా, కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి పంచ్ పతాకా చాలెంజ్ ఎగ్జామ్ అన్నారు. సోమవారం బెండపూడి జడ్పీహెచ్ఎస్ స్కూల్లో స్టార్ఫెచ్ ఇన్నోవేషన్స్ సంస్థ నిర్వహిస్తున్న "పంచ్ పతాకా ఛాలెంజ్ ఎగ్జామ్"ను విద్యార్థులకు ప్రాక్టికల్ గా చూపించారు. ఈ చారిత్రాత్మక ప్రయోగం ద్వారా విద్యార్థులు రియల్ టైమ్లో STEM పరీక్షను పొందడం మొదటిసారిగా సుసాధ్యం అవుతుందని ఆయన అన్నారు . ఈ ప్రత్యేక వెబ్సైట్ ద్వారావిద్యార్థులకు వివిధ శిక్షణా కార్యక్రమాలు, ప్రాక్టీస్ ఎగ్జామ్లు, మరియు పరీక్షల విశ్లేషణలు అందుబాటులో ఉన్నాయి. విద్యార్థులు తమ నైపుణ్యాలనుమెరుగుపర్చుకోవడానికి ఇది ఒక ఉత్తమ వనరుగానిలుస్తుంది. ఈ విధానం ద్వారా విద్యార్థులు తమ విద్యా ప్రయాణంలో ముందడుగులు వేయగలుగుతుందన్నారు. ఇది విద్యార్థులకు సులభ తరంగా అర్థమవుతున్నట్లయితే జిల్లాలోని అన్ని పాఠశాలలు ప్రవేశపెట్టాలని జిల్లా కలెక్టర్ డీఈఓ కు చూపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి పిల్లి రమేష్ , జిల్లా సైన్స్ అధికారి మైలపల్లి శ్రీనివాస్ వినీల్, స్టార్ఫెచ్ ఇన్నోవేషన్స్ వ్యవస్థాపకులు శ్రమఅవనిగడ్డ రఘు వంశీ, సహ వ్యవస్థాపకురాలు ,కాకరపల్లి దివ్య , డిప్యూటీ డీఈవో , పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు , విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భవిత పాఠశాలకు వాటర్ పూరిఫై అందజేత



ప్రజా భూమి జగ్గంపేట

మండల కేంద్రమైన జగ్గంపేట లో ఉన్న భవిత ప్రత్యేక అవసరాల పిల్లల వనరుల కేంద్రం లో సోమవారం వాటర్ పురిఫై అందజేశారు. జగ్గంపేట కి చెందిన పురాణపండ సత్యనారాయణ మూర్తి హరి కుసుమాంబ చారిటబుల్ ట్రస్టు వార్షికోత్సవం సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు పురాణపండ శేష సాయి శర్మ చేతులమీదుగా వాటర్ పురిఫై నీ అందజేయడం జరిగింది. ఈ సందర్భం గా పాఠశాల మాస్టర్ అప్పన పెద్దకాపు మాట్లాడుతూ ట్రస్ట్ సభ్యులు మా వద్దకు వచ్చి ఏమైనా అవసరం ఉందా అని అడగ్గా తాము వాటర్ శుభ్రత లేకపోవడం తో వాటర్ పూరిఫై ను అందజేయడం జరిగిందని ఇంకా ఎవరైనా దాతలు ముందుకు వచ్చి సాయం చేయాలని కోరారు.

## గొల్లప్రోలు నుండి రాచపల్లి ( ఆంధ్రా అరుణాచలం) పాదయాత్ర



ప్రజాభూమి, గొల్లప్రోలు

శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం, గోవింద నామ నగర సంకీర్తన బృందం ఆధ్వర్యంలో గొల్లప్రోలు నుండి ప్రతిపాడు మండలం రాచపల్లి ( ఆంద్రా అరుణాచలం ) వరకు భక్తులు పాదయాత్ర నిర్వహించారు. గొల్లప్రోలు లోని శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం నుండి పాదయాత్ర ప్రారంభించి గోవింద నామ సంకీర్తనతో రాచపల్లిలోని అరుణాచలేశ్వరుని ఆలయం వరకు కొనసాగించారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ పాదయాత్రలో సుమారు 300 మందికి పైగా భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు దర్శిపూడి సురేష్, వాసవి క్లబ్ కపుల్స్ అధ్యక్షుడు కేదారిశెట్టి చలపతి, శ్రీ సీతారామ స్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ దర్శిపూడి వీర రాఘవులు, కడారి రాంబాబు, పేకేటి రామ్మూర్తి పలువురు భక్తులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి సహకారం అందిస్తానన్న ముదునూరి



ప్రజాభూమి శంఖవరం :

ప్రత్తిపాడులో నూతనంగా నిర్మిస్తున్న ఆంధ్రాభద్రాద్రి ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ నేత ముదునూరి మురళీ కృష్ణంరాజు తెలిపారు. సోమవారంనూతన ఆలయ కమిటీ సభ్యులు ముదునూరినివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలుసుకుని నిర్మాణం జరుగుతున్న ఆలయ ప్రదేశానికి రమ్మని సాదరంగా ఆహ్వానించారు. తొలతగా ఆలయ కమిటీ మురళీకృష్ణం రాజుకు శాలువా కప్పి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మురళీ కృష్ణంరాజు మాట్లాడుతూ దైవ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం పూర్వజన్మ సుకృతం అని తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ ఆలయ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## శివనామస్మరణతో మార్మోగిన అల్లిపూడి

### శివాలయంలో కార్తీక వన సమారాధన

ప్రజా భూమి కోటనందూరు

కోటనందూరు మండలం అల్లిపూడి కార్తీక శోభ ఉట్టిపడింది. పవిత్ర కార్తీక మాసోత్సవాల సందర్భంగా శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో విశేష పూజలు అభిషేకాలు శాస్త్రోక్తంగా జరుగుతున్నాయి. శివాలయం వద్ద కార్తీక మాసం మూడో సోమవారం సందర్భంగా తెల్లవారుజాము నుంచి శివుడి గుడిలో రుద్రాభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి భారీగా తరలి వచ్చిన భక్తులతో శివాలయం పోటెత్తింది. పూజల అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాని భక్తులు భారీగా వచ్చి ప్రసాదాలు స్వీకరించారు



## హసన్ బాదలో భారీ అన్నదాన సమారాధన!




ప్రజాభూమి, రామచంద్రపురం

హసన్ బాద గ్రామంలో కార్తీక సోమవారాన్ని పురస్కరించుకుని శ్రీమాణి క్యాంబ సమేత భీమేశ్వర స్వామి వారి ఆలయంలో చింతపల్లి సతీష్- దేవి దంపతుల ఆధ్వర్యంలో వారి సౌజన్యంతో భారీ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు.ఉండి వీరభద్ర శర్మ బ్రహ్మత్వంలో ఉదయం నుండి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహచారు. అదేవిధంగా అన్నాభిశేకం చాలా విశేషంగా నిర్వహించారు.భక్తులందరూ భక్తి శ్రద్ధలతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఆలయంలో శివలింగాన్ని ప్రతిష్టించిన చింతపల్లి సతీష్-దేవీ దంపతులను సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆద్వర్యంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ చింతపల్లి వీరభద్రరావుని ఘనంగా సత్కరించారు. ఈ సంధర్బంగా సర్పంచ్ మాట్లాడుతూ చింతపల్లి సతీష్ అయ్యప్ప మాల పద్దెనిమిది సార్లు వేసుకొని అయ్యప్ప స్వామివారిపై తన భక్తిని చాటుకొన్నారని కొనియాడారు.అంతేకాకుండా ప్రతీ సంవత్సరం శ్రీమాణిక్యాంబ సమేత భీమేశ్వర స్వామి వారి ఆలయంలో జరిగే అనేకనేక పూజా కార్యక్రమాలలో ఎంతగానో సహకరిస్తూ,కార్తీక మాసంలో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని వారిని కొనియాడారు. అనంతరం ఇటీవల హార్ట్ స్టైంట్స్ వేయించుకొని స్వల్ప అనారోగ్యానికి గురైన చింతపల్లి వీరభద్రరావు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆలయ అభివృద్ధి కమిటీ,వారి పేరున శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితులు వేద ఆశీర్వచనం చేసారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,భక్తులు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భీమేశ్వర స్వామికి అభిషేకాల విషయంలో వదంతులు నమ్మవద్దు!

### ఆలయ కార్యనిర్వహణాధికారి వెంకట దుర్గా భవాని.




ప్రజాభూమి రామచంద్రపురం.

దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న శ్రీమాణిక్యంబ సమేత శ్రీభీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో అభిషేకాలు జరగట్లేదని కొంతమంది ఆకతాయిలు సోషల్ మీడియాలో దుష్ప్రచారాలు చేస్తున్నారని అటువంటి వదంతులు సుదూర ప్రాంత భక్తులు నమ్మవద్దని ఆలయ కార్యనిర్వాహణాధికారిని అల్లు వెంకట దుర్గా భవాని స్పష్టం చేశారు.ఈమేరకు ఆదివారం మీడియాకు ఈవిషయానచని తెలియజేసారు. కేంద్రపురావస్తు శాఖ ద్రవ్యాలుతో అభిషేకం నిషేధించారని కేవలం స్వచ్ఛమైన నీటితో అభిషేకాలు చేసుకొనుటకు అనుమతిఇచ్చారని దీంతో ఆవిధముగా ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు అభిషేకాలు జరుగుతున్నాయన్నారు . అయితే కార్తీక సోమవారాల్లో తెల్లవారుజామున నాలుగు గంటల నుండి మధ్యాహ్నం నాలుగు గంటల వరకు అభిషేకాలు జరుగుతున్నాయని అయితే భక్తులు తెచ్చుకున్న ద్రవ్యాలు పోసుకుని చేసుకునేందుకు వీలుగా ఉత్తర గోపురం వద్ద గల వాయులింగం వద్ద అన్ని ఏర్పాట్లు చేసామని ఈసంధర్బంగా ఇవో తెలిపారు కొంతమంది ఆకతాయిలు అభిషేకాలు జరగట్లేదని సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారని వారిపై ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేసిమని భక్తులు ఈవిషయాన్ని గమనించాలని పత్రిక ముఖంగా తెలియజేసారు.

## నేడు గొల్లపాలెంలో వీర్రాజు చౌదరి ఇంటివద్ద రుద్రాభిషేకం!

### వేలాదిమందితో కార్తీక వనసమారాధన.



ప్రజాభూమి, రామచంద్రపురం.

తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత,నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు,డాక్టర్ చంద్రు వీర్రాజు చౌదరి ఇంటి వద్ద మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం కార్యక్రమం నిర్వహించనున్నట్లుగా పేర్కొన్నారు . ఈమేరకు వీర్రాజు చౌదరి సోమవారం స్థానిక విలేఖర్లకు తెలిపారు.కాజులూరు మండలం గొల్లపాలెం గ్రామంలో ఆయన స్వగృహంవద్ద ఏర్పాటు చేసిన కార్తీక మాస వన సమారాధన దైవ కార్యక్రమానికి అందురూ ఆహ్వానితులే అని అన్నారు. చంద్రు వీర్రాజు చౌదరి, భాగ్యలక్ష్మి దంపతులచే నిర్వహించనున్న ఈకార్యక్రమం తొలుత ఉదయం 7 గంటలకు తొలుత గణపతి పూజ పుణ్యాహవాచనం పంచగవ్యంతో ప్రారంభించనున్న కార్యంక్రమం తదుపరి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం ,సహస్ర బిల్వార్చన ,కుంకుమపూజ , తదితర కార్యక్రమాలు జరుగునని తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 11 గంటల నుండి బారీ అన్నసమారాధన కార్యక్రమం జరుగునని ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ప్రజలు కుటుంబ సమేతంగా బంధుమిత్ర సపరివార సమేతంగా అందరూ హాజరై అన్న ప్రసాదాన్ని స్వీకరించి పార్వతీ పరమేశ్వరుల అనుగ్రహాన్ని పొందాలనో చౌదరి దంపతులు కోరారు.

## పోలిశెట్టి చంద్రశేఖర్ చే వైభవంగా లక్ష బిల్వార్చన



ప్రజాభూమి, రామచంద్రపురం.

పవిత్ర కార్తీక మాసం మూడవ సోమవారం పురస్కరించుకుని రామచంద్రపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ కుటుంబీకులు ప్రతి సంవత్సరం నిర్వహించే లక్ష బిల్వార్చన, ఏకాదశ వార రుద్రాభిషేకం స్థానిక శ్రీఅగస్తేశ్వర స్వామి ఆలయమునందు ఘనంగా నిర్వహించారు.తమ కుటుంబం మాత్రమే కాకుండా నియోజకవర్గ ప్రజలంతా సుఖ శాంతులతో వర్ధిల్లాలనే సత్సంకల్పంతో చంద్రశేఖర్ తండ్రి కాలం నుంచీ తమ ముగ్గురు సోదరులు ప్రతి ఏటా పవిత్ర కార్తీక మాసంలో ఈ లక్ష బిల్వార్చన,లక్ష కుంకుమార్చనలను సపరివార సమేతంగా నిర్వహిస్తూ ఉంటామని పోలిశెట్టి చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా అర్చక స్వాములు వివరణ ఇస్తూ ఈరోజు ఉదయం 9:30 నిమిషాల నుంచి ప్రారంభించిన ప్రత్యేక పూజలు గణపతి పూజ,నవగ్రహారాధన,రుత్విక వరుణ,మహన్యాస పూర్వక ఏకాదశ వార రుద్రాభిషేకం,లక్ష బిల్వార్చన,జ్యోతిర్లింగా ర్చన సూర్య నమస్కారాలు,మహా లింగార్చన,వేద పారాయణం కార్యక్రమాలన్నీ ప్రసిద్ధ వేద పండితులు చీమల కొండ సత్తిబాబు బ్రహ్మత్వంలో జరిగాయన్నారు.ఈ కార్యక్రమంలో పోలిశెట్టి శ్రీనివాసరావు, పోలిశెట్టి సూర్యప్రకాశ్ రావు,సాయి,గొల్లపల్లి కృష్ణ,పోలిశెట్టి పెదబాబు,పోలిశెట్టి సూరిబాబు,నంబుల నాగు,సత్యవాడ శ్రీహరి పంతులు,కూనప రెడ్డి శివకృష్ణ, పసుపులేటి బుజ్జి,ఇంటి గణపతి, నిమ్మకాయల చక్రి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి సభ్యత్వాలు నమోదులో కాజులూరు ప్రజల సహకారం మరువలేనిది!

### బిజెపి మండల అధ్యక్షులు సలాది వీరబాబు.
### 70 భూత్లకు 65 భూత్ ల్లో కమిటీలు పూర్తి.
### కాజులూరు ప్రజల సహకారం మరువలేనిది.
### అన్ని బూత్లలో కమిటీలు పూర్తి చేయాలి.

ప్రజాభూమి , రామచంద్రపురం



బిజెపి సభ్యత్వాలు నమోదులో కాజులూరు మండల ప్రజల సహకారం మరువలేనిదని కాజులూరు మండలం బిజెపి అధ్యక్షులు సలాది వీరబాబు పేర్కొన్నారు.అలాగే కాజులూరు మండలంలో అన్ని పోలింగ్ బూత్లలోనూ పూర్తి స్థాయిలో కమిటీలు వేయాలని, భారతీయ జనతా పార్టీ సంస్తా గత ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కొట్టువాడ హరిబాబు అన్నారు .డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు యాళ్ళ దొరబాబు పిలుపు మేరకు రామచంద్రపురం నియోజకవర్గం కాజులూరు మండలం కాజులూరు గ్రామంలో, మండల కార్యదర్శి బండారు సత్యనారాయణ స్వగృహం వద్ద, బూత్ కమిటీలు, శక్తి కేంద్రాలు నియామక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మండల అధ్యక్షులు సలాది వీరబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి, సంస్థాగత ఎన్నికల రిటర్నింగ్ అధికారి కొట్టువాడ హరిబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు, ఈసంధర్బంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ కాజులూరు మండలంలో 70 పోలింగ్ బూత్ గాను 65 పోలింగ్ బూత్లలో పూర్తి కమిటీలు వేయడం జరిగిందని మండలంలో సభ్యత్వాలు చేయడంలో కాజులూరు మండల ప్రజల సహకారం మరువలేనిదని , దేశ ప్రధాని మోడీ పేరు చెప్పుగానే ప్రతి ఒక్కరు స్పందించి అత్యధికంగా సభ్యత్వాలు నమోదు సహకరించినందుకు మండల ప్రజలకు ఈసంధర్బంగా వీరబాబు ధన్యవాదాలు తెలియజేశారు .ముఖ్యఅతిథి కొట్టువాడ హరిబాబు మాట్లాడుతూ 65 పోలింగ్ బూత్లను పోలింగ్ బూత్ కి 11 మంది చెప్పిన కమిటీలు వేయడం ప్రతి మూడు పోలింగ్ బూత్లకి ఒక శక్తి కేంద్రం ఏర్పాటు చేయడానికి జక్కా శ్రీనివాస్ రావుని శక్తి కేంద్ర సంస్థాగత నిర్మాణ సహయోగి నియమించడం జరిగిందన్నారు. అలాగే వన్ ప్లస్ 11 ప్రాతిపదికన బూత్ కమిటీలను వేయాలని అన్ని పోలింగ్ బూత్ లోను ఈ కార్యక్రమాన్ని నిర్వహించి వీలైనంత తొందరగా పూర్తి చేయాలని తెలియజేసారు .ఈ కార్యక్రమంలో జిల్లా స్వచ్ఛభారత్ కన్వీనర్ సలాది సతీష్ నాయుడు ,మండల కార్యదర్శి బండారు సత్యనారాయణ , పినిపే సతీష్ చంద్ర, తలాటం వెంకటరమణ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న మద్యం షాపును తొలగించాలి

ప్రజాభూమి, వి.ఆర్.పురం



మండల కేంద్రంలో రేఖపల్లి గ్రామంలో ప్రభుత్వ వైద్యశాలకు దగ్గరలో, అదేవిధంగా నిరంతరం రద్దీగా ఉండే ప్రధాన రహదారి పక్కనే నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్నటువంటి మద్యం షాపును తక్షణమే అధికారులు తొలగించాలని సోమవారం ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పులి సంతోష్ కుమార్ పత్రికా ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానికంగా ఉన్నటువంటి మహిళలు ఇక్కడ మద్యం షాపు వద్దు మహాప్రభో అని ఒకపక్క మొత్తుకుంటున్నా, రహదారి పక్కనే ఉండడం వలన గతంలో ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయని, అయినప్పటికీ అక్కడే మద్యం షాపు నిర్వహిస్తూ ప్రస్తుతం ప్రయాణికులకు కూడా ఇబ్బంది కలిగేలా ఉన్నప్పటికీ, అధికారులు చోద్యం చూడడం సరైనది కాదని ఆయన అన్నారు. కావున తక్షణమే నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్న మద్యం షాపును తొలగించాలని, లేదంటే స్థానిక ఆదివాసీలు మహిళలు పెద్ద ఎత్తున షాప్ ముందు ఉద్యమం చేస్తారని, ఉద్యమంలో జరిగే పరిణామాలు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎలక్టోరల్ రోల్స్ యొక్క ముసాయిదా ప్రచురణ నవంబర్ 23

### తూర్పు-పశ్చిమ గోదావరి ఎంఎల్ సి పట్టభద్రుల ఎన్నిక ఓటర్ల నమోదు ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధుల తో సమీక్షించిన...... కలెక్టర్ పి. ప్రశాంతి.



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

తూర్పు-పశ్చిమ గోదావరి ఎంఎల్ సి పట్టభద్రుల ఓటర్లగా నవంబర్ 17వ తేదీ నాటికి 63,282 మంది గ్రాడ్యుయేట్స్ ఓటర్లుగా తమ దరఖాస్తు నమోదు చేసుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి పేర్కొన్నారు.సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో కలెక్టర్ పి. ప్రశాంతి రాజకీయ పార్టీల ప్రతినిధులతో పట్టభద్రుల ఓటర్ల నమోదు ప్రక్రియపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ మండలాల వారీగా తూర్పు-పశ్చిమ గోదావరి ఎంఎల్ సి పట్టభద్రుల ఓటర్ల గా తూర్పు గోదావరి జిల్లాకు చెందిన దరఖాస్తులు నవంబర్ 17 వ తేది నాటికి 63,282 దరఖాస్తు వచ్చాయని, ఇందులో ఆన్ లైన్ ద్వారా 12,883, ఆఫ్ లైన్ ద్వారా 31,015 దరఖాస్తులు గ్రాడ్యుయేట్ ఓటర్లు నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితా నవంబర్ 23 న ప్రకటించనున్నట్లు ఆమె తెలిపారు. గత గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సి ఎన్నికలకు సంబంధించి 61 పోలింగ్ స్టేషన్స్ ఉండగా ప్రస్తుతం 82 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసామన్నారు. గతంలో కంటే అదనంగా 21 పోలింగ్ కేంద్రాలు పెరుగు తాయన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గం షెడ్యూల్:

ఫారమ్-18 లేదా 19లో దరఖాస్తును స్వీకరించడానికి చివరి తేదీ నవంబర్ 6 తేది అన్నారు.

నవంబర్ 20వ తేదీన మాన్యుస్క్రిప్ట్ల రూపొందించబడుతుందని, నవంబర్ 23 వ తేది ఎలక్టోరల్ రోల్స్ యొక్క ముసాయిదా ప్రచురణ జరుగుతుందన్నారు.అభ్యంతరాలను దాఖలు చేయడానికి కాల వ్యవధి నవంబర్ 23 నుంచి డిసెంబర్ 9 వ తేది వరకు ఉంటుందన్నారు. క్లెయిమ్లు మరియు అభ్యంతరాలు సప్లిమెంట్లను పరిష్కరించే తేదీని సిద్ధం చేయడం జరుగుతుందని, డిసెంబర్ 25 వతేదిన ఎలక్టోరల్ రోల్స్ ప్రచురణ కాగా, పట్టభద్రుల ఓటర్ల తుది ఓటర్ల జాబితా డిసెంబర్ 30 వ తేదిన విడుదల చేయడం జరుగు తుందన్నారు.గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోలింగ్ అయ్యే ఓటు చెల్లుబాటు అయ్యే విధంగా రాజకీయ పార్టీలు మాన్యుయేల్ ఓటింగు పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటర్ల పోలింగ్ కేంద్రాలకు సంబంధించి మండలానికి కనీసం ఒక పోలింగ్ స్టేషన్ను ప్రతిపాదించడం జరుగుతుందన్నారు. ఓటరు తన ఓటు వేయడానికి ప్రయాణించాల్సిన గరిష్టంగా అనుమతించదగిన దూరం 16 కి.మీ. ఉండాలన్నారు.

పోలింగ్ కేంద్రాలు అన్ని ప్రభుత్వం భవనాల్లోనే ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 2 కంటే ఎక్కువ పోలింగ్ స్టేషన్లు, పట్టణ ప్రాంతాల్లో 4 పోలింగ్ స్టేషన్లు ఒక ప్రదేశంలో అనుమతించడం జరగదని తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాలను గ్రౌండ్ ఫ్లోర్ లోనే ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్తు, మరుగుదొడ్లు, ఫర్నిచర్, పిడబ్ల్యుడి ఓటర్లకు ర్యాంప్లు వంటి కనీస ప్రాథమిక సౌకర్యాల లభ్యతను సమాకూర్చడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి, బి. రామచంద్రరావు, బీఎస్పీ పార్టీ, పట్నాల విజయ్ కుమార్, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్య క్షులు, వై. శ్రీనివాసరావు, సిపిఐ ఎం, జిల్లా సెక్రెటరీ టి అరుణ్ తదితరులు పాల్గొ న్నారు

## హైందవ శంఖారావ సభకు కాజులూరు విశ్వహిందూ పరిషత్ శ్రీకారం!

### సంఘ ప్రచార ప్రముఖ్ వీరబాబు నేతృత్వంలో ప్రచార.

ప్రజాభూమి, రామచంద్రపురం



విజయవాడలో జరిగే హైందవ శంఖారావం భారీ బహిరంగ సభకు కాజులూరు విశ్వహిందూ పరిషత్ సంఘం ఆధ్వర్యంలో ప్రచారానికి శ్రీకారం చుట్టారు.ఈమేరకు సోమవారం ఒక ఎనిమిది గ్రామాలతో కాజులూరు సంఘ మండల ఏర్పాటు చేయగా ఎనిమిది గ్రామాలైన శీల, అంద్రంగి, తణుకువాడ, చేదు వాడ, ఐతపూడి, పెనుమళ్ళ, తనుమళ్ళ, మంజేరు గ్రామాల్లో హైందవ శంఖారావ విశ్వహిందూ పరిషత్తు కాజులూరు మండల ప్రచార ప్రముఖ్ సలాది వీరబాబు నేతృత్వంలో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.మండల కేంద్రమైన కాజులూరు రెవిన్యూ మండలాన్ని ఎనిమిది గ్రామాలు కలిపి, ఒక సంఘ మండలంగా ఏర్పరిచి కార్యాచరణ ప్రారంభించారు.కాగా కుయ్యేరు ,కాజులూరు, గొల్లపాలెం గ్రామాలను సంఘ మండలాలుగా ఏర్పాటు చేసారు.దీంతో వీరబాబు సోమవారం పలువురు విశ్వహిందూ పరిషత్ సభ్యులతో 2025 జనవరి ఐదో తేదీన విజయవాడలో జరగనున్న భారీ హైందవ శంకర పలువురు కలిసి దానికి సంబంధించిన కరపత్రాలను అందజేసి విషయాన్ని వివరాలు ప్రజలకు తెలియజేశారు.

## ద్రాక్షారామం భీమేశ్వర స్వామి సన్నిధిలో కోనసీమ కలెక్టర్ దంపతులు!



ప్రజాభూమి, రామచంద్రపురం.

కార్తీక మాసం మూడవ సోమవారం పురస్కరించుకుని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ దంపతులు ద్రాక్షారామ మాణిక్యాంబా సమేత భీమేశ్వర స్వామిని దర్శించుకున్నారు. సోమవారంజిల్లా కలెక్టర్ రావిరాల మహేష్ కుమార్ కుటుంబ సమేతంగా వచ్చి స్వామివారిని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. దీంతో ఆలయ కార్యనిర్వహణ అధికారిణి అల్లు వెంకట దుర్గా భవాని, సాదర స్వాగతం పలికారు, అనంతరం వారిని ఆలయ అర్చక పండితులు వారికి శ్రీ భీమేశ్వర స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

## మీకోసం లో మూడు అర్జీలు!



ప్రజాభూమి, రామచంద్రపురం.

రామచంద్రపురం రెవెన్యూ డివిజినల్ అధికారి కార్యాలయంలో జరిగిన మీకోసం కార్యక్రమానికి 3 అర్జీలు వచ్చినట్లు రామచంద్రపురం డివిజనల్ అధికారి దేవరకొండ తెలియజేశారు. ఆక్రమణ తొలగించవలసినదిగా ఒకటి, పందులు నిర్మూలన కొరకు మరోకటి, అలాగే రక్షణ కల్పించవలసినదిగా కోరుతూ మొత్తం మూడు ధరఖాస్తులు వచ్చాయని తెలిపారు.

## లంపకలోవ గ్రామంలో పాస్టర్ ప్రభాకర్ రావు దుర్మార్గపు కార్యక్రమాలపై ధ్వజమెత్తిన

### హిందూ ధర్మ రక్ష సమితి రాష్ట్ర అధ్యక్షుడు చేదులూరి గవరయ్య




ప్రజా భూమి ప్రతిపాడు

హిందూ ధర్మ రక్షా సమితి రాష్ట్ర అధ్యక్షులు చేదులూరి గవరయ్య మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రత్తి పాడు మండలం లంపకలోవ గ్రామంలో పాస్టరు ప్రభాకర్ రావు దుర్మార్గపు కార్యక్రమాలు కారణంగా క్రైస్తవులను అడ్డం పెట్టుకొని హిందువులని హింసిస్తున్నాడు అని ఆరోపించారు. హిందూ దేవుళ్ళ విగ్రహాలను ఆయన పగలగొట్టిస్తున్నాడు. అధికారులకు అనేక రకాల కంప్లైంట్లు ఇచ్చినప్పటికీ కేవలం హిందువుల మీద కేసులు పెడుతున్నారు తప్ప, పాస్టరు మరియు పాస్టరు అనుచరులను ఏరకం గానూ శిక్షించ లేకపోతున్నారు. దీనికి కారణం లంపకలోవ మాజీ సొసైటీ అధ్యక్షుడు గొంతిన సురేష్ రాజకీయ లబ్ది కోసం, ధన దాహంతో ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీలోకి మారుతూ పాస్టరు ఇచ్చే డబ్బులకు ఆశపడి తప్పుడు పనులు ను ప్రొత్స హిస్తునాడని ఆయన వ్యాఖ్యానించారు. పాస్టర్ ఇష్టాను సారంగా ప్రవర్తిస్తే మీరు సమర్థిస్తున్నారు. గతం లో వైఎస్సార్సీపీ లో వుండి, ఇప్పుడు టీడీపీ లోకి వచ్చి, గతంలో మాదిరి హిందువులకు వ్యతరేకంగా నడుస్తున్నారు. ఎవిడెన్స్ ఇస్తున్నాం. దీని మీద వెంటనే చర్య తీసుకోని యెడల తర్వాత జరిగే పరిణామాలకు మీరే బాధ్యులు అవుతారని ప్రభుత్వ అధికారులకు ఫిర్యాదు చేశారు.

## స్కిల్ డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్. ఒంగోలు ప్రకాశం జిల్లా వారి ఆధ్వర్యములో జాబ్ మేళాలో సింధూజ మైక్రో ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ ఫ్లిప్కార్ట్ పెట్రో డ్రగ్స్.కంపెనీలు పాల్గోనాయి ఎస్ ఎస్ సి, ఇంటర్, ఐటిఐ ఫిట్టర్, ఎలక్ట్రిషియన్, ఏదైనా డిగ్రీ అర్హత కలిగిన యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు వారికి ఇంటర్వ్యూ లుఎన్ ఎ సి శిక్షణ కేంద్రం, మార్కాపురం నందు ఈ రోజు అనగా 18 వ తేదీన సోమవారం మినీ జాబ్ మేళా ను నిర్వించడం జరిగింది.ఈ మినీ జాబ్ మేళా కు 75 మందిహాజరు కాగా అందులో 34 మంది ఉద్యోగాలకు ఏంపిక అయ్యారని మరియు 2 మంది రెండవ రౌండ్ ఎంపిక అయ్యారు, ఇంటర్వ్యూ లో ఎంపిక కాబడిన అభ్యర్థులకు 12,500/- నుండి 30,000/- వరకు ప్లస్ పనితీరు ఆధారంగా ఆకర్షణీయమైన ప్రోత్సాహకం ఇవ్వటం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రనైపుణ్యాభివృద్ధి సంస్థ పక్రాశం జిల్లా స్కిల్ డెవలప్మెంట్ మార్కాపురం ఇంచార్జి ఫిరోజ్ ఖాన్ గాంధీ తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో ఎంప్లాయిమెంట్ ఆఫీస్ నుండి రామచంద్రారెడ్డి మరియు జూనియర్ అసిస్టెంట్ వినోద్ కుమార్ కంపెనీ ప్రతినిదులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించాలి ఎం.బి.ఎఫ్.ఎ. ప్రెసిడెంట్ జె.దేవానందం

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం రానున్న క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించాలని మార్కాపురం బాప్టిస్ట్ ఫీల్డ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జె. దేవానందం పేర్కొన్నారు. మార్కాపురం పట్టణంలోని కాలేజ్ రోడ్ లో గల తెలుగు బాప్టిస్ట్ నగర్ చర్చిలో ఎం. బి. ఎఫ్. ఎ. గవర్నింగ్ బాడీ సమావేశం సోమవారం దేవానందం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ దేవానందం మాట్లాడుతూ ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించాలని, మార్కాపురం బాప్టిస్ట్ ఫీల్డ్ అసోసియేషన్ లోని 42 సంఘాల పాస్టర్లకు క్రిస్మస్ గిఫ్ట్, పేద వితంతువులకు చీరలు, నిరుపేదలకు రగ్గులు పంచి పెట్టాలని, ఆసుపత్రులలో రోగులకు పండ్లు, పాలు ఇవ్వాలని ఇంకా ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. అనంతరం ఎం. బి.ఎఫ్. ఎ అభివృద్ధి కొరకు సభ్యుల సూచనల మేరకు భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తూ పలు నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో యు.చిన్న కాశయ్య, ఎన్.ఎ.డ్యానియేల్, జడ్డా పీటర్, సంద్రపాటి జాన్ ప్రకాష్, రెవ. పి.ఆంద్రూస్, రెవ. పి. శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ లో సత్తా చాటిన వాసవి విద్యానికేతన్ విద్యార్థులు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం లోని వాసని విద్యానికేతన్ విద్యార్థులు కబడ్డీ పోటీల్లో సత్తా చాటారు. పట్టణం నగరం లోని సుభాష్ చంద్రబోస్ కబడ్డీ క్లబ్ వారు నిర్వహించిన స్కూర్ స్థాయి కబడ్డీ టోర్నమెంట్ లోవాసవివిద్యానికేతన్ విద్యార్థులు రన్నర్లు గా నిలచి ద్వితీయ స్థానం పొంది బహుమతిని గెల్చుకున్నారు. చదువుతో పాటు ఆటలలో కూడా రాణిస్తున్నీందుకు విద్యార్థులను ప్రిన్సిపల్ %ఉ% డైరెక్టర్ కె రంగయ్య మరియు. ఏ ఓ రంజిత్ కుమార్ అభినందించారు. ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు హర్షం వ్యక్తపరచి విద్యార్థులను మెచ్చుకున్నారు. విద్యానికేతన్ విద్యార్థులు రన్నర్లు గానిలచిద్వితీయ.స్థానంపొంది.బహుమతిని గెల్చుకున్నారు. చదువుతో పాటు ఆటలలో కూడా రాణిస్తున్నీందుకు విద్యార్థులను ప్రిన్సిపల్ & డైరెక్టర్ కె. రంగయ్య ఏ వో రంజిత్ కుమార్ అభినందించారు. ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు హర్షం వ్యక్తపరచి విద్యార్థులను మెచ్చు కున్నారు.

## వాసవి విజన్ వారి ఆధ్వర్యంలో కార్తీక వనభోజనలు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం వాసవి విజన్ క్లబ్ వారు వెంకచ్చమ్మ దేవస్థానం కళ్యాణ మండపం నందు కార్తీక వనభోజనాల కార్యక్రమం నిర్వహించారు ఈకార్యక్రమం లోప్రెసిడెంట్: చినమనగొండ శివకుమార్, రీజియన్ చైర్ పర్సన్ పోలేపల్లి వెంకట లక్ష్మీనారాయణ అధ్యక్షతన కార్తీకమాస గోపూజ, ఉసిరి చెట్టుకు పూజ, దేవతా మూర్తులకు పూజలు నిర్వహించి క్లబ్బుల గురించి వక్తలు ఉపన్యసించడము జరిగినది,ఈ కార్యక్రమమునకు వాసవి క్లబ్స్ వైస్ ప్రెసిడెంట్: దేసు వెంకట ప్రసాద్, జిల్లా క్యాబినెట్ సెక్రటరి : సోమి శెట్టి తిరుమల నాదం, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్: వేముల పిచ్చిరావు, జోన్ చైర్ పర్సన్: నారాయణం వెంకటేశ్వర్లు, సెక్రటరి:కటకం రంగారావు, ట్రెజరర్ సతీమణి, లింగం కుసుమ, క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు: వెలుగూరి వెంకటేశ్వర్లు, మాజీ అధ్యక్షులు: గుర్రం రామారావు, వాసవి సీనియర్ నాయకులు: గోల్ల వాసుదేవరావు వాసవి సీనియర్ నాయకురాలు: నారాయణం లావణ్య,బైసాని నాగేశ్వరరావు, కొంతమంది వాసవియన్లు, ప్రముఖులు,పాల్గొన్నారు. కార్యక్రమములో క్లబ్బుకు సహకరించిన డోనర్స్ ను సన్మానించి వనభోజన కార్యక్రమము నిర్వహించడం జరిగినది.

## పేద విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేసిన మాదిగ ఉద్యోగుల సంఘం

ప్రజాభూమి.మార్కాపురం



మార్కాపురం పట్టణానికి చెందిన తంగిరాల సౌమ్య తండ్రి చిట్టిబాబు అనే పేద విద్యార్థిని చదువులో రాణిస్తూ. పద్మావతియూనివర్సిటీలో లా కోర్సులో ఫ్రీ సీటు సాధించి చదువుకొనుటకు ఆర్థిక ఇబ్బంది లుఎదుర్కొం టున్నట్లు, ఇతరుల ద్వారా మాదిగ ఉద్యోగుల సంఘానికి తెలియడంతో వెంటనే స్పందించిన మాదిగ ఉద్యోగుల సంఘం, నాయకులు విద్యార్థినికి 10,000/-పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాదిగల ఉద్యోగ సంఘం (ఎం ఈ ఎఫ్) జిల్లా వైస్ ప్రెసిడెంట్ బీ. జీవరత్నం మరియు మార్కాపురం అధ్యక్షుడు ఏలియా, సెక్రటరీ సంజీవ్, కోశాధికారి ప్రసాద్, ఉద్యోగ సంఘం నాయకులు సిఎస్ కుమార్, ఫిలిప్, బర్నబాస్, చార్లెస్, మహాజన సోషలిస్టు రాష్ట్ర నాయకులు పందిటి కాశీ రావు మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి - కనీస వేతనం 26,000 ఇవ్వాలి

- ఉన్నతాధికారులు వేధింపుల ఆపాలి
- డాక్టర్ గేయానంద్ మాజీ ఎమ్మెల్సీ

ప్రజాభూమి, అనంతపురము



ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని గత ప్రభుత్వ హయాంలో ఒప్పంద జీవోలు వెంటనే విడుదల చేయాలని కోరుతూ స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ముఖ్యఅతిథి మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్ర కుమార్ హాజరై మాట్లాడారు గర్భవతులు, బాలింతలు, చిన్న పిల్లల ఆరోగ్యం కోసం నిరంతరం శ్రమిస్తున్న ఆశ వర్కర్లకు కనీస వేతనాలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ , ప్రభుత్వ సెలవులు, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఆశా వర్కర్ల చేయాల్సిన పనులు కాకుండా అదనపు పనులు చేయిస్తున్నారని, విలేజ్ హెల్త్ సెంటర్ల దగ్గర ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉండాలని ఒత్తిడి చేస్తున్నారని , సచివాలయ ఏ ఎన్ యమ్ లు ప్రతిరోజు సచివాలయాలకు రావాలని ఒత్తిడి చేసినట్లు ఆశ వర్కులు ఆవేదన చెందారు. ఎమ్మెల్యే హెచ్చీలు మేము అందుబాటులోఉన్న , లేకున్నా రావాలని గుర్తుపెట్టుకున్నట్లు తెలియజేశారు.చాలా చోట్ల ఎమ్మెల్యే హెచ్ పీ లు, ఏఎన్ఎంలు ఆశా వర్కర్లకు సంబందం లేని పనులు చేయాలని ఒత్తిడి చేస్తున్నారన్నారు. ఎన్సీడీసీడీ సర్వే ప్రతి నెల చేయాలని అధికారులు చెప్తున్నారని, సంబంధంలేని ఆశలతోనే చేయిస్తున్నారని, కుటుంబంలో ప్రతి ఒక్కరి డీటెయిల్స్ ఓటిపితో చేయాల్సి ఉంటుందని, ఏఎన్ఎం చేయాల్సిన పని ఆశ వర్కర్లను చేయమంటే ఎలా సాధ్యమవుతుందని అన్నారు. "వ్యాక్సిన్ క్యారీ చేస్తే ఆశలకు అమౌంట్ ఇస్తామని సర్కులర్ ఇచ్చారు. అందుకు సంబంధించిన అమౌంట్ లోకి వస్తోంది. వారు ఎక్కడ ఇచ్చే పరిస్థితి లేదు. ఆశ వర్కర్లు ఎవరి పరిధిలో పనిచేయాలి? ఏ సర్వేలు చేయాల అనేది నిర్దిష్టమైన ఉత్తర్వులు ఇవ్వాలని" డిమాండ్ చేశారు. రాయదుర్గం,తాడిపత్రి పట్టణాల్లో ఒక్కో ఆశ వర్కర్ కు రూ.3వేలు నుండి రూ.6వేల వరకు జనాభా ఉందని, గుత్తి టౌన్ 5వ సచివాలయం యమ్.రేవతి ఆశ వర్కర్ కు 6,986 జనాభా ఉందని, ఎక్కువ జనాభా ఉండటం వల్ల పని ఒత్తిడి ఎక్కువఅయ్యి ఆశా వర్కర్లు అనారోగ్యం పాలవుతున్నారని, పని భారం తగ్గించాలని కోరారు. గుత్తి టౌన్ బిఎన్ఎం బీబీ జాన్ కు 2023 మార్చి, ఏప్రిల్ నెలల వేతనాలు రాలేదని, కనేకల్ మండలం యర్రగుంట పిహెచ్సి డి ఎస్ ఆశ వర్కర్ కు 2023 మార్చి వేతనం రాలేదని, వీరితోపాటు, కురుగుంట పి హెచ్ సి పరిధిలో కూడా కొంత మందికి వేతనాలు పెండింగ్ ఉన్నాయని వారన్నారు. ఆవుల దట్ల పి హెచ్ సి లో ఆశ లతో నైట్ డ్యూటీలు చేయిస్తున్నారన్నారు. అలాంటి సమస్యలతో పాటు డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

లి ఆశ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం అమలు చేయాలి.

– ఆశ వర్కర్లతో సంబంధం లేని పనులు చేయించరాదు. ఏ సర్వేలు చేయాలో నిర్దిష్టమైన ఆదేశాలు ఇవ్వాలి.

లి రిటైర్మెంట్ బెనిఫిట్స్ జీవో, ప్రభుత్వ సెలవుల జీవో వెంటనే విడుదల చేయాలి

– రికార్డ్స్ ప్రభుత్వమే ఇవ్వాలి – గ్రూప్ ఇన్సూరెన్స్, రిటైర్మెంట్ వయసు 60 నుండి 62 సంవత్సరాలకు పెంచుతూ జీవోలు ఇవ్వాలి. – ఏఎన్ఎం, ఎమ్మెల్యే హెచ్ పీ ల వేధింపులు ఆపాలి.– ఏఎన్ఎం, హెల్త్ సెక్రటరీల రిక్రూట్మెంట్లో అర్హులైన ఆశాలకు వెయిటేజ్ ఇవ్వాలి.– ఖాళీగా ఉన్న ఆశా పోస్టులను భర్తీ చేయాలి. – 1000 నుండి 1500 జనాభాకు ఒక ఆశా వర్కర్ ను నియమించాలి.– ఎన్ సి డి సి డి సర్వే ఆశలతో చేయించరాదు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యస్. నాగేంద్ర కుమార్, కోశాధికారి గోపాల్, కార్యదర్శి రామాంజనేయులు, కౌలు రైతు సంఘం కార్యదర్శి బాల రంగయ్య, ఆశ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు మాలతి, ఎం నాగమణి, నాయకులు అక్కమ్మ, భాగ్యమ్మ హుస్సేన్ బి నాగమణి అంబిక, చంద్రకళ పాల్గొన్నారు

## రాయలసీమ అస్తిత్వాన్ని కాపాడాలి

- జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి వినతి

ప్రజాభూమి, అనంతపురము



రాయలసీమకు న్యాయబద్ధంగా అందాల్సిన నీళ్లు, నిధులు, నియామకాలు, కరువు ప్రాతిపదికన సౌకర్యాలు కల్పించాలని, తద్వారా రాయలసీమ అస్తిత్వాన్ని కాపాడాలని అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. సోమవారం అనంతపురంలోని కలెక్టర్ కార్యాలయంలో సమితి నాయకులు కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి వినతి పత్రం సమర్పించారు. హక్కులను, అభివృద్ధి, అధికార వికేంద్రీకరణల ద్వారా రాష్ట్రంలో మూడు ప్రాంతాలకు జనాభా ప్రాతిపదికన నీళ్లు, నిధులు, నియామకాలు, జరగాలని, కర్నూలులో ఏర్పాటు చేసిన లోకాయుక్త, హెచ్ఆర్సీ, కడప జిల్లాలో ఉన్న కొప్పర్తి ఎమ్మెస్ ఎం ఇ మెగా ఇండస్ట్రియల్ పార్కుల తరలింపును ఆపుతున్నట్లు అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించాలని, రాయలసీమ పెండింగ్ ప్రాజెక్టులను తత్వరం పూర్తి చేయడానికి బడ్జెట్లో రూ.20వేల కోట్లు వెచ్చించాలని నాయకులు డిమాండ్ చేశారు. వీటితోపాటు "శ్రీ భాగ్ ఒప్పందం మేరకు కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయాలి. ఒక సెషన్ అసెంబ్లీ సమావేశాలు రాయలసీమలో జరుగునట్లు ఏర్పాటు చేయాలి. విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ ను నిలుపుదల చేయాలి. విభజన చట్టంలో భాగంగా వెనుకబడిన రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ అమలు చేయాలి. గుంతకల్లులో రైల్వే జోన్ ఏర్పాటు చేయాలి" అని డిమాండ్ చేస్తూ అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు కలిసి జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సమితి రాష్ట్ర అధ్యక్షులు కేవీ.రమణ, నాయకులు గంటల నారాయణరెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, వైయస్సార్సీపి నాయకులు సలీం మాలిక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దాదాగాంధీ, గాజుల వాసు, కృష్ణ, సిపిఎం జిల్లా నాయకులు రంగయ్య, సామాజిక కార్యకర్త నాగలింగం, తదితరులు పాల్గొన్నారు.

## శాఖా గ్రంథాలయం,57వజాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



ప్రజా భూమి మార్కాపురం

మార్కాపురం కార్యక్రమము నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమమునకు సాధన కళాశాల లెక్చరర్ డాక్టర్ ఎం.శేషుకుమార్ దిట్టకవి శ్రీనివాసాచార్యులు న్యాయ నిర్ణీతలుగా వ్యవహరించడం జరిగినది ఈ పోటీలో సీనియర్స్ విభాగంలో విజేతలుగా ప్రథమ బహుమతి వై వి టి చంద్రిక , రెండవ బహుమతి ఎం హర్షని సాయి మూడవ బహుమతి ఎం ఎంబ్యూలా మరియు జూనియర్స్ విభాగంలో మొదటి బహుమతి బి చైత్ర నందిని,రెండో బహుమతి జి.పద్మ మూడవ బహుమతి కె.దీక్షిత గెలుపొందడం జరిగినది.ఈ కార్యక్రమమునకు ఉపాధ్యాయులు సాంబశివ రాజు,శ్రీమతి వీణ , ఆర్.శిరీష 37మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనడం జరిగినది. గ్రంథాలయాలను విద్యార్థిని విద్యార్థులు ఎక్కువగా ఉపయోగించుకొనవలెనని సభ నిర్వాహకులు గాయం వెంకట శివారెడ్డి గ్రంథాలయాధికారి కోరినారు విద్యార్థినీ విద్యార్థులు ప్రతి ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమమునకు హాజరు కావలసినదిగా గ్రంథాలయం నందు సభ్యులుగా చేరవలసినదిగా విద్యార్థిని విద్యార్థులను కోరడం జరిగినది.

## అయ్యప్ప స్వామి ఆలయంలో మాలదారులకు అన్నదానం ప్రారంభం

-దాతల సహకారంతో 11 సంవత్సరాలుగా అన్నదానం

ప్రజాభూమి, రాప్తాడు



మండల కేంద్రంలో స్థానిక జాతీయ రహదారి దగ్గర పెట్రోలు బంక్ వెనుక పక్కన ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయంలో కార్తీకమాసం మండల దీక్ష పూజలు ప్రారంభం సందర్భంగా మండల దీక్ష చేస్తున్న మాలదారులకు ఆలయ కమిటీ సభ్యులు డాబా లింగమయ్య, దండు రామాంజనేయులు ,(సొంటి )దండు శంకరయ్య ల ఆధ్వర్యంలో సోమవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి నిత్య అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు . ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ అన్ని దానాల్లోకల్లా అన్నదానం గొప్పదని అన్నదాన ప్రభువే శరణమయ్యప్ప అని అయ్యప్ప స్వామి కృపతో, స్ఫూర్తితో గత 11 సంవత్సరాలుగా అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రతి సంవత్సరం భక్తులకు అన్నదాన కార్యక్రమం దాతల సహకారంతో నిర్వహిస్తున్నామని, మండల కేంద్రానికి గ్రామాల నుంచి ప్రభుత్వ కార్యాలయాలకు, ఆటోనగర్లో మెకానిక్ పనుల నిమిత్తం ఎంతోమంది మాలదారులు వస్తుంటారని వారందరూ బిక్షకు ఇబ్బంది పడకుండా నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇతర ప్రాంతాల నుండి కాలినడకన వచ్చే భక్తులు ఆశ్రయాన్ని పొందవచ్చునని ప్రతిరోజు 80 నుంచి 100 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆలయ సభ్యులు బులగొండ బీరప్ప, దండు టోనీ , దండు మురళి అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు

## మాలధారులకు అన్నదానం నిర్వహించడం అభినందనీయం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

అన్ని దానాల కంటే అన్నదానం శ్రేష్టమైనది, అయ్యప్ప మాలధారులకు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘని పేర్కొన్నారు. పట్టణంలో బెంగళూరు రోడ్డులో వెలసిన అయ్యప్ప దేవాలయం అన్నదాన భవనంలో సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘని, తదితరులు పాల్గొని ప్రారంభించారు. తొలుత దేవాలయంలో మూలవిరాట్ అయ్యప్ప స్వామి విగ్రహానికి భక్తులు ప్రత్యేక పూజలు, భజనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అయ్యప్ప స్వామి మాలధారణ భక్తులకు, ఇతర స్వాములకు మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పించడం అభినందనీయమన్నారు. దాతల సహకారంతో జరుగుతున్న అన్నదానం అన్ని దానాల కంటే శ్రేష్టమైనది అని పేర్కొన్నారు. 48 రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో భక్తులు, సేవకులు, మాలధారణ దీక్షాపరులు తరించడం అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో అన్నదాన కమిటీ అధ్యక్షులు డి.ఈ. రమేష్ కుమార్, దుర్గానవీన్, అయ్యప్ప భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి బాలినేని శాలువాతో సత్కరించిన ఎం.ఎన్.రెడ్డి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం ప్రకాశం జిల్లా టైగర్,మాజీ మంత్రి ,జనసేన నాయకులుబాలినేని. శ్రీనివాసరెడ్డిని హైదరాబాదు లోని ఆయన నివాసంలో న ఎం.ఎన్.రెడ్డి మర్యాదపూర్వకంగా కలసి దుశ్యాలువతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారిద్దరి మధ్య ఇటీవల జిల్లాలో జరిగిన పరిణామాలు,భవిష్యత్తులో పార్టీలో చేపట్టబోయే కార్యక్రమాలు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో ఒంగోలు నందు పార్టీ చేరికలపై చర్చించినట్టు సమాచారం.ఈ భేటీ లో ఎమ్.ఎన్ రెడ్డి తో పాటు, షేక్ అన్వర్ హుస్సేన్, గాయం మురళి కృష్ణారెడ్డి, ఈశ్వర్,సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## ఎంపీడీవో శ్రీనివాస్ ను ఘనంగా సత్కరించిన శ్రీకృష్ణ సేవా సమితి ప్రతినిధులు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం మండలం ఎంపీడీవో శ్రీనివాసులు ను సోమవారం శ్రీకృష్ణ సేవా సమితి ప్రతినిధులు ఎంపీడీవో కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలతో దుశ్యాలవలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో అడక రాజగోపాల్ కడియం అల్లూరయ్య, గుమ్మ బాలనాగయ్య , సుబ్బారాయుడు, కాయకాకుల వెంకటేశ్వర్లు, కాటం వెంకటరమణ, కాలంగి వెంకటేశ్వర్లు, ఎర్ర గౌర్ల విష్ణువర్ధన్, శ్రీరాములు, గుమ్మా రాజశేఖర్ , సత్యనారాయణ, గోసుసుబ్బారావు, లక్ష్మీనారాయణ లు పాల్గొన్నారు

ప్రజాభూమి
అన్నమయ్య జిల్లా తిరుపతివైఎస్సార్ జిల్లా అనంతపురం

## పోరుమామిళ్లలో ఘనంగా కార్తిక మాస వన మహోత్సవం

ప్రజాభూమి పోరుమామిళ్ల:



పోరుమామిళ్లలో ఆదివారం రాయల సేవా సమితి బలిజ సంఘం ఆధ్వర్యంలో పోరుమామిళ్ల చెరువు కట్టపై వెలసిన శ్రీ భైరవ స్వామి కార్తీక మాస వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ అప్కాస్ బోర్డ్ మెంబరు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, పోరుమామిళ్ల మేజర్ సర్పంచ్ యనమల సుధాకర్ టెంకాయ కొట్టి ప్రారంభించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి ఎడ్ల బండ్లపై శ్రీకృష్ణదేవరాయలు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫ్లెక్సీ లతో టపాసుల, డప్పుల, డీజేల మధ్య భారీగా ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఊరే గింపు కార్యక్రమంలో మహిళలు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్, సీతా వెంకటసుబ్బయ్య, రాళ్లపల్లి నరసింహులు, భైరవ ప్రసాద్, ధని శెట్టి ఓబయ్య, రుద్రవరం వెంకటేశ్వర్లు, అతికారి రాజా మరియు రాయల సేవా సమితి సభ్యులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వెలుగు కమ్యూనిటీ కోఆర్డినేటర్ల సమీక్ష సమావేశం

ప్రజాభూమి ,వేముల



శ్రీ శక్తి భవన్ నందు వెలుగు కమ్యూనిటీ, కోఆర్డినేటర్‌డిఆర్డిఏ వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ ఆంజనేయులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 605 స్వయం సహాయక సంఘాలు 6,124 మంది డ్వాక్రా మహిళల యొక్క ఆదాయ వనరుల వివరాల సర్వే ని పక్కాగా నిర్వహించాలని సూచించారు. డ్వాక్రా మహిళలు జీవనోపాధి ద్వారా పొందుతున్న ఆదాయం వనరులను మరియు వారి కుటుంబ సభ్యులు ఆదాయ వనరులను సంక్షిప్త పరచాలని తెలియజేశారు భవిష్యత్ లో మహిళలు జీవనోపాదులు మెరుగుదలకు, శిక్షణలకు ఋణ వసతి కల్పనకు ఆదాయం వనరుల సర్వే ఉపయోగిస్తారని తెలిపారు.డ్వాక్రా మహిళలు తయారు చేస్తున్న వస్తుఉత్పత్తులను ఓపెన్ నెట్వర్క్ డిజిటల్ మార్కెటింగ్ ద్వారా అమ్మకాలను ప్రోత్సహించాలని సూచించారు.2024 -25 ఆర్థిక సంవత్సరానికి బ్యాంకు లింకేజీ అర్హత కలిగిన ప్రతి స్వయం సహాయక సంఘానికి 20 లక్షల రూపాయల వరకు రుణ వసతి కల్పించేందుకు ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు.డ్వాక్రా మహిళలు పరిశ్రమకు వ్యక్తులుగా ఎదగడానికి కావలసినటువంటి రుణ సదుపాయ నిధులను డ్వాక్రా పొదుపు నిధి,బ్యాంకుల నారీ శక్తి లోన్స్ శ్రీనిధి సామాజిక పెట్టుబడి నిధుల నుండి అందజేసే ప్రణాళిక రూపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్లు జ్యోతి జైపాల్ హరికృష్ణ నాగేశ్వరి గంగరాజు మండల సమాఖ్య అకౌంటెంట్ చెన్నారెడ్డి పాల్గొన్నారు

## ఆత్మ గౌరవానికి - రాజసానికి ప్రతీక : రాయలసీమ
### కాంగ్రెస్ పార్టీ నాయకులు తులసి రెడ్డి.

ప్రజాభూమి ,కడప



రాయలసీమ అనే పేరు ఆత్మ గౌరవానికి, ఆత్మాభిమానానికి, రాజసానికి ప్రతీక అని కాంగ్రెస్ పార్టీ నాయకులు తులసి రెడ్డి కొనియాడారు. సోమవారం రాయలసీమ దినోత్సవం సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. 96 సంవత్సరాల క్రితం 1928 నవంబర్ 18 న నంద్యాలలో స్వర్గీయ కోటి రెడ్డి గారి అధ్యక్షతన జరిగిన ఆంధ్ర మహాసభలో దత్త మండలం పేరుకు బదులుగా రాయలసీమ అని ఈ ప్రాంతానికి పేరు పెట్టడం జరిగిందని అన్నారు. ఈ ప్రాంతం లో వర్షపాతం తక్కువ కాబట్టి డొక్కల కరువు, గంజి కరువు లాంటి కరువులు వచ్చాయని, వెనుకబడ్డ ప్రాంతం గా తయారయింది అని అన్నారు. రాయల సీమ వెనుకబాటు తనాన్ని పోగొట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వాలు అనేక చర్యలు తీసుకున్నాయని అన్నారు. శ్రీశైలం డ్యాం , తెలుగు గంగ ,గాలేరు - నగరి ,హంద్రీ - నీవా తదితర సాగునీటి ప్రాజెక్టుల లో సింహ భాగం పూర్తి చేసింది. ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ అమలు చేయాలని,కడప జిల్లాలో ఉక్కు కర్మాగారం నిర్మించాలి అని విభజన చట్టం లో చేర్చడం జరిగింది.2014 లో గానీ,2019 లో గానీ 2024 లో గానీ కాంగ్రెస్ అధికారం లోకి వచ్చివుంటే ఇవన్నీ పూర్తి అయి రాయలసీమ రతనాల సీమ అయి ఉండేదని అన్నారు. రాయలసీమకు బిజెపి ఒక శనిగ్రహం లా,టిడిపి, వైకాపా పార్టీలు రాహు కేతువులుగా దాపురించాయని తులసి రెడ్డి ధ్వజమెత్తారు. ఈ దుష్టత్రయ పార్టీలు కడప జిల్లాలో స్టీల్ ప్లాంటుకు స్వస్తి పలికాయి. ప్రత్యేక ప్యాకేజీకి తిలోదకాలిచ్చాయ్. రాయలసీమకు హైకోర్టు, రాజధాని లలో ఒకటి కూడా రాకుండా చేశాయని ధ్వజమెత్తారు. చంద్ర బాబు ప్రభుత్వం సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల సాంకేతిక శిక్షణా కేంద్రాన్ని కడప నుండి అమరావతికి తరలించింది.పులివెందుల ప్రభుత్వ వైద్య కళాశాల కు నేషనల్ మెడికల్ కమీషన్ 50 ఎంబీబీఎస్, సీట్లు మంజూరు చేస్తే వద్దని చెప్పింది.లోకాయుక్త, మానవ హక్కుల కమీషన్,వక్ఫ్ ట్రిబ్యునల్, ఏపిఈఆర్సి కార్యాలయాలను కర్నూల్ నుండి అమరావతికి తరలించాలని నిర్ణయించింది. రాయలసీమలో వున్న ప్రభుత్వ కార్యాలయాలను వేరేచోటికి తరలించవద్దని, రాయలసీమకు అదనపు చేయూత నివ్వాలని తులసి రెడ్డి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కు విజ్ఞప్తి చేశారు. మీడియా సమావేశం లో డాక్టర్ సుబ్రమణ్యం, ఉత్తన్న,బద్రి, వెంకటేష్, బాలం సుబ్బ రాయుడు,రవి,నాగరాజు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు



## ఘనంగా భక్త కనకదాసు జయంతి వేడుకలు

ప్రజాభూమి, హిందూపురంటౌన్

శ్రీ భక్త కనకదాసు 537వ జయంతి వేడుకలను సోమవారం కురుబ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘని, మున్సిపల్ డెలిగేట్ చైర్మెన్ బలరామిరెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షులు అంజినప్ప, పట్టణ అధ్యక్షులు రమేష్ కుమార్ తదితరులు కనకదాసు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు కనకదాసు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి, టిడిపి నాయకులతో పాటు కురుబ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పేదలకు మూడు సెంట్ల నివాస స్థలం ఇవ్వాలి

ప్రజా భూమి రాప్తాడు

మండలంలోని గ్రామాలలో ఇళ్ళు లేని నిరుపేదలకు ప్రతి ఒక్కరికీ మూడు సెంట్ల నివాస స్థలం ఇవ్వాలని సీపీఐ మండల సహాయ కార్యదర్శి ఎం.చలపతి డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల్లో సచివాలయ సిబ్బందికి ఇల్లు లేని నిరుపేదలు వినతిపత్రాలు అందజేశారు. ప్రస్తుతం మార్కెట్లో ఇనుము సిమెంటు ఇతర సామాగ్రి ధరలు పెరిగిన రీత్యా ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరు చేయాలన్నారు. పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, కష్టజీవులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఎన్నికల ప్రచారంలో నాటి ప్రతిపక్ష నేత హోదాలో చంద్రబాబు, జగన్ ఇచ్చిన ఒక సెంటు స్థలం బాత్రూం కట్టుకోవడానికి కూడా చాలదన్నారని, ఇప్పుడు సీఎంగా ఆ హామీని కచ్చితంగా నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ జాయింట్ సెక్రెటరీ శీనా,నాయకులు ఖాదర్ బాషా, మౌలాలి, నారాయణ, రఫీ, లక్ష్మీదేవి, సత్తెమ్మ, దేవి, శేషమ్మ తదితరులు పాల్గొన్నారు

## ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలి: ఏ ఓ స్రవంతి

ప్రజాభూమి, రామచంద్రపురం

తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో ప్రకృతి వ్యవసాయంలో పండించిన కూరగాయల స్టాల్స్ ను మండలం వ్యవసాయ అధికారి శ్రీమతి స్రవంతి సందర్శించారు. ఎమ్మార్వో , ఎంపీడీవో కార్యాలయాల సిబ్బంది, అధికారులు, కార్యాలయాలకు పనుల పైన వచ్చిన మండల ప్రజలు కూరగాయలను కొనుక్కున్నారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఈ యొక్క స్టాల్స్ లో వ్యవసాయదారులు పండించిన వంకాయలు బెండకాయలు, బీరకాయలు, జామ, కాకర, ముల్లంగి, ఆకుకూరలు ఉంటాయని ఆమె తెలిపారు. ప్రతి సోమవారం ఈ యొక్క స్టాల్స్ ను ఏర్పాటు చేస్తారన్నారు. ప్రకృతి వ్యవసాయం లో పండించిన పంటలను ఆహారంగా తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉంటామని ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై ప్రత్యేక దృష్టి సారించిందని, మండలంలోని రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని ,





ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, ఇన్పుట్స్ తయారీ విధానాలను ప్రతి పంచాయతీలో ఉన్న వ్యవసాయ కార్యకర్తలు తెలియపరస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా కనదాసు జయంతి వేడుకలు

ప్రజాభూమి,తిరుపతి,

కనకదాసు జయంతి పురస్కరించుకొని వారి చిత్రపటానికి జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ డి ఆర్ ఓ నరసింహులు తో కలిసి ఘనంగా పుష్పాంజలి ఘటించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరం నందు బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కనకదాసు జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కనకదాసు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... కనకదాసు భారతీయ తత్వవేత, గొప్ప భక్తుడు, సంగీతకారుడు అని అన్నారు. కర్ణాటక సంగీతం కోసం కన్నడ భాషలో సామాన్యులకు అర్థమయ్యే విధంగా కన్నడ భాషలో రచనలు చేస్తూ కీర్తనలు రాస్తూ వేదాంతాన్ని అభ్యసించి గొప్ప కృష్ణ భక్తుడయ్యాడని అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో అన్నమయ్య సంగీతం లాగే, కర్ణాటకలో కనకదాసు సంగీతం కూడా బాగా ప్రాచుర్యం పొందినది అని తెలిపారు.



ఈ కార్యక్రమంలో జిల్లా బి సి సంక్షేమ శాఖ అధికారి చంద్రశేఖర్, కురుబ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెల్లె శెట్టి కుమార్, నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు రెడ్డప్ప, రాష్ట్ర యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షులు హరినాథ్, జిల్లా యువత ప్రెసిడెంట్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు నూతన ఆవిష్కరణల వైపు అడుగులు వేయాలి

ప్రజా భూమి, రామచంద్రపురం

ఆరోగ్యరంగంలో విద్యార్థులు నూతన ఆవిష్కరణల వైపు అడుగులు వేయాలని ఎస్.వి. గవర్నమెంట్ పాలిటెక్నిక్ ఫార్మసి హెడ్ డాక్టర్ జి. కృష్ణ మూర్తి నాయుడు అన్నారు. సోమవారం రామచంద్రపురం మండలంలోని వెంకట్రామాపురంలో గల సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల ఆవరణలో 63వ జాతీయ ఫార్మసీ వార ఉత్సవాలాలో భాగంగా రెండవ రోజున "ప్రొఫెషనల్ లెర్నింగ్స్‌ అడ్వాన్సెస్" అనే అంశంపై ప్రసంగించారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి నాయుడు మాట్లాడుతూ భారతదేశం ఫార్మారంగంలో వేగంగా అభివృద్ధి చెందుతుందని నూతన ఆవిష్కరణలు ద్వారా కొత్త ఒరవడికి నాంది పలకవచ్చు. - నని ప్రసంగించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎం.నిరంజన్ బాబు మాట్లాడుతూ జాతీయ ఫార్మసీ వార ఉత్సావాల -లో భాగంగా రెండో రోజు







కళాశాల ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. విజేతలకు చివరి రోజున బహుమతులు అందచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ప్రసన్న రాజు, విభాగ అధిపతులు, బోధన సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో ఘనంగా కనకదాస జయంతి ఉత్సవం
### -విద్యార్థులకు వ్యాసరచన చిత్రలేఖనం పోటీలు

ప్రజాభూమి, రాప్తాడు, కనగానపల్లె

నియోజకవర్గంలోని కనగానపల్లి మండల కేంద్రం గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయ అధికారి గోవిందు ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీటీసీ భాస్కర్ హాజరయ్యారు ఈ సందర్భంగా కురుబల ఆరాధ్య దైవం కనకదాస జయంతి ఉత్సవాల్లో భాగంగా గ్రంథాలయంలో కనకదాస జయంతి నిర్వహించారు. ముందుగా ఎంపిటిసి భాస్కర్ కనకదాస చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో మాట ఇచ్చిన సందర్భంగా కురుబలకు ప్రాధాన్యత ఇచ్చి ప్రభుత్వమే లాంచనంగా కనకదాస జయంతి ఉత్సవాల నిర్వహించడం సంతోషకరమని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు , ఎమ్మెల్యే పరిటాల సునీతకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు . అదేవిధంగా విద్యార్థులు పాఠకులు గ్రంథాలయ సేవలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు . నేటి సమాజంలో యువత సెల్ఫోన్ కు ఎక్కువగా బానిస అయిందని విద్యార్థుల తల్లిదండ్రులు వారిని



గమనిస్తూ మొబైల్ బారిన పడకుండా చూసుకోవాలని అవసరం ఉంటే తప్ప సెల్ఫోన్ పిల్లలకు ఇవ్వరాదని సూచించారు. గ్రంథాలయాలకు వచ్చి విజ్ఞానాన్ని పెంపొందించుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. అదేవిధంగా విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు గ్రంథాలయ ఆధ్వర్యంలో ఇలాంటి వ్యాసరచన , చిత్రలేఖనపోటీ నిర్వహించడం గొప్ప విషయమని దీని ద్వారా చిన్న వయసు నుండి విద్యార్థులలో పోటీ తత్వ మెరుగుపడుతుందని భవిష్యత్తులో మంచి విజయాలు సాధించేందుకు ఈ పోటీలు దోహదపడతాయని సూచించారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

## 25న జరిగే ధర్నాను జయప్రదం చేయండి -సిఐటియు నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రభుత్వ స్కీంలో పనిచేస్తున్న వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 25వ తేదీన తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని సిఐటియు నాయకులు కోరారు. ఇందులో భాగంగా స్కూల్ స్వీపర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై హిందూపురం విద్యాశాఖ అధికారి గంగప్ప కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా హిందూపురం సిఐటియు పట్టణ నాయకులు వి.ఆర్. రాము మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా స్కూల్ స్వీపర్లు గత 30 సంవత్సరాల నుండి పనిచేస్తున్నారని తెలిపారు. వీరంతా నిరుపేద కుటుంబాలకు చెందినవారు కాగా ప్రతిరోజూ ఉదయం 8 గంటల లోపే పాఠశాలకు వెళ్లి పాఠశాల, ఆవరణమంతా శుభ్రం చేస్తూ అపరిశుభ్రత లేకుండా. పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుతున్నారన్నారు. ఒకవేళ స్వీపర్లకు ఆరోగ్యం బాగా లేక పనికి వెళ్లకపోతే ఉపాధ్యాయులు వెంటనే ఫోన్ చేసి రావాలని డిమాండ్ చేస్తున్నారే తప్ప మా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం లేదన్నారు. గత 30 సంవత్సరాల నుండి పని చేస్తే నెలకు రూ.4 వేలు ఇస్తున్నారన్నారు. ఈ జీతం కూడా నెల నెలా ఇవ్వడం లేదని, ఇప్పటికి ఆరు నెలల నుండి జీతం రాలేదన్నారు. నెలల తరబడి వేతనాలు అందకపోతే మా కుటుంబాలని ఎలా పోషించుకోవాలని స్వీపర్లు వాపోయారు. గత ప్రభుత్వం నాడు-నేడు పథకం కింద ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కోసం రాష్ట్రవ్యాప్తంగా కోట్ల




రూపాయల ఖర్చు పెట్టిందని, అయితే స్వీపర్లకు వేతనాలు చెల్లించకపోవడం శోచనీయమన్నారు. స్వీపర్లు కొంతమంది చనిపోతే ప్రభుత్వం నుండి ఒక్క రూపాయి కూడా సహాయం అందజేయడం లేదన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్లకు మాత్రం రూ. 4 వేల గౌరవ వేతనం సక్రమంగా చెల్లించకపోవడం తగదన్నారు. పాఠశాల స్వీపర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 25వ తేదీన జరుగు సత్య సాయి కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వీపర్ల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సరోజమ్మ, షాహీన, సాదిదా, హుస్సేన్, బి. రత్నమ్మ, అశ్విని, నిర్మలా, ఫరిదా, హసీనా, జహీరా తదితరులు పాల్గొన్నారు.

## తపోవనం ఆశ్రమం పై ఏసీ ఆంక్షలు తగవు
### - బీజేపీ నేషనల్ కౌన్సిల్ సభ్యులు కె. రామచంద్రారెడ్డి

ప్రజాభూమి, చక్రాయపేట

పాపఘ్ని నదీ తీరానా వున్న శ్రీ ప్రేమానంద ఆశ్రమం తపోవనం పై గండి క్షేత్రం ఏసీ ఆంక్షలు విధించడం శోచనీయం అని భాజపా నేషనల్ కౌన్సిల్ సభ్యులు కె. రామచంద్రారెడ్డి, భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్ అన్నారు. ఈ మేరకు ఆశ్రమంనకు వచ్చే భక్తులతో కలసి నిరసన తెలిపి స్థానిక నాయకులతో కలసి ఆలయ అసిస్టెంట్ కమీషనర్ వెంకట సుబ్బయ్య కు వినతి పత్రం ఇచ్చారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత 29 సంవత్సరాల నుండి శ్రీ ప్రేమానంద స్వాముల వారు వారానికి 6 రోజులు తపోనిష్ఠ ద్వారా ధ్యానం లో ఉంటూ ఒక్క సోమవారం మాత్రమే ఇక్కడికి వచ్చే భక్తులకు దర్శనం ఇచ్చి వారికి తన ఉపన్యాసాలతో హిందూ ధర్మ ఆధ్యాత్మిక ప్రవచనాలు చేస్తున్నారని తెలిపారు. ప్రతి సోమవారం 300మంది కి స్వామి వారు భక్తులకు అన్న వితరణ చేస్తున్నారని చెప్పారు. అలాంటి ఆశ్రమ సూచిక బోర్డును గండి దేవస్థానం అధికారులు తొలగించడం దారుణమని అన్నారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసే చర్యలను అధికారులు మానుకోవాలని అన్నారు. దేవాలయాలను, ఆశ్రమాలను కాపాడల్సిన అధికారులే ఇలా



చేస్తే ఇక ఎవరికీ చెప్పుకోవాలని వారు ప్రశ్నించారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నేత లక్ష్మి రెడ్డి, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు దొంతు సుమన్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు ఎన్ సునీల్ కుమార్ బీజేవైఎం జిల్లా వైస్ ప్రెసిడెంట్ సోమ దశరథ, రాజారెడ్డి, టీసీ గంగిరెడ్డి ఉమామహేశ్వరి మరియు బిజెపి నాయకులు ప్రేమానంద స్వామి భక్తులు పాల్గొన్నారు.

ప్రజాభూమి


## రైతులకు ఉచితంగా రాయితీ మినుము విత్తనాల ప్యాకెట్ల పంపిణీ




ప్రజా భూమి ముద్దనూరు

మండల పరిధిలో కె.తిమ్మాపురం గ్రామంలో రైతులకు ఉచితంగా విబియన్ 8 రకం మినుము విత్తనాల ప్యాకెట్లను వ్యవసాయ అధికారి వెంకట కృష్ణారెడ్డి,మండల టిడిపి ఇంచార్జి చింతా శివ రామిరెడ్డి, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సి.శివ రామిరెడ్డి మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ద్వారా అమలు చేసే అన్ని పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం వ్యవసాయ అధికారి యమ్.వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో 79 మంది రైతులకు డి క్రిష్ యాప్ ద్వారా బయోమెట్రిక్ వేయించి రైతులకు ఉచితంగా మినుము ప్యాకెట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు.అలాగే రైతులు తప్పనిసరిగా విత్తనాలను తమ పొలంలో సాగు చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ప్రభుత్వం అమలు చేసే ప్రతి పథకాన్ని రైతుల ముంగిటకు తీసుకుని వెళ్లడమే తమ ధ్యేయం అని అన్నారు.పల్లాకు తెగులు ను తట్టుకునే రకం అని,ఈ రకం విత్తనాలను రైతులు తమ పొలాల్లో సాగు చేసి పంట పెరుగుదల, చీడ పీడలను తట్టుకుని విధానం,పూత,పిందె, కాయ మరియు దిగుబడులు మొదలగు అంశాలని రైతులు గమనించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ యమ్.పి.ఈ.ఓ యమ్.జ్యోతి,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప స్వామి మండల పూజ - భక్తులకు భిక్ష ఏర్పాటు




ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల మండలంలోని నల్లగొండ వారి పల్లె గ్రామంలో మండల పూజా మహోత్సవ కార్య క్రమాన్ని సోమ వారం ఘనంగా నిర్వహించారు. అరటి మండపాలలో గణపతి, అయ్యప్పస్వామి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి చిత్రపటాలను ఉంచి ప్రత్యేక అలం కరణలు నిర్వహించారు .అనంతరం ఉదయం సుప్రభాతం, గణపతిహోమం ఉషపూజ నిర్వహిం చారు. అంబక పల్లె గురుస్వామి శ్రీనివాసరెడ్డి, వెంకట రామిరెడ్డి లు అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాలకు అభిషేకాలు నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్ప..స్వామి శరణం అయ్యప్ప అంటూ భక్తులు శరణాలతో గ్రామంమారుమోగింది. అయ్యప్ప గీతాలు, భక్తుల భజనలు ఆలపించారు మొదటిసారి అయ్యప్ప మాల ధరించిన కన్యస్వాములను దైవ సమానంగా భావించారు .ఈ మహా మండల పూజా కార్యక్రమంలో భక్తులకు శ్రావణ్ కుమార్ మధ్యాహ్న భిక్షను ఏర్పాటు చేశారు.అనం తరం నిర్వహించిన లడ్డు వేలంపాటలో నాగేంద్ర రెడ్డి లడ్డును దక్కించుకున్నారు సాయంత్రం స్వామి వారి ఉత్సవ విగ్రహంతో గ్రామోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.

## వైయస్ వివేకా పిఏ కృష్ణారెడ్డి స్టేట్మెంట్ రికార్డు






ప్రజాభూమి, పులివెందుల

మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి కృష్ణారెడ్డిని ఆయన నివాసంలో గతంలో దాఖలు చేసిన ప్రైవేటు కేసుకు సంబంధించి కృష్ణారెడ్డి స్టేట్మెంట్ ను డి. ఎస్. పి మురళి నాయక్ అడ్వకేట్ ల సమక్షంలో సోమవారం వాయిస్ రికా ర్డు చేశారు. వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసుకు సంబంధించి తనను వేధిస్తున్నారని గత ఏడాది నర్రెడ్డి సునీత, రాజశేఖర్ రెడ్డి సిబిఐ అధికారి రాంసింగ్ లపై కృష్ణారెడ్డి ఫిర్యాదు చేసిన విషయం విధితమే.అప్పట్లో పులివెందుల సిఐ రాజు కేసు నమోదు చేశారు. ఆ కేసు కు సంబంధించి కోర్టు అడిగిన ప్రశ్నలను కృష్ణారెడ్డి ముందుంచి ఆయన చెప్పే జవాబులను వాయిస్ రికార్డ్ చేయడం జరిగిందని డి. ఎస్. పి మురళి నాయక్ తెలిపారు. విచారణ సమయంలో కృష్ణారెడ్డి పూర్తిగా సహకరిం చారని డి. ఎస్. పి తెలిపారు.ఈ విచారణ సమ యంలో పులివెందుల సీఐ జీవన్ గంగానాథ్ బాబు, అడ్వకేట్ ఓబుల్ రెడ్డి పోలీసులు ఉన్నారు.

## ఘనంగా శ్రీ భక్త కనకదాస జయంతి వేడుకలు




ప్రజాభూమి పులివెందుల టౌన్

పులివెందుల పట్టణంలోని జేఎన్టీయూ కళాశాలలో దాస సాహితీ మహోన్నతుడు శ్రీ భక్త కనకదాస జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ కనకదాస చిత్రపటానికి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డి.విష్ణువర్ధన్ వైస్ ప్రిన్సిపాల్ అధ్యాపక బృందంతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు .ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తన కీర్తనల ద్వారా సమాజంలోని అసమానతల్ని రూపుమాపేందుకు శ్రీ కనకదాస కృషి చేశారన్నారు. వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. శేష మహేశ్వరమ్మ మాట్లాడుతూ సమాజంలో శాంతి నాణ్యత సందేశాన్ని వ్యాప్తి చేసిన శ్రీ కనకదాస అసమాన్య కృషిని గుర్తు చేసుకుని కొనసాగించడం ఎంతో అవసరం అని అన్నారు.ఈ కార్యక్రమంలో సి.ఎస్.ఈ విభాగాధిపతి డాక్టర్ జి.మురళి,అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## గండి క్షేత్రంలో అంజన్న హుండీ లెక్కింపు



ప్రజాభూమి, చక్రాయపేట

రాయలసీమ జిల్లాల్లో పవిత్ర పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందిన గండిక్షేత్రంలో రామబాణంతో వెలసిన శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో సోమవారం స్వామివారి హుండీల లెక్కింపు (పరకామణి) కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ అసిస్టెంట్ కమీషనర్ వెంకటసుబ్బయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయంలో 74 రోజులకు గాను స్వామి వారి 7 శాశ్వత హుండీలు లెక్కించగా రూ.18,77,687 రూపాయలు నగదు, అన్నప్రసాద వితరణ హుండీ ద్వారా రూ.27,771 రూపాయలు నగదు, మరియు బంగారు, వెండి వస్తువులు భక్తులు సమర్పించారని తెలిపారు . అధికారులు, దేవస్థానం ఉద్యోగులందరు రాష్ట్ర ఉన్నతాధికారుల సూచన మేరకు సాంప్రదాయ వస్త్రధారణతో పరకామణి నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా దేవదాయశాఖ ఇన్ స్పెక్టర్ సీ. శివయ్య, ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామీ, ఆలయ పాలకమండలి చైర్మన్ కావలి కృష్ణతేజ, సభ్యులు బ్రహ్మానంద రెడ్డి, చక్రాయపేట ఏపీజీ బ్యాంక్ మేనేజర్ భానుచంద్ర, ఆర్కే వ్యాలీ పోలీసులు, గండి ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భిన్నత్వంలో ఏకత్వం మన భారతదేశం

### డిసెంబర్ 15 కడపలో జరిగే సభను విజయవంతం చేయండి



ప్రజాభూమి పులివెందుల టౌన్

పులివెందుల స్థానిక మార్కెట్ మసీదులో జమ్ఇయ్యత్-ఉలమా-ఎ-హ హిందూ రాజ్యాంగ పరిరక్షణ సమానత్వం కోసం దేశసమగ్రత కోసం జాతియ ఐక్యత కోసం ధార్మిక సభ డిసెంబర్ 15 కడపలో నిర్వహిస్తున్న సభను విజయవంతం చేయాలని సంస్థ జాతీయ ప్రధాన కార్యదర్శి సయ్యద్ ముఫ్తీ మాసూం సాహెబ్, సంస్థ జిల్లా అధ్యక్షులు హమీద్ హుస్సేన్ , పులివెందుల సంస్థ అధ్యక్షులు మౌలానా అబ్దుల్లా ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి సయ్యద్ ముఫ్తీ మాసూం సాహెబ్ మాట్లాడుతూ భిన్న సాంస్కృతులకు విభిన్న సాంప్రదాయాలకు అనేక భాషలకు రీతులకు భిన్నత్వంలో ఏకత్వం మన భారతదేశం అన్నారు.ఇది నా దేశపు ఔన్నత్యంఈ ఔన్నత్యానికి దర్పణంగా రాజ్యాంగం రూపు దిద్దుకుంది అన్నారు. మన రాజ్యాంగం సెక్యులర్ విలువలతో పాటు అన్ని మతాల వారికి తమ తమ మతాలను అనుసరించే స్వేచ్ఛను ప్రసాదిస్తూ సమాజానికి వర్గంతో వేరు కాకుండా అభివృద్ధి చెందే విధంగా మద్దతునిస్తుంది అన్నారు.అయితే నేడు రాజ్యాంగ విలువలు అడుగంటి పోతున్నాయిఏ పార్టీ అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం రాజ్యాంగానికి లోబడి పాలన సాగిస్తే దేశంలో సమైక్యత సంక్షేమాలు సహకారమవుతాయి అన్నారు. ఒకవేళ రాజ్యాంగ విరుద్ధంగా ప్రభుత్వం వ్యవహరిస్తే అందుకు అన్ని వర్గాలూ ప్రభావితమవుతాయి అన్నారు. ఉద్యోగ, వ్యాపార,శ్రామిక వర్గాలతో పాటు ధార్మిక,అధార్మిక వర్గాలు కూడా అతలాకుతులం అవుతాయి అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా పాలన సాగించిన ప్రతి సందర్భంలో సుప్రీం కోర్ట్ ప్రభుత్వాలకు మొట్టికాయలు వేసింది తెలిపారు. ఇప్పటికి కూడా వేస్తూనే ఉంది అన్నారు. నిన్నటి బిల్కిష్ భాను కేసు నేటి బుల్డోజర్ సంస్కృతి ఇలాంటి అనేక సందర్భాల్లో ప్రభుత్వాల తీరును సుప్రీంకోర్టు ఆక్షేపించింది అన్నారు.ఈ కాలానుగుణంగా దేశ భవిష్యత్తు దేశ అభివృద్ధి కోసం జమ్ఇయ్యత్-ఉలమా-ఎ-హింద్ భాధ్యత వహిస్తుంది అన్నారు. అందుకు దేశభక్తులు దేశపౌరులు ప్రధానంగా ముస్లిం సమాజం ప్రతి ఒక్కరూ తమ తమ వంతు కృషితో సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. సంస్థ జిల్లా అధ్యక్షులు హమీద్ హుస్సేన్ మాట్లాడుతూ ఈ సంస్థ 1919 లో స్థాపించబడింది అన్నారు. రాజ్యాంగ నిర్మాణంలో అన్ని వర్గాలతో పాటు ఈ సంస్థ కూడా భాగస్వామ్యం కృషి అవన్య సామాన్యమైంది అన్నారు. స్వాతంత్ర సమరయోధులైన ఈ సంస్థ నాయకులు రాజ్యాంగ నిర్మాణానికి చేసిన కృషి అసాధారణమైనది అన్నారు. నేడు సుప్రీం కోర్ట్ కూడా ప్రభుత్వాల తీరును ఆక్షేపిస్తున్న తరుణంలో రాజ్యాంగాన్ని దేశంలో అన్ని వర్గాల సౌభ్రాతృత్వాన్ని కాపాడటం జమ్ఇయ్యత్-ఉలమా-ఎ-హింద్ తన బాధ్యతగా భావిస్తుంది అన్నారు. ఈ తరుణంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి కడప మున్సిపల్ స్టేడియంలో డిసెంబర్ 15వ తేదీన సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు బహిరంగ సభ నిర్వహించాలని అందుకు రాష్ట్ర నలుమూలల నుంచి లక్షలాది జనసమూహం హాజరుకావాలని అందుకు ముస్లింసమాజం అంతర్గత వర్గభావాలను పక్కనపెట్టి. మతాలకు, వర్గాలకు, పార్టీలకు అతీతంగా అందరూ ఒక్కటై ఈ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు నూరుల్లాహ్, బాబాఫకృదీన్,రఫీ,సర్వర్ వలి, గఫూర్,ముఫ్తీ కలిముల్లాహ్ మౌలానా అబ్దురెహమాన్, మౌలానా అబ్దురహీమ్, హాఫీజ్ ఇస్మాయిల్, పలు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## టిడిపి సభ్యత్వ నమోదు లో పాల్గొన్న సుగవాసి బాలసుబ్రమణ్యం



ప్రజా భూమి ఒంటిమిట్ట:

సిద్ధవటం మండలంలోని మాధవరం,1,2,3, టిడిపి సభ్యత్వ నమోదులో సోమవారం తెలుగుదేశం పార్టీ రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి సభ్యత్వ నమోదు నియోజకవర్గంలో అన్ని మండలాల్లో స్వచ్ఛందంగా ప్రతిఒక్కరూ పాల్గొంటున్నారని కార్యకర్తలు కృషి పట్టుదల మరవలేని విషయమని కార్యకర్తల సంక్షేమ నిధి కోసం మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు కష్టపడుతూ ప్రజా సంక్షేమ పథకాలపై చెప్పిన వాగ్దానాలు అమలు చేస్తున్నారని వైసిపి నాయకులు రోజు ప్రెస్ మీట్ పెట్టి ప్రభుత్వంపై విమర్శలు చేయడం దయ్యాలు వేదాలు చెప్పినట్లు ఉందని ప్రభుత్వం అడ్డుపెట్టుకొని సోషల్ మీడియాలో ఇష్టం వచ్చినట్లు మా అధినాయకులపై పోస్టింగ్ పెట్టి కొంతమంది క్షమాపణ చెపుతాం అనడం సిగ్గుచేటని ఆయన మండిపడ్డారు వైసిపి ప్రజా ప్రతినిధులు మా కార్యకర్తల జోలికొస్తే వదిలిపెట్టే సమస్య లేదని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు, సామ శ్రీనివాసులు,, బొడిచర్ల శ్రీనివాసులు, చిన్నం సుబ్బరాయుడు మునగపాటి రఘు, భీమిశెట్టి నాగరాజు, గురు మోహన్, చేపూరి ఆంజనేయులు, పుత్త రామచంద్రయ్య నాగ ముని రెడ్డి పార్ల శ్రీనివాసులు తదితర తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## అర్హులైన ప్రతి ఒక్కరికి మూడు సెంట్లు ఇంటి పట్టా ఇవ్వాలి సిపిఐ డిమాండ్

### ఇంటి పట్టాలు ఇవ్వాలని సచివాలయాల వద్ద సిపిఐ, బికేఎంయు, నిరసన ధర్నా




ప్రజాభూమి పోరుమామిళ్ల:

పోరుమామిళ్ల మండలంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి మూడు ఎకరాల సాగు భూమి, మూడు సెంట్లు ఇంటి స్థలం, ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి మస్తాన్, సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్, కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ పోరుమామిళ్ల ఏడు సచివాలయాల్లో 318 దరఖాస్తులతో పాటు విన్నత పత్రాలు, సమర్పించారు.అలాగే ఎన్నికల ప్రచారంలో భాగంగా చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన హామీ ఏదైతే ఉందో ప్రతి ఒక్కరికి మూడు ఎకరాల సాగు భూమి మూడు సెంట్లు ఇంటి స్థలం ఐదు లక్షలతో ఇల్లు కట్టి ఇస్తామన్న హామీని నిలబెట్టు కోవాలని వాళ్లు పేర్కొన్నారు. అదేవిధంగా మండలంలో కబ్జాకు గురైన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని అర్హులైన వారికి పంపిణీ చేసి ఇచ్చిన హామీని నెరవేర్చుకోవాలని వారు అన్నారు. ఉచిత ఇసుక ప్రతి ఒక్కరికి అందజే విధంగా చర్యలు తీసుకోవాలని, కంకర ఇటుక ఇనుము పేదలకు కొనే విధంగా ఉండాలని వారు తెలియజేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ఉద్య మాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ, బికేఎంయు సిపిఐ నాయకులు చెన్నయ్య, షాహిదా, ఏఐటీయూసీ మండల కార్యదర్శి సఫా, పేరయ్య, మహమ్మద్ రఫీ, ఓబులసు, బెల్లం భాష, వెంకటసుబ్బయ్య, శ్రీనివాసులు, అధిక సంఖ్యలో అర్జీదారులు పేదలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ఉమామహేశ్వర స్వామి గ్రామోత్సవం

### కలశాలు చేత పట్టి గ్రామోత్సవంలో పాల్గొన్న మహిళలు




ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణం లోని శ్రీ ఉమా మహేశ్వర స్వామి దేవస్థానంలో (బసవన్న కట్ట) కార్తీక మాస మూడవ సోమవారం పురస్కరించుకొని ఆలయ అర్చకులు మఠం భీమ లింగమూర్తి స్వామివారికి అభిషేకాలు ప్రత్యేక అలంకరణతో పూజలు నిర్వహించారు. సాయంత్రం గురు జంగమ వీర శైవ లింగాయతి సంగం సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ ఉమామహేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలతో పట్టణంలో పురవీధులలో గ్రామోత్సవాన్ని మంగళ వాయిద్యాల మధ్య రంగ రంగ వైభవంగా నిర్వహిం చారు ఈ గ్రామోత్సవంలో మహిళలు, యువతులు కలశములు చేతపట్టి గ్రామోత్సవంలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. మల్లెల గ్రామానికి చెందిన గురువు ప్రసాద్ శ్రీ కోదండరామ స్వామి కోలాట బృందం నిర్వహించిన కోలాటం పలువురిని ఆకట్టుకుంది కార్తీక మాసం పౌర్ణమి రోజున సిరిగిరి పెద్ద మల్లప్ప కుటుంబ సభ్యులచే స్వామివారికి కళ్యాణం, అలాగే విరుపాక్షి బసవరాజు,శాంతి ల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు కలశములను పట్టిన మహిళలకు విరూపాక్షి విజ యానంద,శివశంకరి లు బహుమతులను పంపిణీ చేశారు అనంతరం ఆకుల సోమశేఖర్, చంద్రావతి లు భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ప్రతి ఏటా కార్తీక మాసంలో ఉమామహేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక ఆకు పూజలు, పౌర్ణమి రోజున స్వామివారికి కళ్యాణం, గోపూజ తో పాటు స్వామివారి ఉత్సవ విగ్రహాలతో గ్రామోత్సవాన్ని నిర్వహిస్తామని గురు జంగమ వీర శైవ లింగాయతి సభ్యులు తెలిపారు.

## చిత్రావతి చిత్రలేఖన పోటీలలో పాల్గొనండి

### జిల్లా బాలోత్సవ కమిటీ నాయకులు



ప్రజాభూమి పులివెందుల టౌన్

పులివెందుల పట్టణంలోని అహోబిలాపురం పాఠశాలలో ఈనెల24న ఆదివారం చిత్రావతి చిత్రలేఖన పోటీ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు బాలోత్సవ కమిటీ జిల్లా అధ్యక్షులు గుర్రాల గోపాల్,కార్యదర్శి బి.లక్ష్మి రాజా లు తెలియజేశారు. సోమవారం స్థానిక గఫూర్ డ్రైవింగ్ స్కూల్ లో వారు మాట్లాడుతూ విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలికితీయటానికి అలాగే వారికి ఇతర కళల పట్ల ఆసక్తి పెంపొందించడానికి ఈ పోటీలు ఉపయోగ పడతాయని తెలిపారు.ఈ చిత్రావతి చిత్రలేఖన పోటీలలో పులివెందుల నియోజకవర్గం పరిధిలోని అన్ని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన వచ్చునని తెలిపారు. విద్యార్థులు పేర్లు నమోదు కోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు కృష్ణారెడ్డి-9573506118, శ్రీనివాసులు-9491367752, వెంకటేశ్వర్ రెడ్డి-7675063933 కోరారు.ఈ సమావేశంలో కృష్ణారెడ్డి,గఫూర్ పాల్గొన్నారు.

## వ్యాసరచన - వక్తృత్వ పోటీలు

### - ప్రిన్సిపాల్ డాక్టర్ చెరసాల. యోగాంజనేయులు




ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో గత ఐదు రోజుల నుండి జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు పోటీలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చెరసాల యోగాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రంధాలయ శాఖ అధిపతి పొట్లన్నగారి మాధవరావు మాట్లాడుతూ విద్యార్థులకు గ్రంథాలయ ప్రాధాన్యత మరియు దాని యొక్క ఆవశ్యకతపై వ్యాసరచన పోటీలను నిర్వహించగా విద్యార్థులు మరియు విద్యార్థినీలు చురుగ్గా పాల్గొన్నారు. ఈ యొక్క పోటీలలో మొదటి ద్వితీయ మరియు తృతీయ బహుమతులను ఈ నెల 20వ తేదీన జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సమావేశాలలో అందజేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చరిత్ర శాఖాధ్యాపకులు బాలకొండ గంగాధర్, తెలుగు శాఖ అధిపతి డాక్టర్ నాగలక్ష్మి దేవి, కామర్స్ అధ్యాపకురాలు డాక్టర్ మల్లేశ్వరమ్మ, రేష్మ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట కోదండ రాముని దర్శించుకున్న అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు

ప్రజాభూమి ఒంటిమిట్ట:

ఆంధ్ర భద్రాద్రి, పిలవబడే ఒంటిమిట్ట కోదండ రామాలయాన్ని సోమవారం నాడు అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు కుటుంబ సమేతంగా రాములవారిని దర్శించుకున్నారు ఈ నా రాకతో ఆలయ అర్చకులు ఆలయ సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి ఏకశిలపై వెలసిన సీతారామ లక్ష్మణ మూర్తులను ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ప్రధాన అర్చకులు ఆలయ విశిష్టతను వివరించారు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈయన వెంట సిఐ కృష్ణంరాజు నాయక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజాభూమి
సత్యసాయి, అనంతపురం

## రజక వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ డైరెక్టర్ రామాంజనేయులుని సన్మానించిన రజక సంఘం నేతలు

ప్రజాభూమి, తాడిపత్రి:



ఎన్డీఏ కూటమిలో భాగంగాఆంధ్రప్రదేశ్ రజక వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియామకమైన ఎల్లన్నగారి రామాంజనేయులును రజక సంఘాల సభ్యులు ఘనంగా సత్కరించారు. తన నివాసంలో సోమవారం రజక సంఘాల నేతలు ఎల్లన్నగారి రామాంజనేయులుకు పూలమా లలువేసి, శాలువకప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగాఎల్లన్నగారి రామాంజనేయులు మాట్లాడుతూ తనపై నమ్మకంతో భారతీయ జనతా పార్టీ పెద్దలు రజక వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ డైరెక్టర్ గా తనకు అవకాశం కల్పించారని తెలిపారు. బీజేపీ పెద్దలు నిర్ణయించిన ప్రకారంఅత్యంత వెనుకబాటుకు గురైన రజక సమాజానికి తోడుగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలోగుజరి సుబ్బరాయుడు, నాగరాజు, ఎల్లనూరు శ్రీను, నాగ మునయ్య, రామకృష్ణ, బాలిల్లు సుబ్బరాయుడు, రవి, గంగాధర, శ్రీనివాసులు రజక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## టిడిపి సభ్యత్వ నమోదును రికార్డ్ స్థాయిలో చేద్దాం కోడిపల్లిలో టిడిపి సభ్యత్వ నమోదు.

ప్రజా భూమి, లేపాక్షి:



మండల పరిధిలోని కోడి పల్లి పంచాయతీలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదును రికార్డు స్థాయిలో చేద్దామని కోడి పల్లి ఎంపీటీసీ గంగాధర్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నాగరాజు తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధిష్టానం సూచన మేరకు కోడిపల్లిలో సోమవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని పలువురికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ వాలనలోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలను క్యాలెండర్ ప్రకారం విడుదల చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రాజశేఖర్ రెడ్డి, అక్కులప్ప,యూనిట్ ఇంచార్జ్ కుమార్, రామంజి, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లేపాక్షి లో గ్రంథాలయ వారోత్సవాలు.
### - విద్యార్థులకు వివిధ విభాగాల్లో పోటీలు.

ప్రజా భూమి, లేపాక్షి



మండల కేంద్రమైన లేపాక్షి లోని శాఖ గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గ్రంథాల యాధికారి జయసింహరాజు అధ్యక్షతన జరుగుతున్నాయి. అందులో భాగంగా సోమవారం స్థానిక ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో జయసింహరాజు ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించారు. వ్యాసరచన , వక్రత్వపు పోటీలు, చిత్రలేఖనము, క్విజ్, క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉర్దూ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ రఫీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గ్రంథాలయాధికారి జయసింహరాజు మాట్లాడుతూ, విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంచేందుకు ఇలాంటి పరీక్షలు చాలా అవసరమన్నారు. పోటీ పరీక్షలు విద్యార్థుల్లో ఆలోచనలు పెంచుతున్నాయన్నారు. ప్రతి ఏటా గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఇలాంటి పోటీలను పాఠశాలల్లో నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. బాల్యం నుండి ప్రతి విద్యార్థి ఇలాంటి పోటీ పరీక్షలు పాల్గొనాలని సూచించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఈనెల 20వ తేదీ ప్రాంతాలయ వారోత్సవాలు ముగింపు సందర్భంగా బహుమతులను ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్, ఈశ్వరమ్మ, అనసూయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ నిర్మాణానికి సహకరిస్తా: మండల టిడిపి కన్వీనర్ జయప్ప.

ప్రజాభూమి, లేపాక్షి



మండల కేంద్రమైన లేపాక్షిలో నిర్మిస్తున్న ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందజేస్తానని లేపాక్షి మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ జయప్ప పేర్కొన్నారు. సోమవారం ప్రెస్ క్లబ్ భవన నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చాలా సంవత్సరాలకు లేపాక్షిలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. స్థానిక పాత్రికేయులకు ప్రెస్ క్లబ్ ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం పూర్తి అయ్యేంతవరకు తన సహాయ సహకారాలు పూర్తిస్థాయిలో ఉంటాయని కన్వీనర్ జయప్ప పేర్కొన్నారు. ఆయన వెంట బిస ల మానేపల్లి సర్పంచ్ నాగేంద్ర, నాయన పల్లి మాజీ సర్పంచ్ సదాశివరెడ్డి తదితరులు ఉన్నారు.

## అహుడా చైర్మన్ కు సన్మానం

ప్రజాభూమి, హిందూపురం



ఇటీవల అహుడా చైర్మన్ గా జనసేన నేత టిసి వరుణ్ ను రాష్ట్రం లోని కూటమి ప్రభుత్వం నియమించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో శ్రీ సత్యసాయి జిల్లా రెడ్డి జేఏసి అధ్యక్షులు సడ్లపల్లి వెంకటేశ్వర్ రెడ్డి అనంతపురం వెళ్లి కలిశారు. అహుడా చైర్మన్ కార్యాలయంకు వెళ్లి వరుణ్ ను ఘనంగా సన్మానించారు. చిన్న వయసులోనే అహుడా చైర్మన్ లభించడం ఎంతో గొప్ప విషయం అన్నారు.అహుడా ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించాలని కోరినట్లు వెంకటేశ్వరరెడ్డి తెలిపారు.

## పట్టుగూళ్ళ మార్కెట్ కు మహర్దశ ! -తొలి విడతగా రూ.4 కోట్లు మంజూరు

### -త్వరలో నూతన భవనాలకు శంకుస్థాపన

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని పట్టుగూళ్ళ మార్కెట్ కు మహర్దశ పట్టనుంది. శిథిలావస్థకు చేరుకున్న భవన సముదాయాల స్థానంలో అధునాతన హంగులతో నూతన మార్కెట్ నిర్మాణానికి సెంట్రల్ సిల్క్ బోర్డు రూ.4 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు సంబంధించి అధికారులు తెలిపారు. ఈ నిధులకు 50 శాతం వాటా కింద రాష్ట్ర ప్రభుత్వం రూ.4 కోట్ల నిధులు సమకూర్చితే త్వరలోనే పనులు ప్రారంభించేందుకు అధికార యంత్రాంగం సన్నాహాలు చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం, గ్రామోదయ నిధుల కింద ప్రస్తుతం ఉన్న మార్కెట్ గోదాము నిర్మాణానికి గత 1985 డిసెంబర్ 1వ తేదీన అప్పటి జిల్లా మంత్రి రామచంద్రారెడ్డి శంకుస్థాపన చేశారు. రెండేళ్ల కాలంలోనే మార్కెట్ నిర్మాణ పనులు పూర్తికాగా 1987 సెప్టెంబర్ 14వ తేదీన అప్పటి స్థానిక ఎమ్మెల్యే, ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ప్రారంభించారు. అప్పటినుండి ఇప్పటివరకు ఈ మార్కెట్లో పట్టుగూళ్ల విక్రయాలు కొనసాగుతున్నాయి. హిందూపురం పట్టుగూళ్ల మార్కెట్ దేశంలోనే పట్టుగూళ్ల విక్రయాల్లో అగ్రగామిగా రికార్డు సృష్టించింది. అయితే ఈ గోదాము శిథిలావస్థకు చేరుకోవడం, వర్షం వస్తే నీరంతా మార్కెట్లోకి చేరుతుండడంతో ఇటు అధికారులు అటు పట్టుగూళ్ళను తీసుకొచ్చిన రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అప్పట్లో పట్టు రైతులు, రీలర్లు నూతన భవనాలను నిర్మించాలని వివిధ దశల్లో నిరసన కార్యక్రమాలు



నిర్వహించారు. ఇందుకు సెంట్రల్ సిల్క్ బోర్డు అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నూతన మార్కెట్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించడంతో రోడ్లు భవనాల శాఖ ఇంజనీర్లు రూ. 8 కోట్లతో నూతన భవన నిర్మాణాలకు ప్రతిపాదనలు చేశారు. ఈ విషయాన్ని సంబంధ ఉన్నతాధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో సెంట్రల్ సిల్క్ బోర్డు 50% నిధులను మంజూరు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం తన వాటా కింద మరో 50% నిధులు మంజూరు చేస్తే భవన నిర్మాణాలు ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయి. కాగా పట్టుగూళ్ల మార్కెట్ స్థానికంగా ప్రారంభించడంతో అప్పట్లో రైతులు అధిక సంఖ్యలో మల్బరీ పంట సాగుపై దృష్టి సారించారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా హిందూపురం ప్రాంతంలో మల్బరీ పంట సాగు విస్తీర్ణం ఏడాదికి ఏడాది పెరుగుతూ వచ్చింది. కర్ణాటక ప్రాంతం కంటే ఈ ప్రాంతంలో ధరలు ఆశాజనకంగా ఉండడంతో అనేకమంది రైతులు తమ పట్టుగూళ్ళను ఇక్కడికి తీసుకువచ్చి విక్రయాలు చేస్తుంటారు. స్థానికంగా ఉన్న పట్టుగూళ్ల విక్రయ కేంద్రాన్ని దృష్టిలో ఉంచుకొని అప్పట్లో కేంద్ర ప్రభుత్వం హిందూపురం సమీపంలోని కిరికెర వద్ద కేంద్ర పట్టు పరిశోధన కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పరిశోధనా కేంద్రంలో నూతన మల్బరీ వంగడాలను ఉత్పత్తి చేసేందుకు అవసరమైన విధానాలపై శాస్త్రవేత్తలు పరిశోధనలు సాగిస్తుంటారు. అయితే తర్వాత వాతావరణ పరిస్థితులు, మల్బరీ సాగు పై ప్రభుత్వం పెద్దగా దృష్టి సాగించకపోవడం తదితర అంశాల నేపథ్యంలో సాగు విస్తీర్ణం తగ్గుముఖం పట్టింది. అయినప్పటికీ దేశంలోనే పట్టుగూళ్ల ఉత్పత్తిలో ఈ ప్రాంతానికి ప్రత్యేక స్థానం ఉంది. ఆంధ్రప్రదేశ్ లోని వివిధ ప్రాంతాల్లోని పట్టు రైతులతో పాటు కర్ణాటక, తమిళనాడు ప్రాంతాలకు చెందిన పట్టు రైతులు తమ పట్టు గూళ్లను ఇక్కడికి తీసుకువచ్చి విక్రయాలు సాగిస్తుంటారు. దీంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నూతన భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేయడం పట్ల పట్టు రైతులు, రీలర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నూతన నిర్మాణాల్లో పట్టు గూళ్ళవిక్రయాలకు అధునాతన సౌకర్యాలు కల్పించడంతోపాటు పట్టు రైతులు విశ్రాంతి తీసుకోవడానికి ప్రత్యేక గదులు, క్యాంటీన్ తదితర సౌకర్యాలను కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. ఏదేమైనా దివంగత ఎన్టీ రామారావు ప్రారంభించిన ఈ పట్టు గూళ్ళ విక్రయ కేంద్రాన్ని మరింత బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్న పట్ల పట్టు రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం
### అమ్మవారికి బోనాలు సమర్పించిన మహిళలు

ప్రజాభూమి, తాడిపత్రి:





స్థానిక ఏటి సందులోని శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం త్రయోదశ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఆలయ కమిటీ, సేవా సమితి అధ్యక్షుడు బి.వి సుబ్బయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మునిసిపల్ చైర్ పర్సన్ జేసీ ప్రభాకర్ రెడ్డి శ్రీ పెద్దమ్మ తల్లి త్రయోదశ వార్షికోత్సవ వేడుకలకు హాజరై, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ప్రజాభూమి రిపోర్టర్ చిరిసాపల షాషావలి,మెహరూన్ లు అమ్మవారికి పట్టుచీర సమర్పించి, వడి బియ్యం పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు యాదవల్లి సుదర్శన శర్మ ఆధ్వర్యంలో ఉదయం శ్రీ పెద్దమ్మ తల్లికి పంచామృత, నవవిధ అభిషేకములు గావించి అమ్మవారికి మంగళ హారతి ఇచ్చారు. అనంతరం ఆర్.వి స్వామి కళ్యాణ మండపం నుండి శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం వరకు మంగళ వాయిధ్యాల నడుమ పసుపు వస్త్రధారులైన ముత్యాల మణి, నాగమణి, అంకాలమ్మల ఆధ్వర్యంలో మహిళలు బోనాలు తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు. అనంతరం వెయ్యి మంది భక్తులకు అన్నప్రసాద కార్యక్రమము నిర్వహించారు. సాయంత్రం శ్రీ పెద్దమ్మ తల్లి గ్రామోత్సవము ఆలయం నుండి ప్రారంభమై ఆర్.వి స్వామి కళ్యాణమండపం మీదుగా గాంధీ సర్కిల్ మీదుగా ఓం శాంతి నగర్ మీదుగా ఆలయం వరకు వైభవంగా జరిగింది. ఈకార్యక్రమంలో శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ సేవా సమితి సభ్యులు ఎరికలప్ప, సుబ్రమణ్యం, ప్రసాద్, గణేష్, నాగరాజు, శీన, పక్కీరప్ప, గడ్డం ఓబులేసు, నిఖిల్, వంశీ, కార్తీక్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మండలానికి ఈద్గా, కబరస్థాన్ కు స్థలాలు కేటాయించాలి.
### కబరస్థాన్ లకు ప్రహరీగోడ , బోర్లను ఏర్పాటు చేయాలి జిల్లాకలెక్టర్ కు విన్నవించిన ముస్లిం సంక్షేమ సంఘం

ప్రజాభూమి, ముదిగుబ్బ



జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో ముస్లిం సోదరుల కోసం ఈద్గా, కబరస్థాన్లకు స్థలాలు కేటాయించాలని ముస్లిం సంక్షేమ సంఘం సోమవారం పుట్టపర్తిలో జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈద్గాల నిర్మాణం, కబరస్థాన్ల కోసం స్థలాలను సేకరించాలని కూటమి ప్రభుత్వం ఇటీవల అధికారులకు ఆదేశాలు ఇచ్చింది. అయితే కేవలం నగరాలు ప్రధాన పట్టణాల్లో మాత్రమే కాకుండా ప్రతిమండలంలో కూడా ఈద్గా, కబరస్తాన్ కోసం స్థలాలను ఇవ్వాల్సిందిగా వారు ప్రభుత్వాన్ని కోరారు. చాలా మండలాల్లో పెరుగుతున్న ముస్లింల జనాభాకు అనుగుణంగా కబరస్తాన్ లు లేకపోవడంవల్ల ఇబ్బంది పడుతున్నారని, ఈద్గాలు లేకపోవడం వల్ల రంజాన్ బక్రీద్ వంటి పవిత్రపండుగల సమయాల్లో మసీదుల్లోనే ప్రార్థనలు జరుపుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రతిమండలానికి ఈద్గా, కబరస్థాన్లకు స్థలాలు కేటాయించడంతోపాటు కబరస్థాన్ల చుట్టూ ప్రహరీ గోడనిర్మించి, బోర్లను ఏర్పాటుచేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విన్నవించారు . ఈకార్యక్రమంలో ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఖలందర్ , ముదిగుబ్బకు చెందిన సంఘం నాయకులు చింతపండు హైదర్ వలి, సరితాల షబ్బీర్, షుకూర్, ఇర్ఫాన్, మైనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన విద్యార్థి సంఘం నాయకులు

ప్రజాభూమి, హిందూపురంటౌన్



పట్టణంలోని ఎంజిఎం పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనంలో నాణ్యతను సోమవారం ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు పరిశీలించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబావలితో పాటు నాయకులు ఎంజిఎం పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలన చేశారు. అన్నం ముద్దగా చేయడంపై ఏజెన్సీ నిర్వాహకులపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఇలాంటి భోజనాన్ని మీ ఇంట్లో పిల్లలకు ఇస్తారా అంటూ ప్రశ్నించారు.ఈ విషయమై పాఠశాల హెచ్.ఎం.ను అడగ్గా పాఠశాలలో చాలా మంది మధ్యాహ్న భోజనాన్ని తినడం లేదని, విద్యార్థులు ఇంటి నుంచి క్యారియర్ లు తీసుకొస్తున్నారన్నారు ఈ విషయాలపై బాబావలి మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని నా ణ్యతతో ఇస్తామని చెబుతోందని,దీని కోసం ఒక విద్యార్థికి రోజుకు రూ.8 అందిస్తోందన్నారు. ఎంజిఎం పాఠశాలలో దాదాపు 600 మంది విద్యార్థులు ఉండగా ప్రభుత్వ లెక్కల ప్రకారం ఒక విద్యార్థికి 150 గ్రాముల చొప్పున రోజుకు 90 కిలోల బియ్యంతో అన్నం తయారు చేయాల్సి ఉందన్నారు. దీని కోసం రోజుకు ఏజెన్సీ నిర్వాహకులకు ప్రభుత్వం రూ.4800 అందిస్తోందన్నారు. అయినప్పటికి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదన్నారు. వీటితో పాటు ప్రభుత్వం పౌరసరఫరాల ద్వారా అందించే బియ్యం నాణ్యతగా లేక పోవడాన్ని సాకుగా చూపించి అరకొరగా వండి, వండిన అన్నాన్ని విద్యార్థులు తినక పోవడంతో పశువులకు తరలిస్తున్నారని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు పాఠశాలను సందర్శించి, ఏజెన్సీ నిర్వాహకులపై చర్యలు తీసుకోక పోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతా మన్నారు. ఈ పరిశీలనలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఆఫ్రిద్, జయచంద్ర, సాకీబ్, యాసీన్ పాల్గొన్నారు.

## ఎన్ ఆర్ నగర్లో ఇళ్ళు నిర్మించుకున్న వారికి పట్టాలు ఇవ్వండి



ప్రజా భూమి, లేపాక్షి

మండల కేంద్రానికి సమీపంలోని నీలం రాజశేఖర్ రెడ్డి నగర్ లో ఇళ్లను నిర్మించుకున్న నిరుపేదలకు ఇంటి పట్టాలను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ లేపాక్షి పంచాయతీ కార్యదర్శి రమేష్ కు మండల సిపిఐ కార్యదర్శి శివప్ప ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా శివప్ప మాట్లాడుతూ, 12 సంవత్సరాల క్రితం ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమయ్యే సమయంలో ఇల్లు లేని నిరుపేదలకు పట్టాలను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఇప్పటికే పలువురు ఎన్ ఆర్ నగర్ లో ఇళ్లను నిర్మించుకోవడం జరిగిందని, అయినా ఇప్పటివరకు ఆ స్థలాలకు మాత్రం పట్టాలు ఇవ్వలేదన్నారు. వెంటనే సంబంధిత పేదలు నిర్మించుకున్న ఇళ్లకు పట్టాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం ?1,80,000 ఇస్తోందని ఆ మొత్తం పునాదులకు కూడా సరిపోవడంలేదని , ఆ మొత్తాన్ని ఐదు లక్షల రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాలకు పట్టణాల్లో ఒక సెంటు, పల్లెల్లో ఒకటిన్నర సెంటు ఇంటి పట్టా ఇవ్వడం జరిగిందన్నారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాలకు పట్టణాల్లో రెండు సెంట్లు స్థలం, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు స్థలాన్ని మంజూరు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా లేపాక్షి పంచాయతీ కార్యదర్శి రమేష్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నారాయణరెడ్డి, గౌతమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్రాలయంలో కార్తీక మాస పూజలు

ప్రజా భూమి ,లేపాక్షి

ప్రపంచ పర్యాటక చిత్రపటంలో ప్రసిద్ధిగాంచిన లేపాక్షి వీరభద్రాలయంలో కార్తీకమాసం మూడవ సోమవారం సందర్భంగా విశేష పూజలు జరిగాయి. ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహ శర్మ, శ్రీనివాస్ కుమారులు దుర్గాదేవి, వీరభద్ర స్వామి, పాపనాసేశ్వర స్వాములకు అభిషేక అర్చనలు నిర్వహించారు. అనంతరం స్వామివార్లను వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాపనాసేశ్వర స్వామికి నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీ నరసింహ శర్మ మాట్లాడుతూ, కార్తీక మాసంలో వీరభద్రాలయంలో వెలసిన పాపనాసేశ్వర స్వామికి విశేష పూజలు నిర్వహిస్తే భక్తుల కోరికలు తీరుస్తారన్న నమ్మకంతోనే ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాల నుండి భక్తులు ఆలయానికి తరలి వస్తారని తెలిపారు .



Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH.and Published from D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH Editor :A.RAMAMOHANREDDY,CELL: 9502116677